అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:06 సంచిక :49 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ సోమవారం- 27 - అక్టోబర్ - 2025

### మద్యం తాగి బస్సు నడిపే డ్రైవర్లు
## టెర్రరిస్టులతో సమానం




- ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్
- తాగి బండి నడిపేవారు టెర్రరిస్టులతో సమానం అన్న సజ్జనార్
- 20 మంది మృతికి కారణమైన కర్నూలు
- బస్సు ప్రమాదంపై తీవ్ర స్పందన
- తాగుబోతు బైకర్ నిర్లక్ష్యం వల్లే ఘోరం జరిగిందని వెల్లడి
- హైదరాబాద్‌లో డ్రంక్ డ్రైవింగ్‌పై
- జీరో టాలరెన్స్ విధానం అమలు
- పట్టుబడిన వారిపై చట్టప్రకారం
- కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- ఇది పొరపాటు కాదు..
- జీవితాలను నాశనం చేసే నేరమన్న సజ్జనార్

### జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారానికి
## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- సీఎం రేవంత్ రెడ్డి టూర్ షెడ్యూల్ ఖరారు
- జూబ్లీహిల్స్‌లో రెండు విడతల్లో సీఎం రేవంత్‌రెడ్డి ర్యాలీలు ఉంటాయన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుస్తుందని మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం
- తమ ప్రభుత్వంలో జూబ్లీహిల్స్‌లో 70 శాతం సంక్షేమ పథకాలు అందాయని ఉద్ఘాటించారు
- బీజేపీ ఎంతసేపటికీ మతం పేరుతో ఓట్లు అడగటం తప్పా హైదరాబాద్ అభివృద్ధికి ఏం చేసిందన్న మహేష్ కుమార్ గౌడ్



జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్ధమవుతున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన షెడ్యూల్ ఖరారైంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో భారీ బహిరంగ సభ, నాలుగు రోడ్డు షోలకు రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు. ఈ నెల 28వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహణకు కాంగ్రెస్ హై కమాండ్ ప్రణాళిక రూపొందించింది. ఈ నెల 30, 31వ తేదీల్లో సీఎం రేవంత్‌రెడ్డి రోడ్డు షో నిర్వహించనున్నారు. నవంబర్ 4, 5వ తేదీల్లో మరో విడత రోడ్డు షోలో పాల్గొననున్నారు సీఎం రేవంత్‌రెడ్డి.

**రెండు విడతల్లో సీఎం రేవంత్‌రెడ్డి ర్యాలీలు: మహేష్ గౌడ్**

జూబ్లీహిల్స్‌లో రెండు విడతల్లో సీఎం రేవంత్‌రెడ్డి ర్యాలీలు ఉంటాయని

- మిగతా 2 లో

## గోవులను మతంతో ముడిపెట్టడం సరికాదు




- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- గోపరిరక్షణను చాలా రాష్ట్రాలు ప్రోత్సహిస్తున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యా
- పలు రాష్ట్రాలు గోపరిరక్షణ సబ్సిడీలు అందిస్తున్నాయని కిషన్‌రెడ్డి ఉద్ఘాటించారు
- హైదరాబాద్‌లోని గోసేవ తెలంగాణ విభాగం ఆధ్వర్యంలో గో విజ్ఞాన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

## మొంథా తుఫాన్
## అప్రమత్తమైన ఏపీ ప్రభుత్వం

- అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశం
- 27, 28, 29 తేదీల్లో తీరప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు
- 28వ తేదీ ఉదయానికి వాయుగుండం తీవ్రమైన తుఫానుగా మార్పు
- విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరాకు అంతరాయం రానివ్వొద్దని సూచన
- రోడ్లు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణ మరమ్మతులు చేపట్టాలని ఆర్డర్
- ఎక్కడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు
- ఇప్పటికే ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు మోహరించామని వెల్లడించిన ముఖ్యమంత్రి




ఆంధ్రప్రదేశ్ పై మొంథా తుఫాన్ పెను ప్రభావం చూపించే అవకాశం ఉండటంతో కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నెల 27, 28, 29 తేదీల్లో తీరప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

- మిగతా 2 లో

### ఫేక్ ప్రచారాలు చేసేవారిపై
## చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్
- పక్క రాష్ట్రం వీడియోను అరకులో జరిగిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం
- గతంలోనే ఫ్యాక్ట్ చెక్ ద్వారా నిజాలు వెల్లడించామన్న మంత్రి
- అది రాజకీయ పార్టీనా లేక నేరగాళ్ల ముఠానా అని ఘాటు వ్యాఖ్య
- ఇలాంటి వార్తలను ప్రజలు నమ్మవద్దని నారా లోకేశ్ సూచన




ఓ అంశంలో సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారంపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పొరుగు రాష్ట్రంలోని ఒక గురుకుల పాఠశాలలో 2023లో జరిగిన ఘటనకు సంబంధించిన వీడియోను, తాజాగా అరకులో జరిగినట్లు చిత్రీకరిస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇలాంటి ఫేక్ ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలనుకునే శక్తులు సమాజానికి అత్యంత ప్రమాదకరమని ఆయన 'ఎక్స్' ద్వారా హెచ్చరించారు."తప్పుడు ప్రచారం ఆధారంగా రాజకీయం చేద్దామనుకుంటున్న 'బ్లూ బ్యాచ్' సమాజానికి ప్రమాదకరంగా మారిందనడంలో సందేహం లేదు. పక్క రాష్ట్రంలో ఒక గురుకుల పాఠశాలలో

- మిగతా 2 లో

## మూడు రోజులు తీవ్ర గాలులు అత్యంత భారీ వర్షాలు

- రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత
- రాష్ట్రానికి పొంచి ఉన్న 'మొంథా' తుపాను ప్రమాదం
- విపత్తుల నివారణపై మంత్రి అనిత ఉన్నతస్థాయి సమీక్ష
- ఈ నెల 27, 28, 29 తేదీల్లో అత్యంత భారీ వర్షాల సూచన
- అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశం
- లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచన
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరిక జారీ




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 'మొంథా' తుపాను ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను సన్నద్ధతపై రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

- మిగతా 2 లో

### నిజాం పాలనపై పోరాటం చేసిన తెలంగాణ
## పోరాట వీరుడు కొమురం భీం

### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

- అత్యంత క్రూరంగా నిజాం పాలన
- కొమురం భీం వీరత్వం గురించి తెలుసుకోవాల్సిందే
- 127వ మన్‌కీ బాత్ కార్యక్రమంలో మాట్లాడిన ప్రధాని
- కొమురం భీం, బిర్సా ముండాకు నివాళులు అర్పించిన ప్రధాని మోదీ
- నిజాం పాలనపై తెలంగాణ పోరాట వీరుడు కొమురం భీం చేసిన పోరాటాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొనియాడారు



నిజాం పాలనపై తెలంగాణ పోరాట వీరుడు కొమురం భీం చేసిన పోరాటాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొనియాడారు. 127వ మన్ కీ బాత్‌లో మాట్లాడిన ప్రధాని, కొమురం భీంకు నివాళులు అర్పించారు. ఆపరేషన్ సిందూర్, నక్సలిజం నిర్మూలన కోసం తీసుకున్న చర్యల కారణంగా ఈ ఏడాది పండుగలు మరింత ఉత్సాహంగా మారాయని మోదీ పేర్కొన్నారు. జీఎస్టీలో మార్పులు ఈ సారి పండుగ సీజన్లో అన్ని వర్గాల్లో సంతోషాన్ని తీసుకువచ్చాయని ప్రధాని మోదీ అభివర్ణించారు.'భారత్‌ను దోచుకోవడానికి బ్రిటిష్ పాలకులు అన్ని దోపిడీ మార్గాలను వాడారు. ఆ సమయంలో దేశభక్తి గల హైదరాబాద్ ప్రజల ప్రతిస్పందన వీరోచితంగా ఉంది. బ్రిటిష్ వారు నిజాం పాలనను బలపరిచారు. నిజాం పాలన అత్యంత

- మిగతా 2 లో

## బాపట్ల రైల్వే స్టేషన్‌లో 21 కేజీల గంజాయి పట్టివేత




- పూరి - తిరుపతి ట్రైన్ లో అక్రమంగా గంజాయి తరలింపు
- బాపట్ల రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేసిన ఈగల్, ఆర్పీఎఫ్ సిబ్బంది
- ఒడిశాకు చెందిన ప్రకాశ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

## ఆత్మరక్షణ కోసం రెండు రౌండ్లు కాల్పులు జరిపిన డీసీపీ

- డీసీపీ చైతన్యపై కత్తితో దాడి చేసిన క్రిమినల్
- హైదరాబాద్‌లో డీసీపీ చైతన్యపై కత్తితో దాడి చేసిన దొంగ
- నిందితుడు పాత నేరస్థుడు ఒమర్ అన్సారీగా గుర్తింపు
- ఆత్మరక్షణ కోసం రెండు రౌండ్లు కాల్పులు జరిపిన డీసీపీ
- కడుపు, చేతిలోకి దూసుకెళ్లిన బుల్లెట్లు.. నిందితుడి పరిస్థితి విషమం
- ఒమర్‌పై గతంలోనే 20 కేసులు, రెండుసార్లు పీడీ యాక్టులు
- చాదర్‌ఘాట్ వద్ద సెల్ ఫోన్ దొంగతనం అడ్డుకోబోగా ఘటన



# డెత్ ట్రావెల్స్



గాల్లో తేలుతున్నదో... రోడ్డుపై ఉరకలెత్తుతున్నదో తెలియనంత పెనువేగంతో దూసుకు పోయే ట్రావెల్స్ బస్సు శుక్రవారం వేకువజామున కర్నూలు సమీపాన ప్రమాదంలో చిక్కుకుని 19 మంది ప్రయాణికులు సజీవదహనమయ్యారు. ఇటీవల ఈ రకం బస్సులు తరచూ ప్రమాదాలకు లోనవుతున్నాయి. పదిరోజుల క్రితం రాజస్థాన్‌లో కూడా ఇలాంటి బస్సే తగలబడి 20 మంది మరణించారు. ఒక ద్విచక్ర వాహనాన్ని ఢీకొనటంతో తాజా ప్రమాదం జరిగిందంటున్నారు. చూడటానికి భారీగా కనిపిస్తూ మెరిసే అద్దాలతో, సకల హంగులతో, స్లీపర్ కోచ్‌లుగా ఉండే ఈ బస్సులు తక్కువ వ్యవధిలో గమ్యాన్ని చేరుస్తా యని ఆశిస్తారు. అంత వేగంతో పోవటానికి అవసరమైన ఏర్పాట్లున్నాయో లేదో ఎవరూ గమనించుకోలేరు. ఇవి రోడ్డెక్కింది మొదలుకొని పాదచారుల నుంచి వాహనదారుల వరకూ అందరినీ హడలెత్తిస్తాయి. డిజైన్ రీత్యా చూసినా, బస్సు అంతర్నిర్మాణంఅందంగా కనబడటానికి వాడే మెటీరియల్ గమనించినా అవి ఏమాత్రం సురక్షితం కాదని తెలిసిపోతుంది. సీట్ల మధ్య తక్కువ స్థలం ఉండటంవల్ల ప్రమాదం జరిగినప్పుడు ప్రయాణికులకు తప్పుకునే వ్యవధి ఉండదు.ఇవి ఎక్కువగా రాత్రివేళల్లో వెళ్తుంటాయి కాబట్టి ప్రయాణికులు నిద్రలోకి జారుకుంటారు. మెలకువ వచ్చి ఏదో జరిగిందనిగుర్తించేలోపే మంటలు చుట్టుముడతాయి. కనీసం పక్కవారిని అప్రమత్తం చేయటం మాట అటుంచి, గమనించినవారు తప్పుకోవటమే అసాధ్యమవుతుంది. గందరగోళం ఏర్పడి తోపులాట చోటుచేసుకుంటుంది. ఇక సురక్షితంగా బయటపడేదెక్కడ? సుదూర ప్రయాణాల్లో డ్రైవర్లకు తగిన విశ్రాంతికి సమయం చిక్కకపోతే, అలసటకు లోనయితే కునుకుతీసే ప్రమాదం ఉంటుంది. రాత్రివేళ ప్రమాదాలకు ఇదొక కారణం.దానికితోడు బస్సు లోపల సర్వసాధారణంగా బెర్త్‌ల కోసం వాడే ఫైబర్, రెగ్జిన్, తెరల కోసం ఉపయోగించే పాలియెస్టర్, సిల్క్ వగైరాలు మండే స్వభావం ఉండేవి. చిన్న నిప్పురవ్వ చాలు... సెకన్ల వ్యవధిలో భగ్గున మండటానికి! నిప్పంటుకున్నప్పుడు కేబుళ్లు దగ్ధమై ఎమర్జెన్సీ డోర్‌లు సైతం మొరాయిస్తాయి. అదృష్టవశాత్తూ తెరుచుకునే సందర్భా లున్నా కనీసం 8,9 అడుగుల ఎత్తులో స్లీపర్‌లపై ఉన్నవారు వాటివద్దకు చేరుకోవటం అయ్యే పనేనా? అద్దాలైనా అంత సులభంగా బద్దలుకావు. ఇవన్నీ ముప్పును మరింత పెంచేవే. ఈ రకం బస్సుల సంక్లిష్ట నిర్మాణం వల్ల ప్రమాదాల్లో చిక్కుకున్నప్పుడు బయటి వారు సాయపడాలన్నా అసాధ్యమే.రోడ్డు ప్రమాదాలు సహజంగా జరిగేవికాదని, మనుషుల తప్పిదాల వల్లా, నిర్లక్ష్యంవల్లా అవి చోటుచేసుకుంటాయని గతంలో ఫార్ములా వన్ ఛాంపియన్‌షిప్ గెలిచిన వ్యాపారి మారియో గాబ్రియెల్ అన్నారు. తాజా ప్రమాదం విషయంలో కూడా అది అక్షరాలా నిజం. స్లీపర్ బస్సులు సాధారణంగా ఏసీ సదుపాయంతో ఉంటాయి. సాధారణ బస్సులతో పోలిస్తే ఈ బస్సుల్లో అధిక విద్యుత్ అవసరమవుతుంది. ఏసీని కనీసం 24 డిగ్రీల వద్ద ఉంచాలి.కానీ అంతకన్నా తగ్గిస్తే చల్లదనం పెరగొచ్చుగానీ దానివల్ల విద్యుత్ వినియోగం ఎక్కువవుతుంది. ఆ మేరకు కేబుళ్లపై ఒత్తిడి పెరిగి అవి త్వరగా వేడెక్కుతాయి. కంప్రెసర్ గురించి చెప్పాల్సిన అవసరమే లేదు. దానికి మధ్యమధ్యలో విరామం ఇవ్వకపోతే పనితీరు దెబ్బతింటుంది. వీటన్నిటినీ ఎప్పటికప్పుడు తనిఖీ చేసు కుంటూ అవసరాన్నిబట్టి మారుస్తుండాలి. లేనట్టయితే షార్ట్ సర్క్యూట్‌కు దారితీస్తుంది. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇచ్చేవారు వీటిని నిశితంగా గమనిస్తున్నారా?ప్రమాదానికి లోనయిన బస్సు ఫిట్‌నెస్ బాగానే ఉందని రవాణా అధికారులు చెబుతున్నారు. అందులోని నిజానిజాల సంగతటుంచి అంతటి పెనువేగంతో వెళ్లేందుకు అనువుగా మన రోడ్లు ఉంటున్నాయా? అధిక వేగంతో పోయే వాహనాలను నడిపేవారి సామర్థ్యాన్ని కొలిచేందుకు విడిగా పరీక్షలుంటున్నాయా? ఎంతో చురుగ్గా ఉండేవారు చోదకులుగా ఉంటే క్లిష్ట సమయాల్లో తక్షణం స్పందించగలుగుతారు. లేనట్టయితే పెను ప్రమాదాలకు కారణమవుతారు. అసలు ఈ మాదిరి బస్సులపై రెండు దశాబ్దాల క్రితంనుంచే చైనా, జర్మనీ వంటి దేశాల్లో నిషేధం అమలవుతోంది. మన దేశం కూడా ఆ దిశగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైనట్టే ఉంది.

# మొంథా తుఫాన్....అప్రమత్తమైన ఏపీ ప్రభుత్వం

**మొదటిపేజీ తరువాయి –** అధికార యంత్రాంగంతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. 28వ తేదీ ఉదయానికి వాయుగుండం తీవ్రమైన తుపానుగా మారుతుందని, ఈ సమయంలో ఎక్కడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.


సోషల్ మీడియాను వాడుకోవాలి..

మచిలీపట్నం నుంచి కాకినాడ వరకు తుపాన్ తీవ్ర ప్రభావం చూపిస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని సీఎం చెప్పారు. ఎస్ఎంఎస్ అలర్ట్స్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్ కాల్స్, వాట్సాప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు పంపించాలన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తుపాన్ ప్రభావంపై ఎప్పటికప్పుడు సమాచారం వేగంగా చేరవేయాలని, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు.

రంగంలోకి ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

తీర జిల్లాలలో ఇప్పటికే ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు మోహరించామని వెల్లడించిన ముఖ్యమంత్రి.. తుపాన్‌పై ప్రెడిక్టివ్ మోడల్, రియల్ టైమ్ డేటా ఆధారంగా విశ్లేషణ చేస్తున్నామన్నారు. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించి అందుకు అనుగుణంగా కార్యాచరణ అమలు చేయాలని అధికారులకు సూచించారు.

విద్యుత్, తాగునీటి సరఫరాకు అంతరాయం కలగవద్దు




రాష్ట్రవ్యాప్తంగా 27,000 సెల్ టవర్లను డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు నిర్దేశించారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను తక్షణమే సమీపంలోని తుఫాన్ రక్షణ కేంద్రాలకు తరలించి పునరావాసం కల్పించాలని సూచించారు. తుఫాన్ తీవ్రతను బట్టి విద్యా సంస్థలకు ఆయా జిల్లాల కలెక్టర్లు సెలవులు ప్రకటించాలన్నారు. రహదారులు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేసేలా సిద్ధంగా ఉండాలన్నారు. చెట్లు కూలిపోయినా, కొమ్మలు విరిగిపడినా వాటిని తొలగించడానికి అవసరమైన పవర్ సా, క్రేన్‌లు, జేసీబీలు ప్రతీ సబ్ డివిజన్ స్థాయిలో సిద్ధం చేయాలని, డ్రోన్ల ద్వారా సహాయక చర్యలు చేపట్టేలా ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు.

ఎమర్జెన్సీ వాహనాలు సిద్ధం

తుపాన్ రక్షణ చర్యలపై ఇప్పటివరకు 11 సార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. జాతీయ రహదారులపై అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వాహనాలు సిద్ధం చేశామని, రాష్ట్రవ్యాప్తంగా 851 జేసీబీలు, అలాగే క్రేన్‌లు – పవర్ సాలు 757 అందుబాటులో ఉంచామని వెల్లడించారు.

సముద్రంలోని పడవలను వెనక్కి పిలిపించాలి

పంటనష్టం వివరాలను స్పష్టంగా తెలుసుకునేలా వ్యవసాయ శాఖ-ఆర్టీజీ వ్యవస్థ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇంకా సముద్రంలోనే ఉన్న 82 మెకనైజ్డ్ పడవలు, 37 మోటరైజ్డ్ పడవలను సురక్షితంగా తీరానికి రప్పించే చర్యలు తీసుకోవాలన్నారు. ఈసారి మొంథా తుఫాన్ ను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు వివిధ జిల్లాలకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించామని.. ప్రతీ శాఖ, ప్రతీ విభాగం సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రజల ఆస్తి, ప్రాణ, మౌలిక సదుపాయాల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.

# నిజాం పాలనపై పోరాటం చేసిన తెలంగాణ పోరాట వీరుడు కొమురం భీం

**మొదటిపేజీ తరువాయి –** క్రూరంగా ఉండేది. పేదలు, గిరిజనులపై నాడు జరిగిన వేధింపులు వర్ణనాతీతం. ప్రజల భూములను స్వాధీనం చేసుకున్నారు. భారీగా పన్నులు విధించారు. అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తే వారి చేతులను నరికివేశారు. అలాంటి కష్టకాలంలో 20 ఏళ్ల కుర్రాడు ఆ అన్యాయాలకు వ్యతిరేకంగా నిలబడ్డాడు. అతడి పేరు చెప్పబోయే ముందు, ఆ కుర్రాడి వీరత్వం గురించి తెలుసుకోండి. నిజాంపై ఒక్కమాట మాట్లాడటం కూడా నేరమే భావించే కాలంలో ఆ కుర్రాడు నిజాం అధికారి సిద్ధిఖీని బహిరంగంగానే సవాల్ చేశాడు. అమచివేతకు వ్యతిరేకంగా జరిగిన ఈ పోరాటంలో ఆ యువకుడు సిద్ధిఖీని మట్టుబెట్టాడు. అరెస్టును కూడా తప్పించుకున్నాడు. అక్కడి నుంచి అతడు అసోంకు చేరుకున్నాడు. ఆ యువ వీరుడి పేరు కొమురం భీం' అని ప్రధాని మోదీ తెలిపారు.అక్టోబర్ 22న కొమురం భీం జయంతిని నిర్వహించారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కేవలం 40 ఏళ్లే బతికినా, ప్రజలపై చెరగని ముద్ర వేశారని చెప్పారు. నిజాంకు చాలా కాలంపాటు సవాలుగా నిలిచారని తెలిపారు. 1940లో నిజాం సైనికులు ఆయన్ను హత్య చేశారని అన్నారు. ఆయన గురించి తెలుసుకునేందుకు యువత వీలైనంత ప్రయత్నించాలని కోరుతున్నాని ప్రధాని మోదీ వెల్లడించారు. మరో ప్రముఖ గిరిజన నాయకుడు భగవాన్ బిర్సా ముండా గురించి ప్రధాని మోదీ గుర్తు చేశారు. స్వాతంత్ర్యం, గిరిజన సమాజ హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం



గురించి కొనియాడారు.జీఎస్టీ సంస్కరణలు దేశంలోని అన్ని వర్గాల్లో సంతోషాన్ని నింపాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ పండుగల సీజన్‌లో దేశీయ వస్తువుల కొనుగోళ్లు గణనీ యంగా పెరిగాయని సంతోషం వ్యక్తం చేశారు. వంట నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించాలని రాసిన లేఖకు సానుకూల స్పందన వచ్చిందని మోదీ వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్‌లో అంబికాపూర్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న గార్బేజ్ కేఫ్ వినూత్నంగా పర్యావరణానికిసేవలందిస్తోందని ప్రధాని కొనియాడారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఇచ్చి అక్కడ ఉచితంగా ఆహారం తినొచ్చని చెప్పారు.

# ఆత్మరక్షణ కోసం రెండు రౌండ్లు కాల్పులు జరిపిన డీసీపీ

**మొదటిపేజీ తరువాయి –** హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్‌పై కత్తితో దాడి చేసిన దొంగను పాత నేరస్తుడు ఒమర్ అన్సారీగా గుర్తించారు. దొంగతనాన్ని అడ్డుకోబోయిన డీసీపీపైనే అతడు దాడికి తెగబడటంతో, అధికారి ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన నిందితుడి పరిస్థితి విషమంగా ఉంది. నగరంలో శాంతిభద్రతల పరిస్థితికి ఈ ఘటన అద్దం పడుతోంది.వివరాల్లోకి వెళ్తే, చాదర్‌ఘాట్ విక్టోరియా గ్రౌండ్ వద్ద ఆటోలో ప్రయాణిస్తున్న వారి నుంచి ఇద్దరు దొంగలు సెల్ ఫోన్లు లాక్కోవడానికి ప్రయత్నించారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న డీసీపీ చైతన్య కుమార్ ఇది గమనించి, వెంటనే తన గన్‌మెన్‌ను వారి వద్దకు పంపారు. అయితే, దొంగల్లో ఒకడైన ఒమర్ అన్సారీ గన్‌మెన్‌పై కత్తితో దాడికి యత్నించాడు.వెంటనే స్పందించిన డీసీపీ చైతన్య కుమార్ అడ్డుకోగా, నిందితుడు ఆయన్ను పక్కకు తోసేసి, ఆయనపై కూడా కత్తితో దాడి చేసేందుకు ముందుకొచ్చాడు. ఈ అనూహ్య పరిణామంతో అప్రమత్తమైన డీసీపీ, తన సర్వీస్ రివాల్వర్‌తో ఒమర్‌పై రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒక బుల్లెట్ చేతికి, మరొకటి కడుపులోకి దూసుకెళ్లడంతో అతడు అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.పోలీసుల విచారణలో నిందితుడు ఒమర్ అన్సారీ ఒక పాత నేరస్థుడని తేలింది. అతనిపై ఇప్పటికే నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో 20కి పైగా కేసులు నమోదయ్యాయి. గతంలో రెండుసార్లు పీడీ యాక్ట్ కూడా ప్రయోగించారు. ఉన్నతాధికారిపైనే దాడికి తెగబడటం నగరంలో కలకలం రేపింది.





# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**మొదటిపేజీ తరువాయి –** టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఢిల్లీ వేదికగా మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. తమ ప్రభుత్వంలో జూబ్లీహిల్స్‌లో 70 శాతం సంక్షేమ పథకాలు అందాయని ఉద్ఘాటించారు. బీజేపీ ఎంతసేపటికీ మతం పేరుతో ఓట్లు అడగటం తప్పా హైదరాబాద్ అభివృద్ధికి ఏం చేసిందని ప్రశ్నించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి హైదరాబాద్ డెవలప్‌మెంట్‌కి చేసింది ఏమీ లేదని విమర్శించారు మహేష్ కుమార్ గౌడ్. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుస్తుందని మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఏఐసీసీ దృష్టిలో తనతో సహా ఇతర నేతలు అందరూ ఉన్నట్లేనని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ హై కమాండ్ అన్ని విషయాలను చూస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్ లాగా వ్యక్తుల జీవితాల్లోకి తాము తొంగి చూడమని తెలిపారు. మాగంటి గోపీనాథ్ కుటుంబ విషయం.. వారి వ్యక్తిగత అంశమని.. వాటితో తమకు సంబంధం ఏముందని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు.

# మద్యం తాగి బస్సు నడిపే డ్రైవర్లు టెర్రరిస్టులతో సమానం

**మొదటిపేజీ తరువాయి –** హైదరాబాద్: మద్యం సేవించి వాహనాలు నడిపేవారు టెర్రరిస్టులతో సమానమని సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రోడ్లపై వారి చర్యలు ఉగ్రవాద చర్యల కన్నా ఏమాత్రం తక్కువ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. 20 మంది ప్రాణాలను బలిగొన్న కర్నూలు బస్సు ప్రమాదం నిజానికి ప్రమాదం కాదని, అది ఒక తాగుబోతు బైకర్ నిర్లక్ష్యం వల్ల జరిగిన దారుణ మారణకాండ అని ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు.కర్నూలు ప్రమాద ఘటన వివరాలను సజ్జనార్ పంచుకున్నారు. బి. శివ శంకర్ అనే బైకర్ మద్యం మత్తులో తన బైక్‌పై నియంత్రణ కోల్పోవడం వల్లే ఈ ఘోరం జరిగిందని తెలిపారు. తెల్లవారుజామున 2:24 గంటలకు ఓ పెట్రోల్ బంకులో బైక్‌లో ఇంధనం నింపుకున్న దృశ్యాలు సీసీటీవీ ఫుటేజీలో నమోదయ్యాయని, సరిగ్గా 2:39 గంటలకు ఈ ఘోర ప్రమాదం జరిగిందని ఆయన వివరించారు. అతని బాధ్యతారాహిత్యం క్షణాల్లో ఎన్నో కుటుంబాలను సర్వనాశనం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.“మద్యం తాగి వాహనాలు నడిపేవారు ప్రతీ విషయంలోనూ టెర్రరిస్టులే. నేను నా మాటకు కట్టుబడి ఉన్నాను. వారు ప్రాణాలను, కుటుంబాలను, భవిష్యత్తును నాశనం చేస్తారు. ఇలాంటి చర్యలను ఎప్పటికీ సహించబోం,” అని సజ్జనార్ స్పష్టం చేశారు.ఇకపై హైదరాబాద్‌లో డ్రంక్ డ్రైవింగ్‌పై జీరో టాలరెన్స్ విధానాన్ని అవలంబిస్తున్నట్లు సజ్జనార్ ప్రకటించారు. మద్యం మత్తులో పట్టుబడిన ప్రతి ఒక్కరూ చట్టం యొక్క పూర్తి పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు. అమాయకుల జీవితాలను ప్రమాదంలో పడేసే వారి పట్ల ఎలాంటి కనికరం, మినహాయింపులు ఉండవని తేల్చిచెప్పారు. డ్రంక్ డ్రైవింగ్‌ను ఒక పొరపాటుగా చూడటం సమాజం మానుకోవాలని, అది జీవితాలను నాశనం చేసే నేరమని, దానికి తగ్గ శిక్ష కచ్చితంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు.



# ఫేక్ ప్రచారాలు చేసేవారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశం

**మొదటిపేజీ తరువాయి –** 2023 నాటి పరిస్థితికి సంబంధించిన ఒక వీడియోను తాజాగా అరకు లో జరిగినట్లు ఒక కథనం రాసి వైసీపీ అనుబంధ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.ఇదే వార్తపై, ఇదే వీడియో పై రాష్ట్ర ప్రభుత్వం తరపున ‘ఫ్యాక్ట్ చెక్’ లో సంపూర్ణ వివరాలతో సమాచారం అందించినా కూడా కొద్ది రోజులు ఊరుకుని మళ్లీ అదే వీడియోతో తాజాగా తప్పుడు ప్రచారం ప్రారంభించారు. ఇలా తరచూ నేరాలకు పాల్పడేవారిని ‘హ్యాబిచ్యువల్ అఫెండర్స్’ (నేరాలు చేయడానికి అలవాటు పడ్డవారు) అంటారు. అందుకే అది ఒక రాజకీయ పార్టీనా, లేక హ్యాబిచ్యువల్ అఫెండర్స్ ముఠానా అనే అనుమానం వస్తున్నది. ఈ ఫేక్ ప్రచారాన్ని ప్రజలు ఎవరూ కూడా నమ్మవద్దు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసేవారిపై చర్యలు తీసుకోవలసిందిగా పోలీసులను వారిని కోరుతున్నాను” అని లోకేశ్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు.

## మూడు రోజులు తీవ్ర గాలులు అత్యంత భారీ వర్షాలు

**మొదటిపేజీ తరువాయి –** విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ సాయి ప్రసాద్, పోలీస్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) ఎండీ ప్రఖర్ జైన్, రాబోయే ‘మొంథా’ తుపాను గమనం, తీవ్రత, దానివల్ల ప్రభావితమయ్యే జిల్లాల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తుపాను ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సంసిద్ధంగా ఉండాలని మంత్రి అనిత ఆదేశించారు.ముఖ్యంగా ఈ నెల 27, 28, 29 తేదీల్లో రాష్ట్రంలో తీవ్రమైన గాలులతో పాటు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. “లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. తీర ప్రాంత ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలి. మత్స్యకారులు ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి” అని మంత్రి అనిత స్పష్టం చేశారు.తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని, ప్రజలు కూడా అధికార యంత్రాంగానికి సహకరించి, సురక్షితంగా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## బాపట్ల రైల్వే స్టేషన్‌లో 21 కేజీల గంజాయి పట్టివేత

**మొదటిపేజీ తరువాయి –** ట్రైన్‌లో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పోలీసులు బాపట్ల రైల్వే స్టేషన్‌లో పట్టుకున్నారు. పూరి – తిరుపతి రైలులో అక్రమంగా గంజాయిని తరలిస్తున్నారన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు, బాపట్ల రైల్వే స్టేషన్ వద్ద ఈగల్, ఆర్‌పీఎఫ్ టీమ్‌లు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 21 కేజీల గంజాయి పట్టుబడింది.ప్రాథమిక విచారణలో ప్రకాశ్ అనే వ్యక్తి ఒడిశాలోని బరంపూర్ నుంచి కేరళకు ఈ గంజాయి తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారణ కొనసాగిస్తున్నారు.రైల్వే స్టేషన్లలో క్రమం తప్పకుండా తనిఖీలు కొనసాగిస్తామని, గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపుతామని ఈగల్ టీమ్ అధికారులు హెచ్చరించారు.

## రొమ్ము క్యాన్సర్ సమాజాన్ని పట్టిపీడిస్తోంది.. డాక్టర్లకు మంత్రి సీతక్క కీలక సూచనలు

రొమ్ము క్యాన్సర్ సమాజాన్ని పట్టిపీడిస్తోంది. కానీ దాన్ని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే నివారించడం చాలా సులభమని మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ యశోద ఆసుపత్రి లో బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభతో పాటు పెద్ద సంఖ్యలో వైద్యులు, వైద్య సిబ్బంది, సామాన్య ప్రజలు పాల్గొన్నారు. సదస్సులో మంత్రి శ్రీమతి సీతక్క మాట్లాడుతూ.. రొమ్ము క్యాన్సర్‌పై ప్రస్తుతం అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. క్యాన్సర్ రాగానే జీవితం ముగిసిందనే భయాలు అవసరం లేదని, క్యాన్సర్ పేషెంట్లకు వైద్యులు విశ్వాసం కల్పిస్తే,

# గోవులను మతంతో ముడిపెట్టడం సరికాదు

**మొదటిపేజీ తరువాయి –** గోపరిరక్షణను చాలా రాష్ట్రాలు ప్రోత్సహిస్తున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పలు రాష్ట్రాలు సబ్సిడీలు అందిస్తున్నాయని ఉద్ఘాటించారు. గోమాతను కొంతమంది ద్వేషిస్తారని.. ఇది ఏమాత్రం మంచిది కాదని చెప్పుకొచ్చారు.ఓ మతానికి ముడిపెట్టి గోమాతను అవమానించడం సరికాదని తెలిపారు కిషన్‌రెడ్డి.పట్టణ వీధుల్లో గోవులు ప్లాస్టిక్ వ్యర్థాలను తింటున్నాయని.. వీటిని నివారించాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. గోవుల సంఖ్య పెరుగుతోందని.. మనం వాటిని పరిరక్షించుకోవాలని కిషన్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్‌లోని గోసేవ తెలంగాణ విభాగం ఆధ్వర్యంలో గో విజ్ఞాన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

**గోవులతో సమాజానికి లాభాలు**

‘ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ నా హృదయపూర్వక అభినందనలు. గ్రామీణ వాతావరణంలో పెరిగిన నాకు గోమాతపై ప్రత్యేకమైన గౌరవం, వాటి రక్షణపై అవగాహన ఉంది. అలాగే, గోవులతో సమాజానికి చేకూరే అపారమైన లాభాలు నాకు పూర్తిగా తెలుసు. పచ్చిక బయళ్లలో గోవులు స్వేచ్ఛగా తిరుగుతుంటే కలిగే ఆనందమే వేరు. ఆ దృశ్యం చూసి తరించిన వారికే ఆ అనుభూతి తెలుస్తోంది. గోవుల గొప్పతనం గురించి మన వేదాలు చెబుతూనే ఉన్నాయి. ‘గావో విశ్వస్య మాతర:’ అంటే ‘ఆవులు విశ్వానికే తల్లి’ అని అర్థం. ఈ సూక్తిని మనం నిజం చేసుకోవాల్సిన అవసరం ఉంది. గోవులు కేవలం పాలను మాత్రమే కాకుండా, వాటి శ్వాస, ఉచ్ఛ్వాసల మధ్య గడిపే సమయం మనిషిలోని సగం ఆరోగ్య సమస్యలను పరిష్కరిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు’ అని కిషన్‌రెడ్డి వెల్లడించారు.



**గోవుల స్వేచ్ఛకు ఇబ్బంది..**

‘ఎప్పుడూ అధికారిక కార్యక్రమాలతో ప్రధాని మోదీ బిజీగా ఉంటారు. అయితే ప్రధాని తన నివాసంలో గోవులను పెంచుకుంటూ, వాటితో గడిపే సమయంతో మానసిక ఒత్తిడి, ఆరోగ్య సమస్యలను దూరం చేసుకుంటున్నాన నాకు చెప్పారు. ఇది గోవుల ప్రాముఖ్యతకు ఒక మంచి ఉదాహరణ. దురదృష్టవశాత్తూ, వ్యవసాయ క్షేత్రాలు, భూకమతాలు తగ్గిపోవడంతో గోవుల స్వేచ్ఛకు ఇబ్బందులు వస్తున్నాయి. ఒకప్పుడు పచ్చిక బయళ్లలో గోవులు స్వేచ్ఛగా తిరిగేవి. ఇప్పుడు ఇరుకు స్థలంలో కట్టేస్తున్నారు. గోశాలల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. వాటికి కావాల్సినంత స్వేచ్ఛ, ఆనందం లేకుండా పోయింది’ అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

**గోవుల నెయ్యిని ఉపయోగిస్తా..**

‘గోవుల రక్షణ కేవలం గో పరిరక్షకుల బాధ్యత మాత్రమే కాదని.. సమాజం మొత్తం ఆ బాధ్యత తీసుకోవాలి. గోవుల ఉత్పత్తుల ప్రాధాన్యత గురించి చాలామందికి తెలియదు. నేను స్వయంగా గోవుల నెయ్యిని ఉపయోగిస్తాను. ఆశ్చర్యకరంగా, సౌదీ అరేబియా లాంటి దేశాలు కూడా మన గోవుల ఉత్పత్తులను వాడుతున్నాయి. అంతేకాకుండా, గోవుల వ్యర్థాలతో వ్యవసాయం చేయడం ద్వారా భూమి సారాన్ని పెంచుతున్నాయి. ఈ రోజు గో సేవ విభాగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ అద్భుతమైన కార్యక్రమంలో, తల్లిదండ్రులను, వారి పిల్లలను భాగస్వామ్యం చేస్తున్నందుకు సంతోషిస్తున్నాను. ఇది రాబోయే తరాలకు గో సంరక్షణ ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. మన గోమాతకు ఇంతటి ప్రాధాన్యత ఉందని.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాటిని రక్షించుకోవాలి’ అని కిషన్‌రెడ్డి సూచించారు.

# కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తెమట్టెల వితరణ



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండలంలోని సిరికొండ గ్రామంలో పాడిరైతు తడిచిన చంద్రయ్య,లత కూతురు అర్చిత వివాహనికి కరీంనగర్ డెయిరీ పుస్తేమట్టెలు అందజేసిన ఇల్లంతకుంట రూట్ సూపర్వైజర్ గుర్రం సతీష్ రెడ్డి,ఈసందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ డెయిరీ అనేక సంక్షేమ కార్యక్రమాలు చెపట్టిందని అందులో భాగంగా కళ్యాణమస్తు పథకం ద్వారా ఆడబిడ్డ పెళ్ళికి పుస్తేమట్టెలు అందజేశామని తెలిపారు, ఈకార్యక్రమంలో సూపర్వైజర్లు వెంకట్ రాంరెడ్డి, బాలయ్య,పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షుడు పయ్యావుల ఎల్లం,సెక్రటరీ మహేందర్, తదితరులు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో రైతుల ధాన్యం దళారుల పాలవుతుంది

మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండలంలోని ముస్కాన్ పేట గ్రామంలో రైతులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లాడుతూ ఆర్భాటంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి వదిలేశారని,ప్రభుత్వ మద్దతు ధర 2389 ఉంటే ప్రభుత్వం కొనుగోలు సక్రమంగా చేయకపోవడంతో రైతులు గత్యంతరం లేక దళారులకు 1600నుంచి 1700ల వరకు అమ్ముకుని క్వింటాల్ కు 5 ఐదు,ఆరు వందలు నష్టపోతున్నారని అన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని పూర్తి స్థాయిలో చేయలేదని, సన్నవడ్లకు 500ల బోనస్ ఇస్తామని ఎగణామం పెట్టిందని, రైతుభరోసా 12వేలు ఇస్తామని మోసం చేశారని దుయ్యబట్టారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు కన్నీరు పెట్టిన రాజ్యం నిలువదని రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పతనం తప్పదన్నారు. వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోయిందని ప్రభుత్వం త్వరితగతిన ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

# ముద్దెంగూడెం గ్రామంలో శివాలయం గుడి శంకుస్థాపన







**అక్షరవిజేత, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం ముద్దేంగూడెం, గ్రామంలో పురాతనమైన శివాలయం టెంపుల్ కొత్తగా నిర్మించడానికి. నేడు శంకుస్థాపన చేసి పనులు స్టార్ట్ చేయడం జరిగింది,మాజీ ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య,నగదుగా 5,00,000 లక్షల రూపాయలు గుడి నిర్మాణాలకు విరాళం ఇచ్చినాడు, శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య,పరివేద నర్సింహులు, మాజీ ఎంపీపీ కూర, వెంకటయ్య, నారాజపురం లింగం సార్, మాజీ సర్పంచ్ లు కొత్త కురువ సుదర్శన్, బి వెంకటేష్ గౌడ్,బి రాజేందర్ ముదిరాజ్, ఉప్ప వెంకటయ్య, కోమటి శేఖర్, గోవర్ధన్ రెడ్డి,మల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, గురి జైపాల్ రెడ్డి, గొర్రె పాపిరెడ్డి,భూపతి సురేష్, జీట్టే శ్రీనివాస్ ముదిరాజ్,కురశేఖర్,నారముని రవి,రాగులపల్లి చంద్రయ్య,భూపతి సుధాకర్,తిరుమల్ యాదయ్య, నానాజీపురం శేఖర్,కూర జంగయ్య, భూపతి శ్రీశైలం,రావులపల్లి అంజయ్య, పర్వేద రమేష్,ఒగ్గు నర్సింలు,భూపతి దయాకర్,కూర గోవర్ధన్, కూర కుమార్, చించేటి శివయ్య,చించేటి అంజయ్య,రావులపల్లి శ్రీశైలం, రావులపల్లి ప్రవీణ్,నారమోని శివకుమార్, సిద్దాపురం శివకుమార్, మరియు గ్రామస్తులు చిన్నలు పెద్దలు వివిధ గ్రామాల సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గంట లేట్ అయినా పర్లేదు పేరు ముందు 'లేట్ 'లేకుంటే మేలే గా

ప్రపంచంలోనే అత్యంత సురక్షిత సంస్థ ఆర్. టి. సి.




**అక్షర విజేత ఖమ్మం :** హైదరాబాద్ - బెంగళూరు ప్రయాణం మేము 5 గంటల 30 నిమిషాల్లో చేస్తాం అంటారు! కానీ ఆ ర్టీసీ బస్‌లో అయితే హైదరాబాద్ 6 గంటలు, బెంగళూరు / చెన్నైకి 11 గంటలు పడుతుందని చెబుతారు. అందుకే చాలా మంది ప్రైవేట్ బస్ ఎంచుకుంటారు.

**కారణం ఏమిటంటే..**

ఆ ర్టీసీ బస్ వేగం 80 కి. మీ. వరకు లాక్ అయి ఉంటుంది. సగటు వేగం 70%–%75 కి. మీ. ప్రైవేట్ బస్ వేగం 120 కి. మీ – దాదాపు డబుల్! ఆర్టీసీ డ్రైవర్ కాసేపు యాక్సిలేటర్ తీస్తే వేగం 50 కి. మీ.పడిపోతుంది, కానీ ప్రైవేట్ బస్ డ్రైవర్ యాక్సిలేటర్ నుంచి కాలు ఎత్తడమే లేదు! అందుకే.ఆర్టీసీ బస్ %–% సురక్షిత ప్రయాణం కోసం ప్రపంచంలోనే ఉత్తమ సంస్థ! గంట ఆలస్యం అయినా పరవాలేదు, జీవితం సురక్షితంగా ఉండాలి. వేగం కావాలి ప్రాణం పోవాలి అంటే ప్రైవేట్ వాహనం ఎంచుకోండి, కానీ "నిదానమే ప్రదానం" అంటే ఆర్టీసీ మీకోసం ఉంది.

# ఆరోగ్యంగా ఉంటేనే జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి









మనిషి జీవితంలో ఆరోగ్యమే ప్రధానమైనది

దేశ శ్రేయస్సు ఆరోగ్యకరమైన జనాభా పై ఆధారపడి ఉంటుంది

అనంతగిరి అటవీ ప్రాంతం ఔషధ మొక్కలకు నిలయం

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రతి మనిషి ఆరోగ్యాంగా ఉంటేనే జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ఆదివారం ఉదయం అనంతగిరిలో తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ మొదటిసారిగా ట్రయిల్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం లో పాలొన్న కలెక్టర్ మాట్లాడుతూ "మనిషి జీవితంలో ఆరోగ్యమే ప్రధానమని, దేశ శ్రేయస్సు ఆరోగ్యకరమైన జనాభా పై ఆధారపడి ఉంటుందని తెలిపారు. అనంతగిరి అటవీ ప్రాంతం ఔషధమొక్కలకు నిలయమని, ఇక్కడి గాలి ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుస్తుందని, ఈ ప్రాంతములో తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ ట్రయల్ రన్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో 1000 మందికి పైగా తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. నిర్వాహకులు 5కె, 10కె, 20కె, 32కె రన్ నిర్వహించి పథకాలు బహుకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనంతగిరి ఎకో అర్బన్ పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎంట్రీ గేట్ బాగుందని ప్రశంసిస్తూ, పనులలో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, అడిషనల్ ఎస్ పి రాము నాయక్,డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్ మరియు హరీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సెలవు రోజు తరగతులు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ని సీజ్ చేయాలి

శ్రీ చైతన్య పాఠశాలపై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలి.

ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు రేశ్వంత్ , చరణ్ గౌడ్.





**అక్షర విజేత, చేవెళ్ల :** ఆదివారం సెలవు రోజు తరగతులు నిర్వహిస్తున్న మొయినాబాద్ శ్రీ చైతన్య స్కూల్ ను వెంటనే సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు, రేశ్వంత్ చరణ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ముందస్తు సమాచారంతో మొయినాబాద్ శ్రీ చైతన్య స్కూల్ ను సందర్శించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆదివారం రోజు తరగతులు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను సందర్శించి తరగతులు బహిష్కరించి పాఠశాల ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు రేశ్వంత్,చరణ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ రోజురోజుకు పెరిగి పోతుందని ఆరోపించారు. టీవీ, పేపర్స్ లలో భారీ యాడ్స్ ద్వారా అమాయక తల్లిదండ్రుల నుంచి అడ్మిషన్లు తీసుకొని లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఆదివారం రోజు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నారని మండిపడ్డారు. కార్పొరేట్ విద్యాసంస్థల ఒత్తిడి వేధింపులు తట్టుకోలేక రాష్ట్రంలో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నారని అయినా విద్యాశాఖ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వాపోయారు. మొయినాబాద్ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యా అర్హత బీఈడీ చేసినటువంటి టీచర్లు లేరని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బాత్రూంలు లేవని అన్నారు. వెంటనే డి ఈ ఓ, ఎంఈఓ పాఠశాలను సందర్శించి శ్రీ చైతన్య స్కూలు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ నాయకులు, సాయి, మని గౌడ్, హర్ష, వినీత్, బన్నీ గౌడ్, అభి, భాను ప్రసాద్, వరుణ్ సందేశ్, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# మినుము పంట ధ్వంసం చేశారని రైతు ఆత్మహత్య





**అక్షరవిజే,ఏదుల :** కష్టపడి పండించిన మినిము చేనులో అక్రమంగా టిప్పర్లతో ధ్వంసం చేశారని ఓ రైతు గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి చిన్న తమ్ముడు మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం ఏదుల గ్రామానికి చెందిన కొమ్ము ఆంజనేయులు (50) భార్య అంజనమ్మ ఇద్దరు కూతుర్లు ఉన్నారు. వృత్తి వ్యవసాయం ఆంజనేయులకు ఏకరనర పొలం పాలమూరు రంగారెడ్డి, ఏదుల రిజర్వాయర్లో ముంపునకు గురైంది. నష్టపోయిన ఎకరనర పొలంలో నుండి 10కుంటల భూమికి నష్టపరిహారం అందలేదు. దీంతో మిగిలిన పొలంలో మినుముపంట వేసుకోవడం జరిగింది. ఇదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి రిజర్వాయర్లో కాంట్రాక్టర్ గా పని చేస్తున్నాడు. మినుముతోట వేసిన బాధితుడి పొలంలో నుండి కాంట్రాక్టర్ చెందిన టిప్పర్ల ద్వారా పంటపొలాన్ని తొక్కించి ధ్వంసం చేశారు. ఇది గమనించిన బాధితుడు ప్రశ్నించడంతో, తనకు ఈ రిజర్వాయర్లో పొలం లేదంటూ కేఎన్ఆర్ కంపెనీ సైట్ ఇంచార్జ్ శేఖర్ రెడ్డి ద్వారా శ్రీనివాస్ రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్లో ఆంజనేయులుపై ఫిర్యాదు చేయించారు. అనంతరం మృతుడి రెండో తమ్మునికి శ్రీనివాస్ రెడ్డి కాల్ చేసి, మీ అన్నని అరెస్ట్ చేస్తా, అంతు చూస్తానని బెదిరించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఆంజనేయులు భయప్రాంతాలకు గురై గురువారం రాత్రి తనపొలంలో చలే గడ్డిమందు తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు బాధితున్ని హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి సమయంలో మృతి చెందారు. ఆంజనేయులు చావుకి కారణం శ్రీనివాసరెడ్డి. కెఎన్ఆర్ కంపెనీ ఇంచార్జ్ శేఖర్ రెడ్డినని, ఆదివారం 10గంటలకు ఏదుల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర కుటుంబ సభ్యులు గ్రామస్తులతో ధర్నాకు దిగారు. మృతుడి కుటుంబానికి తగిన న్యాయం చేసి, నిందితులను అరెస్ట్ చేయాలని వనపర్తి బీసీ పొలిటికల్ జెఎస్సి రాచాల యుగేందర్ గౌడ్, జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎండి జబ్బార్, బిజెపి జిల్లా అధ్యక్షుడు నారాయణ తదితర పార్టీ వాళ్లు మద్దతు తెలుపుతూ ధర్నాలో పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పాలన అస్తవ్యస్తం



ఇది ప్రజల గోస వినిపించని ప్రభుత్వం! ఇకనైనా కాంగ్రెస్ నాయకులు కళ్ళు తెరవాలి.

మంత్రుల మీద నియంత్రణ కోల్పోయిన ప్రభుత్వం.

ఖమ్మంలో కాంగ్రెస్ దాడుల సంస్కృతికి నాంది.

హామీల అమలుపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలి.

మేం ఓట్లు చోరీ చేస్తే కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి రాదు.

మీడియా సమావేశంలో బిజెపి జాతీయ నాయకులు కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలకు కో ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఫైర్.





**అక్షర విజేత ఖమ్మం :** తెలంగాణరాష్ట్రంలోకొనసాగుతున్న అస్తవ్యస్త పాలనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే స్వస్తి చెప్పాలని బిజెపి జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కో-ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి తీవ్రస్థాయిలో హితవు పలికారు. మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు ఇకనైనా కళ్లు తెరిచి, రాష్ట్ర ప్రజల 'గోస'పై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం నాడు ఖమ్మంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ పాలకుల తీరుపై మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పరిపాలన మంత్రాలను అదుపులో ఉంచుకోవాలని, ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు కేవలం కాంట్రాక్టు పనుల కోసమే పదవులు అనుభవిస్తున్నారని, ప్రజలను పట్టించుకోవడం లేదని సుధాకర్ రెడ్డి ఆరోపించారు. మంత్రులు అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. కోర్టుల ఆదేశాలను సైతం లెక్కచేయకుండా రేవంత్ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తోందని, ముఖ్యమంత్రికి మంత్రులపై అజమాయిషీ లేకపోవడం వారి పాలన తీరుకు నిదర్శనమని దుయ్యబట్టారు.

**దాడుల సంస్కృతిపై మండిపాటు.**

తెలంగాణలో ఎక్కడా లేని విధంగా ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ నాయకులు దాడుల సంస్కృతికి నాంది పలికారని పొంగులేటి సుధాకర్ రెడ్డి విమర్శించారు. సత్తుపల్లి పట్టణంలో బీసీ బంద్ సందర్భంగా బిజెపి కార్యకర్తలపై కాంగ్రెస్ గూండాలు దాడులకు పాల్పడి ప్రశాంత వాతావరణాన్ని అల్లకల్లోలం సృష్టించారని ఆయన ఆరోపించారు. ఈ దాడిలో గాయపడిన సత్తుపల్లి మండల అధ్యక్షులు బానోతు విజయ్ ప్రస్తుతం ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. పోలీసులు దోషులపై కేసులు నమోదుచేయకుండా,కక్షపూరితంగా బిజెపి నాయకులపైనే కేసులు పెట్టడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

**హామీల అమలుపై శ్వేతపత్రం డిమాండ్.**

అధికారంలోకి వచ్చే ముందు ప్రజల్ని మభ్యపెట్టిన ఆరు గ్యారంటీల అమలు విషయంపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందని చెబుతూ, అప్పులు చేస్తూ రాష్ట్ర ప్రజలను ఇబ్బంది పెడుతున్న సందర్భాలు నిత్యం చూస్తూనే ఉన్నామని అన్నారు. అలాగే, గత పదేళ్ల పనులకు పైసా కూడా మంజూరు చేయని రాష్ట్ర ప్రభుత్వం, కేవలం 10 నెలల కాలంలో చేసిన పనులకు మాత్రం వెంటనే బిల్లులు మంజూరు చేయడం ఆశ్చర్యకరంగా ఉందని ఆయన విమర్శించారు.

**ఓట్ చోరీ ఆరోపణలు, అభివృద్ధి నిధులపై వివరణ**

కాంగ్రెస్ నాయకులు చేస్తున్న 'ఓట్ చోరీ' ఆరోపణలను సుధాకర్ రెడ్డి తోసిపుచ్చారు. తాము ఓట్ చోరీ చేసి ఉంటే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది కాదని, బిజెపి అంటే నిబద్ధత అని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో నిర్మాణంలో ఉన్న గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం కేంద్రం రూ. 4,600 కోట్లు, నాగ్‌పూర్-అమరావతి జాతీయ రహదారి కోసం రూ. 26 వేల కోట్లు కేటాయించిందని, ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా ఏమీ లేనప్పటికీ, స్థానిక నాయకులు ఆ నిధులు తమవే అని చెప్పుకోవడం అజ్ఞానం అన్నారు.



**ఖమ్మం జిల్లా సమస్యలు.**

ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కూడా ప్రస్తావించారు. జిల్లాలో రహదారుల పరిస్థితి దారుణంగా ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు పూర్తిగా పాడయ్యాయని చెప్పారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో సరైన వైద్యం, మందులు లేకపోవడం, మున్నేరు రిటైనింగ్ వాల్ బాధితులకు పరిహారం అందకపోవడం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అవకతవకలు, ఇసుక అక్రమ రవాణా, పంట నష్టపరిహారం, వరి బోనస్ బకాయిలు వంటి అనేక సమస్యలను ఆయన వివరించారు. సంక్షేమ హాస్టల్స్‌లో పారిశుద్ధ్యం లోపించడం, ప్రభుత్వ హామీలైన రేషన్ కార్డులు, నిరుద్యోగ భృతి అమలు కాకపోవడంపైనా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైరా కు చెందిన టీజేఏసీ వైరా మండల అధ్యక్షులు షేక్ పాషా బిజెపి పార్టీలో చేరగా పొంగులేటి సుధాకర్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అంతకుముందు సుధాకర్ రెడ్డి నగరంలోని శ్రీ రక్ష హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బానోతు విజయని పరామర్శించారు, తర్వాత 57వ డివిజన్లోని కనమర్లపూడి ఉపేందర్ ఇంటి వద్ద మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, నాయకులు ఈవి రమేష్, నున్న రవికుమార్, దొంగల సత్యనారాయణ, రంగా కిరణ్గుత్తా వెంకటేశ్వరరావు, నంబూరి రామలింగేశ్వరరావు, నలగట్టు ప్రవీణ్ కుమార్, నాయుడు రాఘవరావు, తదితరులు పాల్గొన్నారు.

# అదానీ బెయిలౌట్: ప్రజాధనం దుర్వినియోగమా?

భారత ఆర్థిక వ్యవస్థలో కార్పొరేట్-ప్రభుత్వ సంబంధాలు ఎప్పుడూ వివాదాస్పదమే. ఇటీవల వాషింగ్టన్ పోస్ట్ పత్రిక ఒక దర్యాప్తు నివేదికలో, మోదీ ప్రభుత్వం అదానీ గ్రూపును ఆదుకోవడానికి ప్రజా నిధులను ఉపయోగించినట్లు వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం, అమెరికా లాంటి విదేశీ బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి వెనకడుగు వేసిన సమయంలో, భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) నుంచి దాదాపు 3.9 బిలియన్ డాలర్లు (సుమారు రూ.33000 వేల కోట్ల రూపాయలు) అదానీ సంస్థల్లో పెట్టుబడులుగా మళ్లించారు. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు, ప్రభుత్వం ఒక ప్రైవేటు సమూహానికి అనుకూలంగా చేసిన చర్యగా కనిపిస్తోంది. ఈ విషయం భారత రాజకీయాల్లో కలకలం రేపుతోంది, ముఖ్యంగా అదానీపై అమెరికాలో జరుగుతున్న దర్యాప్తుల నేపథ్యంలో. అదానీ గ్రూపు చైర్మన్ గౌతమ్ అదానీకి మోదీతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని చాలా కాలంగా ఆరోపణలు వస్తున్నాయి.2023 లో హిండెన్బర్గ్ రీసెర్చ్ నివేదిక అదానీ సంస్థల్లో స్టాక్ మానిప్యులేషన్, ఆర్థిక అవకతవకలు ఉన్నాయని పేర్కొంది. దీంతో అదానీ షేర్లు భారీగా పడిపోయాయి. ఇప్పుడు, అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్ (డీఓజే) మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) అదానీపై మరిన్ని ఆరోపణలు చేశాయి. 2024 నవంబర్‌లో వెలువడిన ఇండిక్ట్‌మెంట్ ప్రకారం, అదానీ గ్రీన్ ఎనర్జీ సంస్థ సోలార్ ప్రాజెక్టుల కోసం భారత అధికారులకు 250 మిలియన్ డాలర్ల లంచాలు ఇచ్చినట్లు ఆరోపించారు. ఈ లంచాలను దాచి, అమెరికా పెట్టుబడిదారుల నుంచి 2 బిలియన్ డాలర్లు సేకరించినట్లు తెలిపారు. ఇంకా 2025 అక్టోబర్ నాటికి భారత అధికారులు అమెరికా సమన్లు అందించడంలో విఫలమయ్యారని ఎస్ఈసీ కోర్టుకు తెలిపింది. ఇవి అదానీ గ్రూపు ఆర్థిక స్థితిని మరింత బలహీనపరుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాషింగ్టన్ పోస్ట్ నివేదిక మరింత ఆసక్తికరం. మే 2025 లో ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్, ఎల్ఐసీ సమన్వయంతో ఒక ప్లాన్ రూపొందించారని అది పేర్కొంది. అదానీ పోర్ట్స్ కోసం 585 మిలియన్ డాలర్ల బాండ్ ఇష్యూ జరిగింది. దీనిని ఎల్ఐసీ మాత్రమే సబ్‌స్క్రైబ్ చేసింది. ఇంకా, అదానీ గ్రీన్ ఎనర్జీ, అంబుజా సిమెంట్స్ లాంటి సంస్థల్లో 3.4 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెంచారు. ఈ చర్యలు అదానీ గ్రూపు రుణాలు (2024లో 20 శాతం పెరిగాయి) తగ్గించడానికి సహాయపడ్డాయి. కానీ, ఇది ప్రజా నిధుల దుర్వినియోగమని విమర్శకులు అంటున్నారు. ఎల్ఐసీకు 30 కోట్ల మంది పాలసీ హోల్డర్లు ఉన్నారు, వీరు ఎక్కువగా మధ్యతరగతి, గ్రామీణ ప్రజలు. వారి పొదుపులను రిస్కీ పెట్టుబడుల్లో పెట్టడం సరికాదని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉదాహరణకు, హిండెన్బర్గ్ నివేదిక తర్వాత ఎల్ఐసీ అదానీ షేర్లలో రూ.7,850 కోట్ల రూపాయల నష్టపోయింది. ప్రతిపక్షాలు ఈ విషయాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నాయి. కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేష్, మల్లికార్జున ఖర్గేలు ఇది 'క్రోనీ క్యాపిటలిజం' అని పిలుస్తున్నారు. పార్లమెంటు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ దర్యాప్తును ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎక్స్ (ట్విట్టర్)లో కూడా ఈ విషయం హాట్ టాపిక్. కొన్ని పోస్టులు మోదీ-అదానీ బంధాన్ని 'గుజరాత్ మాఫియా' అని వర్ణిస్తున్నాయి, మరికొన్ని ఎల్ఐసీ పెట్టుబడులు మార్కెట్ ఆధారితమని డిఫెండ్ చేస్తున్నాయి. అయితే, అదానీ గ్రూపు ఈ ఆరోపణలను 'నిరాధారం' అని ఖండించింది. ఎల్ఐసీ కూడా తమ పెట్టుబడులు డ్యూ డిలిజెన్స్‌తో చేస్తామని, ఎలాంటి ప్రభుత్వ ఒత్తిడి లేదని చెప్పింది. అదానీ బాండ్లు 10-సంవత్సరాల ప్రభుత్వ సెక్యూరిటీల కంటే 8.02 శాతం అధిక రాబడి ఇస్తున్నాయని వారు వాదిస్తున్నారు. విశ్లేషణాత్మకంగా చూస్తే, ఇది భారతదేశంలో క్రోనీ క్యాపిటలిజం సమస్యను హైలైట్ చేస్తుంది. అదానీ గ్రూపు ఓడరేవులు, విద్యుత్, మౌలిక సదుపాయాల్లో విస్తరణ జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా ఉంది.కానీ, దాని కోసం ప్రజా సంస్థలను ఉపయోగించడం సరికాదు. సెబీ హిండెన్బర్గ్ ఆరోపణల్లో కొన్నింటిని తోసిపుచ్చింది. కానీ ,యుఎస్ దర్యాప్తులు కొనసాగుతున్నాయి. ఇది పెట్టుబడిదారుల విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ఆస్ట్రేలియా ఎనర్జీ ఫైనాన్స్ డైరెక్టర్ టీమ్ బక్లీ లాంటి నిపుణులు ఇది 'క్రోనీ క్యాపిటలిజం సజీవంగా ఉంది' అని అంటున్నారు. చివరగా, ఈ వివాదం ప్రభుత్వం, కార్పొరేట్ల మధ్య సమతుల్యత గురించి ప్రశ్నలు లేవనెత్తుతుంది. పారదర్శకత, జవాబుదారీతనం లేకుండా ప్రజా ధనం దుర్వినియోగం అయితే, అది సామాన్యులకు నష్టం. స్వతంత్ర దర్యాప్తు అవసరం, లేకపోతే ఇలాంటి సమస్యలు మరిన్ని వస్తాయి.



డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్. 9849328496.

# ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగిన మున్నేరు ఈత మిత్రుల ర్యాలీ

**అక్షర విజేత ఖమ్మం:-** ఆదివారం ఉదయం ఆరు గంటలకు పోలేపల్లి మున్నేరు ఒడ్డున ప్రారంభమైన మున్నేరు ఈత మిత్రుల లాంగ్ ర్యాలీ ఆరు కిలోమీటర్లు కొనసాగుతూ ఆద్యంతం ఉల్లాసంగా, ఉత్సాహంగా ముందుకు సాగి కరుణగిరి సమీపాన ఉన్న గురుదక్షిణ ఫౌండేషన్ మున్నేరు ఒడ్డుకు చేరుకుంది.మొత్తం నూటా యాభై మంది పాల్గొన్న ఈ ఈత ర్యాలీ ని మున్నేరు సీనియర్ స్విమ్మర్స్ బోజెడ్ల ప్రభాకర్, ఆర్గానిక్ రాంరెడ్డి, రిటైర్డ్ తహశీల్దార్ దర్గయ్య, ఎక్సైజ్ బుజ్జి, కోటేశ్వరరావు, గోపాలరావు జెండా ఊపి ప్రారంభించినట్లు మున్నేరు ఈత మిత్రుల అసోసియేషన్ బాధ్యులు కోదాటి గిరి తెలిపారు.ఈసంధర్భంగా ఏర్పాటు చేసిన సభలో కోదాటి గిరి మాట్లాడుతూ నీటి ప్రమాదాల నుండి ప్రజలకు అవగాహన,రక్షణ కల్పించేందుకై ఈరోజు మున్నేరు లో లాంగ్ ఈత ర్యాలీ నిర్వహించినట్లు, ఈ ర్యాలీలో వయస్సు కూడా లెక్కచేయకుండా ఎనభై ఏళ్ళు దాటిన స్విమ్మర్లు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొని జయప్రదం చేసినట్లు తెలిపారు.ప్రతి ఏడాది వేసవిలో గురుదక్షిణ ఫౌండేషన్ మున్నేరు ఒడ్డున బాల, బాలికలకు, మహిళలు, పురుషులకు ఉచితం గా తమ మున్నేరు ఈత మిత్రుల అసోసియేషన్ స్విమ్మర్లు ఈత నేర్పిస్తూ, నీటి ప్రమాదాలకు గురికాకుండా ప్రజల్నీ చైతన్యవంతం చేస్తుందని పేర్కొన్నారు.ఈతకు



మించిన వ్యాయామం లేదని వైద్యులు సైతం చెపుతారని ప్రతి రోజూ ఈత కొట్టడం వలన శారీరక, మానసిక ఆరోగ్యం, ప్రశాంతత లభిస్తాయని స్పష్టం చేసారు.మున్నేరుకు నూతనంగా కరకట్ట నిర్మిస్తున్న నేపథ్యంలో గురుదక్షిణ ఫౌండేషన్ మున్నేరు ఒడ్డున కరకట్టకు రెండు వైపులా మెట్లు నిర్మించి రోజూ ఈత కొట్టే వారికి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో స్విమ్మర్లు బోడేపూడి నాగేశ్వరరావు, తూము శ్రీనివాస్ రావు,గాదే లక్ష్మీనారాయణ,ఆర్ డబ్ల్యూ ఎస్ రాంరెడ్డి, పాశం



అప్పారావు,టేకుమట్ల హుస్సేన్, మందపల్లి లక్ష్మణ్,సుధాకర్,జానీ, కళ్యాణం కృష్ణయ్య,చింతనిప్పు రవి, సురేందర్,ఏ ఎన్ ఆర్, విశ్వనాధం,రాయల మల్లి, రిటైర్డ్ డీపీఆర్వో రమేష్, వెంకన్న, రామారావు, డాక్టర్ రామకృష్ణ, మాధవరావు, సామినేని రవి,అమర్ రంజిత్, కొండల్ రావు, రెడ్డి, ఖానాపురం బృందం తరుపున దొండపాటి శ్రీనివాస్ రావు, తమ్మినేని వెంకటేశ్వరరావు, రవి, వీరన్న, సుందర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ నిర్మించిన ఐక్యత పునాదులు నేటి అభివృద్ధిలో



## భారతానికి బలమైన స్థంభాలుగా నిలుస్తున్నాయి

## మన్ కీ బాత్ లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పటేల్ నిర్మించిన ఐక్యత పునాదులు నేటి దేశ సర్వతోముఖాభివృద్ధిలో భారతానికి బలమైన స్థంభాలుగా నిలిచాయని, 'రన్ ఫర్ యూనిటీ' ద్వారా ఐక్యత, సమైక్యత, జాతీయతా భావం మరింత బలపడుతుందని నమ్ముతున్నానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 127వ "మన్ కీ బాత్" కార్యక్రమాన్ని క్యాంపు కార్యాలయంలో



నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ వీక్షించిన బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ "ప్రధానమంత్రి 'మన్ కీ బాత్' కార్యక్రమంలో దేశ అభివృద్ధి దిశగా తీసుకుంటున్న ప్రగతిశీల నిర్ణయాలను ప్రజలకు వివరించారు. ప్రధాని ప్రస్తావించిన 'జీఎస్టీ పొదుపు పండుగ', 'వోకల్ ఫర్ లోకల్' కార్యక్రమాలు స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే ప్రజా ఉద్యమాలుగా మారాయని, ఈ ఆలోచన దేశీయ వ్యాపారాలకు కొత్త శక్తిని అందిస్తోందని అన్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించడం ప్రతి భారతీయుడికి గర్వకారణం. ఐదు సంవత్సరాల తర్వాత భారత్%-%చైనా మధ్య విమాన సేవలు పునరుద్ధరించడం వాణిజ్యం, పర్యాటకం, ప్రజల మధ్య



సంబంధాలకు కొత్త ఊపునిస్తుందని అన్నారు. ఇది ప్రపంచానికి భారత ఆర్థిక శక్తి, దౌత్య సమతుల్యతను చూపించే ఒక చిహ్నం అని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని 'గార్బేజ్ కేఫ్‌ల' వంటి వినూత్న పథకాలను మనం కూడా మన నగరాల్లో ప్రోత్సహించాలని కోరారు.'ఆపరేషన్ సింధూరం' ద్వారా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో శాంతి, అభివృద్ధి వాతావరణం నెలకొన్నదని ప్రధాని పేర్కొనడం ఎంతో గర్వకారణమని ఎమ్మెల్యే అన్నారు. ప్రధాని ప్రతి 'మన్ కీ బాత్' దేశ ప్రజల్లో జాతీయతా భావం, సేవా స్ఫూర్తి, పర్యావరణ చైతన్యాన్ని పెంపొందిస్తోందని, ఆయన ఆలోచనలు సమాజంలో సానుకూల మార్పుకు దారి చూపుతున్నాయి. ప్రజలు ఆయన చెప్పిన 'స్వదేశీ', 'ఐక్యత', 'సేవ' అనే మూడు సూత్రాలను మన జీవన విధానంలో భాగం చేసుకోవాలని సూచించారు.

# వనపర్తి జిల్లా ప్రభుత్వ బ్లడ్ సెంటర్లో రక్త నిల్వలు కొరత




## వనపర్తి బ్లడ్ సెంటర్లో జీరో యూనిట్.

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి బీ** వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ బ్లడ్ సెంటర్లో రక్తం నిల్వ కొరత ఉండాలని తో బాధ్యతలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అధికారుల నిర్లక్ష్యంతో బ్లడ్ సెంటర్లో నిలువలు జీరో స్థాయికి పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఒకప్పుడు అధిక రక్త నిల్వలతో ఉండే బ్లడ్ సెంటర్ ప్రస్తుతం ఐదు యూనిట్లు కూడా లేని స్థితికి వచ్చింది. వనపర్తి బ్లడ్ సెంటర్లో ప్రస్తుతం జీరో యూనిట్స్ ఉండడం గమనర్హం. స్టాకు లేకపోవడంతో వనపర్తి సిబ్బంది నాగర్ కర్నూల్ గవర్నమెంట్ బ్లడ్ సెంటర్ నుంచి 30 యూనిట్లు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడింది. దీనికి కారణం స్వచ్ఛంద సంస్థల ఆర్గనైజర్స్ కి బ్లడ్ సెంటర్లో పని చేస్తున్న సిబ్బందికి మధ్య అంతరాయం అని తెలుస్తుంది. స్వచ్ఛంద సంస్థల ఆర్గనైజర్ స్ కష్టపడి బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహిస్తుంటే బ్లడ్ సెంటర్లోని సిబ్బంది తమకు కనీసం రోజువారి రక్తనిల్వల సమాచారం ఇవ్వడానికి కూడా ఇబ్బంది పెడుతున్నారు. ఆర్గనైజర్స్ బ్లడ్ అడిగితే ఇస్తారిగా మాట్లాడటం, అమర్యాదగా ప్రవర్తించడం, జరిగింది వీటి గురించి వనపర్తి జిల్లా ప్రభుత్వ హాస్పిటల్స్ సూపర్డెంట్ కి మరియు రీజినల్ మేనేజర్ ఆఫీసర్ కు రాతపూర్వకంగా లెటర్ ఇచ్చినా కూడా కనీసం మాట్లాడించే ప్రయత్నం కూడా చేయలేదు. బ్లడ్ కోసం అటెండర్స్ వస్తే బ్లడ్ బ్యాంకు ఎన్నోసార్లు తాళం వేసుకొని డ్యూటీలో ఉన్న ఎంప్లాయ్ ఎవరి పర్మిషన్ తీసుకోకుండా బయటికి వెళ్లడం ఇలాంటి సంఘటనలు మరెన్నో జరిగాయి. బ్లడ్ బ్యాంకులో పనిచేసే సిబ్బంది తీరు నచ్చక, రక్తం కోసం వచ్చే బాధితులకు సకాలంలో రక్తం ఇవ్వకపోవడం వచ్చిన అటెండర్స్ తో దురుసుగా ప్రవర్తించడం వీటన్నింటికీ దారితీసింది. ఇప్పటికైనా బ్లడ్ బ్యాంకు కు సంబంధించిన అధికారులు ఆర్గనైజర్స్ మరియు సిబ్బందితో మీటింగ్ ఏర్పాటు చేసి మాట్లాడితే బాగుంటుంది.బ్లడ్ సెంటర్లో కనీసం ఒక సీసీ కెమెరా లేకపోవడం సిగ్గుచేటు అందులో పని చేస్తున్న సిబ్బంది కొంతమంది డ్యూటీకి వచ్చి సంతకాలు పెట్టుకొని




వెళ్లిపోయిన సంఘటనలు ఆధారాలు కూడా ఎన్నో ఉన్నాయి . వీటన్నింటినీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా కూడా ఇలాంటి ఉపయోగం లేకపోయింది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# పాపన్నపేట మాజీ సర్పంచ్ పోతేదార్ రుక్మిణీబాయి ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి



**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట మాజీ సర్పంచ్ పోతేదార్ రుక్మిణీబాయి- మల్లన్న ను వారి నివాసంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల రుక్మిణీ బాయి హార్ట్ కు స్టన్ టు వేయగా ఆసుపత్రిలో ట్రీట్మెంట్ జరిగిన దృష్ట్యా శశిధర్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. శశిధర్ రెడ్డి వెంట నీటిసంఘం మాజీ చైర్మన్ లు పోతేదార్ వెంకటరమణ సుంకరి శివయ్య, పి ఉమామహేశ్వర్ తదితరులు ఉన్నారు.

# భార్య పుట్టిన రోజు భర్త రక్తదానం

## మంద వెంకటేశ్వర్లు సీనీయర్ నడక సాధకులు





**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం వారు ఆదివారం పెవిలియన్ గ్రౌండ్లో రక్తహీనతతో బాదపడున్న తలసేమియా పిల్లలను కాపాడేందుకు రక్తదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈరోజు పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాధకులు తన భార్య మంద సుశీల పుట్టిన రోజు సందర్భంగా భర్త మంద వెంకటేశ్వర్లు రక్తదానం చేయడం చాల సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అంటూ తలసేమియా వ్యాధి తల్లిదండ్రుల ద్వారా వచ్చే జన్యు పరమైన లోపం దీని కారణంగా పిల్లలకు డిటెక్టివ్ అయితే ప్రతి పది పదిహేను రోజులకు ఒకసారి తలసేమియా వ్యాధి పిల్లలు రక్తం ఎక్కించుకోవాలస్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో రక్తం దొరకడం కష్టతరమైన పని అని ఇటువంటి పరిస్థితి ఎవ్వరి పిల్లలకైనా రాకుడదని అన్నారు. పిల్లలకు పుట్టుకతోనే తలసేమియా రాకుండా చేయాలని తలసేమియా వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని మేనరికం వివాహాలు వ్యతిరేకించాలని కోరారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లల కోసం పరితపిస్తూ ఇటువంటి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్న సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం వారిని అభినందించారు. తలసేమియా పిల్లలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పౌర సమాజానికి పిలుపునిచ్చారు.

# అందరూ మాటలు చెప్తారు యుగంధర్ వెంట నిలబడి చేస్తాడు



**అక్షర విజేత ఖమ్మం:-** 46 వ డివిజన్ లో గత పాలకులు గోళ్ళపాడు కాలువ ఆధునీకరణ పేరుతో విధ్వంసం సృష్టించి, అభివృద్ధి చెయ్యక పోగా ప్రజలకు తీవ్ర అసౌకర్యం మిగిల్చారని అన్నారు సిటీ కాంగ్రెస్ ఓపిసి చైర్మన్ బాణాల లక్ష్మణ్. అరాచక పాలన పోయి ప్రజా పాలన వచ్చిందనీ, మచ్చలేని అభివృద్ధి ప్రధాతే మన ఎమ్మెల్యే అయ్యారనీ ,మా 46 వ డివిజన్ రూపు రేఖలు మారిపోతున్నాయి అని అన్నారు. యువ నాయకుడు తుమ్మల యుగంధర్ రూపంలో మా డివిజన్ శరవేగంగా అభివృద్ధి చెందుతుందనీ.46వ డివిజన్ లో రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాల సమస్య ఇండ్ల మధ్యలో ఉన్న స్తంభాలు, కరెంటు లైన్లు, పాడైపోయిన స్తంభాలు గుర్తించిఆయా సమస్యలను యువ నాయకుడు తుమ్మల యుగంధర్ కు 46 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాణాల లక్ష్మణ్ డివిజన్ లో నెలకొన్న విద్యుత్ సమస్యలు తన లెటర్ పాడ్ ద్వారా తెలియజేయగా నువ్వు వెంటనే జిల్లా ట్రాన్స్ కో ఎస్ ఈ ఇనుగుర్తి శ్రీనివాసా చారి ని కలిసి సమస్యలు వివరించమని ఆదేశించారు. ఎస్ ఈ ని కలిసి మెమొరాండం ఇవ్వడం మీ సమస్య ఖర్చుతో కూడుకున్నది చెప్పడం , అంతటి తో ఆగక యుగంధర్ బాబు స్వయంగా మమ్మల్ని వెంటబెట్టుకుని ఎస్ ఈ ని కలిసి మాట్లాడి,. నాలుగు రోజుల క్రితం జరిగిన రివ్యూ మీటింగ్ లో దానిని ప్రధాన అంశం గా చేర్చి వెంటనే ఈ రోజు 8,,62,997/- లక్షల రూపాయలను చెక్కు రూపంలో కెఎంసీ నుండి ట్రాన్స్ కో పంపించి ఎన్నాళ్లుగానో డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యకు యుగంధర్ బాబు చరమ గీతం పాడారు, మా డివిజన్ సమస్యల పట్ల వేగంగా స్పందిస్తున్న యుగంధర్ గారికి మా డివిజన్ ప్రజలు ఎల్లవేళల కృతజ్ఞతా భావంతోఉంటారు.వారు నిండు నూరేళ్ళు చల్లగా వర్ధిల్లాలని కోరుకొంటున్నారు.

# డిసిసి అధ్యక్ష పదవి అర్థ సుధాకర్ రెడ్డి కి ఇవ్వాలి

## జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రహీం





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తూ ప్రతి పక్షకంగా పార్టీ ఉన్న సమయంలో వాటిని ముందుకు నడిపించిన వికారాబాద్ పట్టణ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి మాజీ మున్సిపల్ ఫ్లోర్ రీడర్ సుధాకర్ రెడ్డి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రహీం అన్నారు. సుధాకర్ రెడ్డికి మైనార్టీ లందరూ సంపూర్ణ మద్దతు పలుకుతున్నారు. పార్టీ సేకరించిన అభిప్రాయ సేకరణలో సుధాకర్ రెడ్డి ముందంజలో ఉన్నట్లు సమాచారం అని అన్నారు అన్ని అర్హతలు ఉన్న సుధాకర్ రెడ్డి డిసిసి పదవి ఇవ్వటం ద్వారా పార్టీకి న్యాయం జరుగుతుందని అన్నారు శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వాటితో పాటు అభివృద్ధికి ఆస్కారం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# రాష్ట్ర స్థాయి మహిళా ఉషు లీగ్ 2025 కి ఎమ్మెల్యే ధన్‌పాల్ అభినందనలు

### అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మహిళా క్రీడాకారుల పట్టుదల, కృషి, క్రీడా ప్రతిభ అద్భుతమని, ఇలాంటి రాష్ట్ర స్థాయి పోటీలు యువతలో శారీరక, మానసిక, సామాజిక సామర్థ్యాలను పెంపొందిస్తాయని, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆశిస్తున్నామని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం స్థానిక టిటిడి కల్యాణ మండపంలో రాష్ట్ర స్థాయి మహిళా ఉషు లీగ్ - 2025 కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొని క్రీడాకారులను అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నరేంద్ర మోడీ 2018లో ఖేలో ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించిన తర్వాతే అందరూ ఆటలవైపు మొగ్గు చూపుతున్నారని మరీ ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున ఈ ఆటల పోటీలలో పాల్గొడానికి ఆసక్తి కనబరుస్తున్నారు అని గుర్తు చేశారు. ఈ పోటీలు సబ్-జూనియర్, జూనియర్ విభాగాల్లో మహిళా క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఏర్పాటు చేయబడ్డాయని అన్నారు. క్రీడాకారులు, నిర్వాహకులు సమిష్టి కృషి వల్ల ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ లీగ్ తెలంగాణ యువతకు క్రీడా రంగంలో అవకాశాలు, ప్రేరణను అందించే వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జునేద్ క్రీడాకారులు అభిమానులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు క్షమాపణ అడిగే అర్హత కూడా కోల్పోయిన కల్వకుంట్ల కుటుంబం

### మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు అహ్మద్ ఖాన్



**అక్షరవిజేత మహబూబాబాద్ :** నిజామాబాద్లో కల్వకుంట్ల కవిత తమ బిఆర్ఎస్ పార్టీపాలనలో తెలంగాణ ఉద్యమకారులకు,తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు అన్యాయం చేశామనే విషయాన్ని ప్రస్తావిస్తూ క్షమాపణ కోరింది.కానీతెలంగాణ ఉద్యమకారులకు అమరవీరుల కుటుంబాలకు క్షమాపణ కోరే అర్హతను సైతం కల్వకుంట్ల కుటుంబం ఎప్పుడో కోల్పోయింది.1200మంది పైగా అమరవీరులైతే వాళ్ల కుటుంబాలను ఆదుకోలేదు.ఉద్యమకారులు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ధీనమైన స్థితిలో ఉన్నప్పటికీ,కనీసం మానవీయకోణంలో కూడా చూడకుండా,ఆ కుటుంబాలను రోడ్డుపాలు చేసింది ఈ కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన పదేళ్లలోనే ఉద్యమకారుల ఉనికి లేకుండా చేసిన కల్వకుంట్ల కుటుంబాన్ని ఉద్యమకారులు ఎన్నటికీ క్షమించరు.తమకు జరిగిన ద్రోహాన్ని ఉద్యమకారులుజీవితాంతం గుర్తుంచుకుంటారు.ఈరోజు తెలంగాణ ఉద్యమకారులు అత్యంత దయనీయ పరిస్థితిలో ఉన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం సైతం తెలంగాణ ఉద్యమకారులను ఒక పావులాగా వాడుకొని అధికారంలోకి వచ్చింది.కానీ ఉద్యమకారులకు న్యాయం చేయలేకపోయింది.కల్వకుంట్ల కవిత తెలంగాణ ఉద్యమకారులను వంచించే పనిలో ఉంది.ఆమె చర్యలను ఉద్యమకారులు గమనిస్తూనే ఉన్నారు.కల్వకుంట్ల కుటుంబం మరోసారి ఉద్యమకారులను తమ స్వార్థానికి వాడుకోకపోవడమే మంచిది.

# డిసిసి అధ్యక్ష పదవి అర్థ సుధాకర్ రెడ్డికే ఇవ్వాలి

### కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషిచేసిన మహోన్నత వ్యక్తి అర్థ సుధాకర్ రెడ్డి

### కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని ఆదుకున్న నాయకుడు

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని సమర్థవంతంగా నిర్వహించే సత్తా ఉన్న నాయకుడు

### మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ అంగోత్ దేవి రెడ్యా నాయక





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని అర్థ సుధాకర్ రెడ్డికే కేటాయించాలని మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ అంగోత్ దేవి రెడ్యా నాయక్ అన్నారు. ఆదివారం మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ అంగోత్ దేవి రెడ్యా నాయక్ విలేకరులతో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషిచేసిన మహోన్నత వ్యక్తి అర్థ సుధాకర్ రెడ్డి అని కొనియాడారు. కష్ట కాలంలో పార్టీని విడవకుండా ఆదుకున్న నాయకుడని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని ఆఫర్లు వచ్చినా పార్టీ మారని మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.వికారాబాద్ పట్టణంలో సుధాకర్ రెడ్డి వల్లనే కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ఎక్కువగా ఉందని అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపు కోసం కృషి చేసిన అర్థ సుధాకర్ రెడ్డికి వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని అన్నారు. డిసిసి అధ్యక్ష పదవిని సమర్థవంతంగా నిర్వహించే సత్తా ఉన్న నాయకుడు అర్థ సుధాకర్ రెడ్డి అని కొనియాడారు.

# సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ పై దాడికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేయాలి

### మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి ఆనంద్ మాదిగ



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడికి పాల్పడిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయాలని మహాజన సోషలిస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పి ఆనంద్ మాదిగ అన్నారు. ఆదివారం ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి వికారాబాద్ జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ పాల్గొన్నారు.. అనంతరం గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు పి,ఆనంద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడి న్యాయ వ్యవస్థ పై, ప్రజాస్వామ్యం పై జరిగింది అన్నారు. న్యాయాన్ని కాపాడే న్యాయమూర్తి పై దాడి జరిగి ఇన్ని రోజులు గడుస్తున్న దాడికి పాల్పడిన న్యాయవాది రాకేష్ కిషోర్ పై కేసు ఎందుకు పెట్టలేదు అని అన్నారు. జస్టిస్ బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడినీ నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణమాదిగ ఉద్యమ కార్యాచరణలో బాగంగా నవంబర్ 1న హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించనున్న బారి నిరసన ర్యాలీనీ వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్ నాయకత్వం, ప్రజాస్వామిక వాదులు,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాదిగ,ఎమ్మార్పీఎస్ యాలాల్ మండల అధ్యక్షుడు సూర్య ప్రకాష్ మాదిగ, పూడూరు మండల అధ్యక్షుడు యేసు మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు నాగని వెంకట్ రాములు మాదిగ, కుల్కచర్ల మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాదిగ,కోటపల్లి మండల నాయకులు శ్రీకాంత్ మాదిగ,పరిగి మండల ఇంచార్జి రవి,వి హెచ్ పి ఎస్ నాయకులు నర్సింలు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకలకు హాజరై ఆశీర్వదించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి









**అక్షర విజేత ఖమ్మం:-** నగరంలోని బల్లేపల్లిలో మొగిలి పాపి రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు జొన్నలగడ్డ రవి కుమారుడు ప్రశాంత్ నిశ్చితార్థ వేడుకకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డిహాజరై ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కాబోయే వధూవరులకు పట్టు వస్త్రాలు అందజేసి దీవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, బెల్లం శ్రీనివాస్, టిపిసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, మొగిలిచర్ల సైదులు, కాంపాటి రమేష్, ఎన్నిగండ్ల నాగేశ్వరరావు, బోసిరెడ్డి రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కొత్తగూడెంలో.ప్రముఖ వ్యాపారి పల్లబోతు వాసు ప్రథమ కూతురి నిశ్చితార్థ వేడుక లక్ష్మీదేవి పల్లి లోని ఎస్ ఎస్ కన్వెన్షన్ లో జరగ్గా.. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి హాజరై.. ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, నాయకులు జేవీఎస్ చౌదరి, సొసైటీ డైరెక్టర్ మండే హనుమంతరావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 20 వసంతాలు పూర్తి చేసుకున్న ఎన్టీఆర్ ట్రస్ట్

NAGAM THIRUPATHI REDDY
CHARITABLE TRUST

నాగం తిరుపతిరెడ్డి ట్రస్ట్ లోగో

**వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగపూర్ గ్రామం వాస్తవ్యులు అవ్వడం నేటి యువతరానికి ఆదర్శం**
**స్వయంకృషితో ఆర్నిశలు కష్టపడి వ్యాపారవేత్తగా ఎదిగిన నాగం తిరుపతిరెడ్డి**
**ఆపదలో ఉన్న వారి కోసమే ఈ ట్రస్టు ఏర్పాటు**
**అక్టోబర్ 2005లో నేటికీ 20 సంవత్సరాలు పూర్తి ప్పటికీ ఈ ట్రస్టు ద్వారా సుమారు 13880 మందికి ఆర్థిక సహాయం చేశారు,**
**130 గ్రామాలలో గుడిలను నిర్మించారు, టాలీవుడ్ లో ఏడు సినిమాలు నిర్మాణం చేశారు**
**2017లో బాలాపూర్ గణేష్ లడ్డూ వేలం పాటలో తగ్గించుకున్నారు, 2018లో డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు.**



సినీ ప్రముఖులతో నాగం తిరుపతిరెడ్డి

**అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలో ని నాగపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త విసన్ ఇండియా అధినేత డాక్టర్ నాగం తిరుపతి రెడ్డి సేవ భావం తో బీద పరిస్థితి లలో ఉన్న వారికీ తన వంతు సహాయం చేయాలనే మంచి ఉద్దేశం తో నాగం తిరుపతి రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ను అక్టోబర్ 2005లో ఏర్పాటు చేసి 25/10/2025 శనివారంతో 20 వసంతాలు పూర్తి చేసుకున్నాయి.శనివారం నాగపూర్ లో ఓ మృతుని కుటుంబనికి ట్రస్ట్ తరపున గ్రామ నాయకుల ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ భర్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి చెందిన డాక్టర్ నాగం తిరుపతి రెడ్డి ఒక అనామకునిగా హైద్రాబాద్ కు వెళ్లి స్వయంకృషి తో అహర్నిశలు కష్టపడి అభివృద్ధి చెంది ఒక వ్యాపార సంస్థ ఏర్పాటు చేసి విజయవంతం గా నడుపుతున్నాడాన్నారు. కష్టం ఉన్నవారిని ఆదుకులానే ఉద్దేశం తో నాగం తిరుపతి రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసారని, ట్రస్ట్ ద్వారా సుమారు 13880 మందికి ఆర్థిక సహాయం చేశారు. 130 గ్రామాలలో గుడులను నిర్మించారు. ఒక స్వంత బ్యానర్ ఏర్పాటు చేసి టాలీవుడ్ లో 7 సినిమాలు నిర్మాణం చేశారు, 2017 సంవత్సరం దేశంలోనే ప్రసిద్ధి చెందిన బాలపూర్ గణేష్ లడ్డు వేలం పాటలో దక్కిచ్చుకున్నారని. ఆయనకు 2018 డాక్టరెట్ పురస్కారం లభించిదాని. అలాంటి వాడు తమ గ్రామస్తుడు కావడం నాగపూర్ గ్రామానికి గర్వకారణం అని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.డాక్టర్ నాగం తిరుపతి రెడ్డి లాంటి వారిని ఆదర్శం గా తీసుకొని ఆర్థికంగా ఉన్నవారు కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడానికి ముందుకు రావాలని అన్నారు.



పిలిస్తే పలికే నాయకుడు నాగం తిరుపతిరెడ్డి ఎన్టీఆర్ ట్రస్ట్ అధినేత



# షాద్ నగర్ ప్రజల కలల సౌధం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం

**అక్షర విజేత షాద్నగర్ :** షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" మౌలిక సదుపాయాల కోసం రూ. 5.31కోట్ల నిధులు విడుదల త్వరలోనే టెండర్లకు ఆహ్వానం ప్రజా ఆరోగ్యానికి కట్టుబడిన ప్రజా ప్రభుత్వం షాద్ నగర్ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ వెల్లడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు కృతజ్ఞతలు షాద్ నగర్ నియోజకవర్గ ప్రజల కలల సౌధం వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణమని సంబంధిత ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఐదున్నర కోట్ల రూపాయలను విడుదల చేసిందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి మంజూరి తప్ప చిల్లిగవ్వ ఇవ్వలేదని ఎమ్మెల్యే శంకర్ ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. ఏడు కోట్ల రూపాయలలు నాలుగు విడతలుగా కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్ కు నిధులు ఇచ్చిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం కేవలం హడావిడిగా ఆసుపత్రి నిర్మాణానికి మంజూరు చేసి నిధులు ఇవ్వడం మర్చిపోయిందని దీనివల్ల కాంట్రాక్టర్ అనేక ఇబ్బందులు పడి ఆసుపత్రి నిర్మాణానికి ముందుకు రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కాంట్రాక్టర్ కు భరోసా ఇచ్చి ఏడు కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రి మౌలిక సదుపాయాల రూపకల్పన కోసం ఐదు కోట్ల 31 లక్షల రూపాయలను వెంటనే మంజూరు చేసిందని వీటికి త్వరలోనే టెండర్ జరుగుతుందని



ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా మార్చురి భవనం కోసం 68 లక్షలు, 1 కోటి 66 లక్షలతో మోడరన్ కిచెన్, లాండరి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 1.6 కోట్లతో ఆసుపత్రికి కాంపౌండ్ వాల్, సిసి రోడ్ల కోసం 65 లక్షలు, పార్కింగ్ షెడ్ కోసం 23 లక్షలు, రోగుల కోసం ఒక్కొక్కటి రూపాయలతో విశ్రాంతి భవన నిర్మాణం, మరో మూడు లక్షలు పారిశుధ్య పనుల కోసం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం మొత్తం ఐదు కోట్ల 31 లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే శంకర్ మీడియా సమావేశంలో వివరించారు. గత పాలకులు కేవలం ఆసుపత్రి నిర్మాణ ప్రెసిడెంట్ మాత్రమే ఇచ్చారని నిధులు మంజూరు చేయలేదని విమర్శించారు. వీలైనంత త్వరగా పనులు పూర్తిగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి దామోదర రాజనర్సింహ అదే విధంగా బట్టి విక్రమార్క తదితరులకు నియోజకవర్గ ప్రజల తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని నియోజకవర్గాన్ని ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. లింగారెడ్డి గూడ గ్రామ శివారులో అలీ షాపు కూడా రెవెన్యూ శివారులో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి ఎనలేని కృషి చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఆయన కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా వారికి ప్రభుత్వపరంగా అనేక సహాయ సహకారాలు అందిస్తూ నిరంతరం కష్టపడి పనిచేస్తున్న ఎమ్మెల్యే సేవలు ప్రజలు ఎల్లవేళలా గుర్తుంచుకుంటారని షాద్ నగర్ రాజకీయ చరిత్రలో ఆసుపత్రి నిర్మాణం ద్వారా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచి ఉంటుందని శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్యేకు ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి, శ్రీను నాయక్, లింగారెడ్డిగూడెం అశోక్, మహమ్మద్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు..

# సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి..సిపిఎం

### రైతులను దోచుకుంటున్న దళారులు

### " మద్దతు ధర రైతులకు లభించే విధంగా డిప్యూటీ సీఎం కృషి చేయాలి

### సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వేల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ డిమాండ్

**అక్షర విజేత ఎర్రుపాలెం :** పత్తి రైతులు మద్దతు ధర కోసం ఎదురుచూస్తూ గిట్టుబాటు ధర లేక ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేక రైతులు పలు ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వేల వీరయ్య మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు విచారణ వ్యక్తం చేశారు. ఆదివారం ఎర్రుపాలెం మండలం నరసింహాపురం గ్రామంలోని పత్తి పైర్లను సిపిఎం పార్టీ బృందం రైతులతో కలిసి పరిశీలించారు .అనంతరం వారు మాట్లాడుతూ ఈ మండలంలో అత్యధికం రైతులు ప్రధాన పంటగాపత్తి సాగు చేశారని,పంట సాగు కోసం వేలాది రూపాయలు అప్పులు తీసుకొచ్చి పెట్టుబడులు పెట్టి సాగు చేస్తే అధిక వర్షాల కారణంగా పత్తి పంట దెబ్బతిని రైతులకు నిరాశ మిగిల్చింది.ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం వలన దళారులు ఇష్టమొచ్చినట్లుగా దోచుకొని రైతులను మోసం చేస్తున్నారు. సి సి ఐ కేంద్రాలను ఏర్పాటు చేయకుండా ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తున్న మూలంగానే దళారుల దందాల దుస్థితికి ప్రభుత్వమే పరోక్ష కారణమని విమర్శించారు. రైతు ప్రభుత్వం అని రైతు రాజ్యం అని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే వెంటనే సిసిఐ కేంద్రాలను ఏర్పాటు చేసి,వాతావరణ పరిస్థితుల్లో వల్ల పత్తి తేమశాతం ఎక్కువగా ఉందని పత్తి పింజా వంటి సాకులు చూపకుండా నిబంధనలను ఎత్తివేసి గ్రేడుల ప్రకారం కాకుండా మద్దతు ధర తో పత్తిని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, దానికి ఉపముఖ్యమంత్రి వ్యవసాయ శాఖ మంత్రి మద్దతు ధర అమలుపరిచే విధంగ చర్యలు తీసుకోవాలని రైతులు పక్షాన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా



నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరావు, నల్లమోతు హనుమంతురావు, కార్యదర్శి చిత్తూరు కిషోర్, దివ్వేల వీరాంజనేయులు, పొట్టేటి వెంకట్ నారాయణ రెడ్డి,తలపు రెడ్డి, సీతారామరెడ్డి, తదితరులు రైతులు పాల్గొన్నారు

# ఆర్టీఐ సమాచార హక్కు రక్షణ చట్టంలో నూతన మండల కమిటీ ఎంపిక

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండల కేంద్రంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 మండల సమావేశాన్ని నిర్వహించగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కొండగుర్ల కమలాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగరి ప్రవీణ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సభ్యులకు తెలిపారు. సహ చట్టం విషయంలో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సామాన్య మానవుని చేతిలో బ్రహ్మాస్త్రం గా ఉన్న సహ చట్టాన్ని రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ప్రభుత్వ అధికారుల సమన్వయంతో సహ చట్ట బలోపేతానికి నిరంతరం కృషి చేయాలన్నారు. ప్రభుత్వ అధికారులకు, ప్రజలకు వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళ్లాలన్నారు. సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సంస్థ బలోపేతానికి కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అనంతరం కాగజ్ నగర్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో

**నూతన నియోజకవర్గ కమిటీ**

అధ్యక్షులు -మాదాసు నాగేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి- కస్తూరి అఖిలేష్ మరియు

నూతన మండల కమిటీ అధ్యక్షుడు - కడారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి - సముద్రాల దామోదర్

కోశాధికారి మద్దెల సురేష్

ఉపాధ్యక్షుడు పోలోజి సంతోష్

సహాయ కార్యదర్శి దుర్గం సంతోష్

ప్రచార కార్యదర్శి చిందాలియ ఆకాష్ లను నియమిస్తూ నియామక పత్రాలు అందించారు అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులు అందరిని రాష్ట్ర మరియు జిల్లా నాయకులు కలిసి శాలువతో సన్మానించి అభినందించారు.



# పరామర్శిన ఏ. ఐ. టి. యూ. సి,నాయకులు



**అక్షర విజేత, అదిలాబాద్ జిల్లా బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రము లోని ఏ . ఐ.టి.యూ.సి కార్యదర్శి కల్లేపల్లి గంగయ్య మాతృమూర్తి ఈ మధ్యకాలంలో స్వర్గస్తులైనారు. వారిని పరామర్శించేందుకు సిపిఐ సహాయ కార్యదర్శి సిర్రా దేవేందర్, మరియు ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గాజంగుల రాజు , మృతి కి గల కారణాలు అడిగి ,పరామర్శించడం జరిగింది.

# శ్రీ వైష్ణవి ఆర్ టీఏ కన్సల్టెంట్ ను ప్రారంభించిన ప్రతాప్ రెడ్డి





**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల కేంద్రంలో తలారి శివలింగం కొత్తగా ఏర్పాటు చేసిన శ్రీ వైష్ణవి ఆర్ టీఏ కన్సల్టెంట్ ను ఆదివారం గజ్వేల్ నియోజకవర్గం బిఅర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి మండల బి అర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలకు శ్రీ వైష్ణవి ఆర్ టీఏ కన్సల్టెంట్ అందుబాటులో ఉందన్నారు.శ్రీ వైష్ణవి ఆర్ టీఏ కన్సల్టెంట్ లో డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్,%ఁ% కలర్ జిరాక్స్,వెకిల్ హెల్త్ ఇన్సూరెన్స్, ఆల్ వెకిల్స్ నేమ్ ట్రాన్స్ ఫర్, ఫిట్నెస్, ట్యాక్సీ పేమెంట్ పర్మిట్ మొదలగునవి అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ భూమయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు కిరణ్ గౌడ్, మాజీ కో ఆప్షన్ ఏక్బాల్,స్థానిక గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగరాజు, మాజీ ఉప సర్పంచ్ మల్లేశం, మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి,మాజీ సర్పంచ్ పిట్టల రాజు,బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ విభాగం అధ్యక్షులు బాలకృష్ణ,మండల ఉపాధ్యక్షులు శ్రీను, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీను, కొంపల్లి మహేష్,శ్రీనివాస్ రెడ్డి, అలిమ్,మచ్చ బాబు, ఐలయ్య,బాలకృష్ణ,మల్లేశం, లింగం, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్దే నా ప్రధాన లక్ష్యం

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం చెరువు కట్ట సుందరీకరణ పనులపై పలు శాఖల అధికారులతో హైదరాబాద్ లోని ఆర్ అండ్ బీ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. రానున్న రోజులలో ఇబ్రహీంపట్నం చెరువు కట్ట రూపురేఖలు మారుతాయని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వ అవగాహనా రాహిత్యం వల్ల నియోజకవర్గ అభివృద్ధి కుంటు పడిందని, రాష్టంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక నియోజకవర్గంలో వందలాది కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, రానున్న రోజులలో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడం నా బాధ్యత అని, ఇబ్రహీంపట్నం చెరువు కట్ట పైన జరుగుతున్న ప్రమాధాలను దృష్టిలో ఉంచుకొని వాటి నివారణకు తొందరలోనే అధికారులతో మరోసారి చర్చలు జరిపి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, హెచ్ఎండిఏ, మున్సిపల్, అధికారులు పాల్గొన్నారు.

# రెచ్చగొట్టే పోస్టులు పెట్టిన ముగ్గురిపై కేసు నమోదు అరెస్టు

## మత విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియా లో పూర్తిచేసిన వారిపై

## కఠిన చర్యలు తప్పవు

## ఆదిలాబాద్ టు టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు

## టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** రెచ్చగొట్టే పోస్టులు పెట్టిన ముగ్గురిపై కేసు మతద్వేషాలను రెచ్చగొట్టేలా పోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసి ఆదివారం మెజిస్ట్రేట్ ముందు హాజరుపర్చినట్లు టూటౌన్ సీఐ నాగరాజు తెలిపారు ఆదిలాబాద్ పట్టణంలోని క్రాంతినగర్‌కు చెందిన లోనె సుమిత్ పజారె పవన్ కాంబ్లె ప్రషిత్‌లు బీమా కోరెగావ్ పాటపై కత్తులతో దాడిచేసే వీడియోను పోస్టు చేశారు దీంతో వారిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు ఎవరైన మతద్వేషాలను రెచ్చగొట్టే ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా మరణాయుధాలతో పోస్టు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు వాట్సప్ గ్రూపుల్లో పోస్టు చేసిన వారిపై అడ్మిన్లపై సైతం కేసులు నమోదు చేస్తామని తెలిపారు

# నేడు శివ్వాయపల్లిలో సంధ్యారాణి-చందన ల అంత్యక్రియలు



**అక్షరవిజేత,పాపన్నపేట** కర్నూలు బస్ ప్రమాదములో సజీవదహనం ఐన సంధ్యారాణి - చందన ల అంత్యక్రియలు సోమవారం వారి స్వగ్రామమైన మెదక్ మండలం శివ్వాయపల్లిలో ఉదయం 10 గంటలకు జరుగుతాయని కుటుంబసభ్యులు తెలిపారు. మృతదేహాలు ఆదివారం రాత్రికి స్వగ్రామం శివ్వాయపల్లికి చేరుతాయని తెలిపారు.

# విజేతలకు బహుమతి ప్రధానం అందజేత




**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో మండల్ క్రికెట్ ప్రీమియం లీగ్ గత వారం రోజుల నుండి నిర్వహించారు.ప్రీమియం లీగ్ లో మొత్తం ఆరు టీములు పాల్గొన్నాయి. ఆదివారం రోజు ఎర్రవల్లి కృష్ణ ఎం ఎస్ డి టీమ్ దామరకుంట శరత్ టీమ్ ఫైనల్లోకి చేరడం జరిగింది. రెండు జట్లు తలపడి ఎర్రవల్లి కృష్ణ టీం ఫైనల్లో విజయం సాధించగా దామరకుంట శరత్ టీమ్ రన్నరప్ గా నిలవడం జరిగింది. విజేతలుగా నిలిచిన విన్నర్ రన్నర్ టీమ్ కి బహుమతులు అందించడానికి జగదేవ్ పూర్ మండల్ ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బాలరాజు చేతుల మీదుగా బహుమతులు అందిచడం జరిగింది సందర్భంగా ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బాల్ రాజ్ మాట్లాడుతూ యువత క్రీడలు ఆడుతూ ప్రతి ఒక్కరు కీడాపూర్తిని కాపాడలని అన్నారు.మొదటి రెండో బహుమతి మర్కూక్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మోర్స్ కరుణాకర్ రెడ్డి నగదు స్పాన్సర్ చేయడం జరిగింది.విజేతలకు మెమోంట్లు (కప్) జెడ్పిటిసి ఎంబారి మంగమ్మరామచంద్రం స్పాన్సర్ చేయడం జరిగింది. టోర్నీ నిర్వాహకులు మార్కుక్ మండల స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ ఎంఎస్ డి కృష్ణ మాట్లాడుతూ ఈ క్రికెట్ టోర్నీలో పాల్గొన్న ప్రతి ఒక్క క్రీడాకారునికి ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి మరిన్ని టోర్నమెంట్లు పెట్టి యువతలో క్రీడ స్ఫూర్తిని నింపుతానని తెలిపారు. క్రీడాలు నిర్వహించిన కృష్ణ కు క్రీడాకారులు ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు. ఈ కార్యక్రమంల ఎర్రవల్లి క్రీడాకారులు పొట్టేళ్ల ప్రభాకర్ శేఖర్ ఎస్పీ పరశురామ్ కనకరాజు కుంట స్వామి శ్రీను. కొంతం స్వామి నారనీ రాజు వేణు జగదీష్ గణేష్ వెంకటస్వామి పాల్గొనడం జరిగింది.

# రైతులకు పట్టాలిచ్చే వరకు పోరాడతాం

## ఆత్మహత్యల ఆలోచనలు వద్దు

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రైతులకు పట్టాలు ఇచ్చే వరకు వారి తరపున పోరాడుతామని, ఆత్మహత్యల ఆలోచనలు వద్దంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రైతులకు ధైర్యం చెప్పారు. జాగృతి జనం బాటలో భాగంగా నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం బైరాపూర్ గ్రామంలో పోడు రైతులను ఆదివారం కవిత పరామర్శించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు పంట ధ్వంసం చేయడంతో ఆత్మహత్యయత్నం చేసిన రైతు రామావత్ ప్రకాశ్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వచ్చాక మంచిప్ప ప్రాజెక్ట్ పెద్దగా చేసుకోవాలని ప్రయత్నించాం. కానీ అది చేసుకోలేకపోయాం అన్నారు. రేవంత్ రెడ్డి మాత్రం ఇక్కడకు ప్రచారానికి వచ్చినప్పుడు ఈ ప్రాజెక్ట్ కట్టను అని చెప్పారని గుర్తు చేశారు. అలాంటప్పుడు రైతులకు ఈ భూములను పట్టా చేయాలని, ఇవాళ కాకపోతే రేపైనా రైతులకు పట్టా చేయిస్తాం అని అన్నారు. ప్రాజెక్ట్ కట్టనప్పుడు ఫారెస్ట్ అధికారులు వచ్చి పోడు రైతులను ఇబ్బంది పెట్టవద్దని నేను ప్రభుత్వాన్ని, ఇక్కడి మంత్రులను, జిల్లా కలెక్టర్ ను కోరుతున్నానని తెలిపారు. అదే విధంగా ఇక్కడి 9 తండాలు, 3 గ్రామ పంచాయితీలకు పట్టాలు వచ్చే అవకాశం ఉంది. వాటిని వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాళేశ్వరం కట్టబొమని ప్రభుత్వం స్టాండ్ తీసుకున్నప్పుడు ఇక్కడి పోడు రైతులకు పట్టాలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. మిగతా పట్టా ల్యాండ్ ల విషయంలో ఫారెస్ట్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించవద్దని కోరారు. చేతికొచ్చిన పంటపై విషం చల్లటమంటే ఎంత దారుణం? ఎంత అన్యాయం ఇది? రైతు ఎంత ఆగమైతడు? రైతులను పంట కోసుకొనివ్వచ్చు కదా? ఇంత నిరంకుశంగా, కర్కషంగా ప్రభుత్వాలు ఉండటం కరెక్ట్ కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ప్రజలను పిల్లల మాదిరిగా చూసుకోవాలని, ఇంత దారుణంగా ఉండటం అన్యాయంమని అన్నారు. మంచిప్ప చుట్టుపక్కల ఉన్న రైతులను ఫారెస్ట్ వాళ్లు ఇబ్బంది పెట్టకుండా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు.

# రక్తదానం జీవదానం" నినాదంతో సన్‌షైన్ స్ట్రీట్స్ స్ఫూర్తిదాయక కార్యక్రమం





**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం లోని రామలీలా మైదానంలో సన్‌షైన్ స్ట్రీట్స్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు సందీప్ కుమార్ కలకూర్తి నేతృత్వంలో రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించరు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగిన ఈ కార్యక్రమంలో అనేక మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి స్ఫూర్తిదాయక ఉదాహరణ చూపించారు.రక్తదాతలకు ధన్యవాద సూచకంగా సర్టిఫికెట్లు అందజేసిన సందీప్ కుమార్ కలకూర్తి అనంతరం వారు మాట్లాడుతూ, "ప్రతి రక్తదానం ఒక ప్రాణాన్ని కాపాడగలదని మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలి. థలసేమియా మరియు క్యాన్సర్ బాధితులకు ఈ రక్తదానం అత్యంత ఉపయోగకరమైంది అని పేర్కొన్నారు ఈ సందర్భంగా సన్‌షైన్ స్ట్రీట్స్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో దేవేందర్,శివ, రవి,గణపతి జగదీష్, సురేష్, జనార్ధన్, లక్ష్మణ్ తీమూర్తులు, చలపతి,వివేక్,కృష్ణ,భార్గవ్, పవన్ తదితరులు పాల్గొన్నారు

# హలో మాల చలో ఢిల్లీ నవంబర్ 26 రాజ్యాంగ హక్కుల సాధనకై కరపత్రాల ఆవిష్కరణ



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని జాతీయ తెలంగాణ మాల మహానాడు కార్యాలయం వద్ద రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పర్సు వెంకటేష్ ప్రధాన కార్యదర్శి తౌటి తిరుపతి ఆధ్వర్యంలో గౌరవ సలహాదారులు రెడ్డి గోపి, రిటైర్డ్ ఎమ్మార్వో ముల్కల సుభాష్ చేతుల మీదుగా నవంబర్ 26న రాజ్యాంగ హక్కుల సాధన సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ హక్కుల సాధన సభను భారీ ఎత్తున కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మాల మహానాడు కుల బాంధవులందరూ జరగబోయే కార్యక్రమాన్ని భారీ ఎత్తున తరలివచ్చి ఈ సభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇట్టి సభకు ముఖ్య నాయకులు ప్రతి జిల్లాల నుండి రాష్ట్రాల నుండి వస్తున్నారు కాబట్టి కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండి కూడా భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు, పంబల సతీష్, ఉపాధ్యక్షులు మల్లెపెల్లి రాజ నరసయ్య, దార బాపు, జిల్లా సంయుక్త కార్యదర్శి, కడారి శ్రీనివాస్, రెబ్బెన మండల్ తౌటి తిరుపతి మరియు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థిని విద్యార్థులకు టైక్వాండో బెల్ట్ లు సర్టిఫికెట్స్ అందజేత

## విద్యార్థిని విద్యార్థులు క్రీడలతో పాటు విద్యలోను రాణించాలి

## క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయి

## టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ సిద్ధిపేట్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాస్టర్ స్వామి



**అక్షర విజేత గజ్వేల్:** క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయి అని జిల్లా థైక్వాండో అసోసియేషన్ ఆఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాస్టర్ స్వామి అన్నారు. సిద్దిపేట జిల్లా థైక్వాండో అసోసియేషన్ ఆఫ్ జిల్లా ప్రధాన%స్త్ర% కార్యదర్శి మాస్టర్ స్వామి ఆధ్వర్యంలో ఆదివారం రోజు గజ్వేల్ లో థైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 30 మంది విద్యార్థులు పాల్గొని యెల్లో బెల్ట్ %ఁ% యెల్లో1 బెల్ట్ పొందడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిన నర్సింలు టైక్వాండో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నారన్న గారి రామ్మోహన్ రెడ్డి, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ కోశాధికారి కుంట సత్యం హాజరయ్యారు. విద్యార్థులకు బెల్టులు మరియు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది.థైక్వాండో అసోసియేషన్ ఆఫ్ సిద్దిపేట్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాస్టర్ స్వామి మాట్లాడుతూ మానసిక మరియు శారీరక ధ్రుడత్వానికి క్రీడలు ఎంతో అవసరం విద్యార్థిణీ,విద్యార్థులు మీరు నేర్చుకున్న ఓలంపిక్ రికాగ్నైస్డ్ థైక్వాండో విద్యకు సంబంధించిన సర్టిఫికెట్ మీయొక్క భవిష్యత్తులో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోయిల ఆంజనేయులు చంద్రశేఖర్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవల్లి గ్రామంలో రక్తదాన శిబిరం



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో ఆల్వేస్ హెల్ప్స్ అథెర్స్ ఫౌండేషన్ వారి సహకారంతో డొనేషన్ డూ ఫర్ నేషన్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎర్రవల్లి గ్రామ యువజన సంఘాలు, గ్రామ పోలీస్ అధికారి ఉపేందర్ రెడ్డి, గ్రామ ప్రజలతో పాటు, చుట్టు పక్కల గ్రామాల యువకులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆల్వేస్ హెల్ప్స్ ఫర్ అథెర్స్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఫర్ తెలంగాణ రజిత నాయక్ మాట్లాడుతూ డొనేషన్ వారు నిర్వహించిన రక్తదాన శిబిరంతో పాటు ఇంతకు ముందు చేసినటువంటి సామాజిక సేవ కార్యక్రమాలను గుర్తు చేసి కొనియాడారు. అలాగే వారు డొనేషన్ సంస్థకి ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఇట్టి రక్తదాన శిబిర కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ డొనేషన్ సభ్యులందరూ కృతజ్ఞతలు తెలియజేశారు.

# యువతి ఉరివేసుకొని ఆత్మహత్య



**అక్షరవిజేత,రాయికల్ :** రాయికల్ మండలం రామోజీపేట గ్రామానికి చెందిన దొడిమెళ్ళ మనోజ (27) అనే యువతి తేదీ 25 అక్టోబర్ 2025 శనివారం రోజు రాత్రి సుమారు9.30ని:లకు ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యచేసుకొందని రాయికల్ ఎస్సై సుధీర్ రావు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం వివరాల్లోకి రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన దొడుమెళ్ళ మనోజ వయస్సు27సం :లు యాదవ కులం కు చెందిన యువతి అదే గ్రామానికి చెందిన దోడుమెళ్ళ సుధాకర్ తో 9 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ప్రస్తుతం ముగ్గురుపిల్లల సంతానం, గత శనివారం రాత్రి భర్త సుధాకర్ మందలించినందుకు మనోజ మన స్థాపన చెంది పడక గదిలోకి వెళ్లి గడి వేసుకొని ఉండి, చాలా సమయం వరకు మనోజ గది నుండి బయటకు రాకపోవడంతో భర్త సుధాకర్ తలుపులను బాదిన తెరవకపోవటంతో గ్రామస్థుల సహాయంతో కలిసి తలుపులను తెరిచి చూడగా గదిలో సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకొని కనిపించింది,వెళ్లి చూడగా అప్పటికే మరణించింది. దొడిమిల్లి మనోజ చిన్నప్పటినుండి గారాబంగా పెరిగి నదని, ఆమెది చిన్నపిల్లల మనస్తత్వమని చిన్నపాటివిషయానికి భర్త మందలించినందుకు మనస్థాపం చెంది జీవితంపై విరక్తితో ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని మృతురాలు తల్లి ముద్దం వెంకటి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాయికల్ ఎస్సై సుధీర్ రావు తెలిపారు.

# సంచార జాతుల కళా ప్రదర్శన కార్యక్రమం



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ శిశుమందిర్ ప్రాంగణంలో ఆదివారం సంచార జాతుల కళా ప్రదర్శన కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగం రమేష్ గౌడ్ మాట్లాడుతూ. మన ప్రాచీన సంగీత నృత్యాలు రూపు మాసి పోకుండా కాపాడిన ఖ్యాతి జానపదులకు దక్కుతుంది. భారతీయ సంస్కృతిలో జానపద నృత్యం అత్యంత ముఖ్యమైనది. సంచార జాతుల కళా ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమని రాష్ట్రంలో నలుమూలల నుండి కళాకారులను ఒకచోటకు తీసుకువచ్చి ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్లో కొమురం భీంను గుర్తు చేసుకున్న ప్రధాని మోదీ



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోదీ గోండుల ఆరాధ్య దైవం పోరాట యోధుడు కొమురం భీంను గుర్తు చేసుకున్నారు. 20వ శతాబ్దం తొలినాళ్లలో స్వాతంత్ర్యం ఓ కళలా ఉండేదన్నారు బ్రిటీష్ వారి దోపిడీకి అంతు లేకుండా ఉండేదని అలాంటి సమయంలో 20 ఏళ్ల వయసులోనే కొమురం భీం ఉద్యమించి ఆదివాసీల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు నిజాం పోలీస్ అధికారిని కొమురం భీం హతమార్చి, పోలీసులకు చిక్కకుండా తప్పించుకోగలిగారని అన్నారు

# "క్లీన్ ఖమ్మం -స్వచ్ఛ ఖమ్మం" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

నగర కార్పొరేటర్లకు కార్యకర్తలకు తుమ్మల యుగంధర్ పిలుపు.

ఖమ్మం చరిత్రలో మునిపెన్నడూ లేనివిధంగా ఏ నాయకుడు చేయని పని మన యుగంధర్ చేస్తున్నారు.



**అక్షర విజేత ఖమ్మం టౌన్:-** ఖమ్మంలోని ప్రముఖ చారిత్రాత్మక కట్టడమైన ఖిలా ప్రాంతం మొత్తం అనగా 37 38 39 మరియు 42 డివిజన్ల మొత్తం క్లీన్ ఖమ్మం స్వచ్ ఖమ్మం అనే నినాదంతో మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆదేశాల మేరకు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఆధ్వర్యంలో రేపు ఉదయం 6 గంటలకు ఖిల్లా ప్రాంతం మొత్తం శు భ్రం చేసే పని తుమ్మల యువసేన నేతృత్వంలో ఖమ్మంలో ఉన్న అన్ని డివిజన్ లోని ఉత్సాహ వంతమైన యువకులు నగర కార్పొరేటర్లు , డివిజన్ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ ఉదయం 6 గంటలకు పాత మున్సిపాలిటీ ఆఫీస్ వద్దకు చేరుకొని ఈ కార్యక్రమంలో పాల్గొని మన చారిత్రాత్మకమైన ఖిలా ను సుందరీకరణ చేయటానికి మీ వంతుగా ముందడుగు వేయాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుమ్మల యుగంధర్ కోరారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్లు రావాలంటే బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలి





ఎంపీ అరవింద్ పదవికి రాజీనామా చేస్తే బీసీలలో గొప్పవారిగా మిగులుతారు

దేశంలో మోడీ ప్రభుత్వం మైనార్టీలో నడుస్తోంది

ఆర్వోబీల కోసం ఎంపీ అరవింద్ మోడీ, సీఎం ఇళ్ల వద్ద ధర్నా చేయాలి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బీసీలకు 42శాతం రిజర్వేషన్లు రావాలంటే తెలంగాణకు చెందిన 8మంది బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలని, అప్పుడు బీసీ బిల్లు నడుచుకుంటూ వస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో కవిత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. దేశంలో మోడీ ప్రభుత్వం మైనార్టీ ప్రభుత్వం అని చంద్రబాబు, నితీష్ కుమార్ దయా దాక్షిణ్యాలతో నడుస్తుందని అన్నారు. బీసీలపై ఎంపీ అరవింద్ కు చిత్తశుద్ధి ఉంటే రాజీనామా చేయాలని అప్పుడు బీసీలకు ఆరాధ్య దైవంగా మిగిలిపోతారని అన్నారు. ఇక్కడున్న నిజామాబాద్ ఎంపీ ఉన్నా లేనట్టేనని గతంలో మాధవనగర్ బ్రిడ్జి గురించి చాలా మాట్లాడారని గుర్తు చేశారు. రెండేళ్లయిన కూడా బ్రిడ్జి పనుల్లో పురోగతి లేదని అన్నారు. ఎంపీకి చిత్త శుద్ధి ఉంటే సీఎం రేవంత్ రెడ్డి, పీఎం మోడీ లతో మాట్లాడి బ్రిడ్జి పనులు పూర్తి చేయించాలని కోరారు. గతంలో తాను ఎంపీగా ఉన్నప్పుడు కే టాక్స్ నడుస్తుందని ఆరోపణలు చేశారు. ఇప్పుడు మీ టాక్స్ నడుస్తుందా అని ఎంపీ అరవింద్ ను ప్రశ్నించారు. ఇటీవల జనం బాటకు వస్తున్నానని తెలిసి మరో బీజేపీ ఎంపీ నా గురించి ఇష్టానుసారంగా మాట్లాడాడని ఆయన అవినీతికి సంబంధించిన పూర్తి వివరాలను బట్టబయలు చేస్తానన్నారు.

**అవకాశం, అధికారం, ఆత్మగౌరవం నినాదంతోనే జనంబాట..**

రాష్ట్రంలో అందరికి సమాన అవకాశాలు లేకుండా ప్రభుత్వమే అణచివేస్తుందని, అధికారంలో వాటా విషయంలో కొన్ని వర్గాలే అనుభవిస్తుండగా ఇతర సామాజిక వర్గాలకు అన్యాయం జరుగుతుందని అవకాశం, అధికారం, ఆత్మగౌరవం అనే నినాదంతో జనంబాట పట్టినట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అధికారంలో మహిళల వాటా 5శాతం లేదని, కీలక నిర్ణయాలు తీసుకునే స్థానంలో ఎస్సీ, ఎస్టీలకు భాగస్వామ్యం లేదన్నారు. ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి తెలంగాణ అంటేనే ఆత్మగౌరవానికి పెట్టింది పేరని అవకాశం, అధికారం ఉన్నప్పుడే ఆత్మగౌరవం వస్తుందన్నారు.

**గ్రూప్ 1 ఉద్యోగాలు నాన్ లోకల్స్ కు కేటాయింపుపై పోరాటం చేస్తాం..**

గ్రూప్ 1 విషయంలో తెలంగాణ యువతకు అన్యాయం చేసి 8మంది నాన్ లోకల్స్ కు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చిందని కల్వకుంట్ల కవిత ఆరోపించారు. దానిపై సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ కు లేఖ రాసానని, వారు సుమోటాగా కేసు విచారణ చేపట్టక పోతే రిట్ పిటిషన్ దాఖలు చేస్తాం అన్నారు. 8మంది గ్రూప 1 స్థాయిలో ఉండి ముప్పై ఏళ్లు కీలక నిర్ణయాలు తీసుకుంటారని దానితో తెలంగాణకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. 8మందికి ఉద్యోగాల నియామకాలు ఆపే వరకు పోరాటం చేస్తామని యువతకు జరిగిన నష్టంపై ప్రజలను జాగ్రుతం చేస్తాం అన్నారు.

**ఐదేళ్ల క్రితమే ఎమ్మెల్యేల పనితీరు తెలుసుకుని ఉంటే మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయేది కాదు..**

నిజామాబాద్ జిల్లాలో ఎంపీగా నా ఓటమికి ఎమ్మెల్యేలే కారణంఒక పార్టీలో ఇలాంటి సంఘటన జరిగినప్పుడు ఆత్మ పరిశీలన సమీక్ష అవసరం ఐదేళ్ల క్రితమే ఎమ్మెల్యేల పనితీరు ఏంటని తెలుసుకుని ఉంటే మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయేది కాదన్నారు. బీఆర్ఎస్ లో తాను తిరుగుబాటు చేయలేదని, అంత అవకాశం ఇవ్వకుండానే నన్ను బయటకు పంపారన్నారు. కేసీఆర్ ఖచ్చితంగా మంచి సీఎం, మంచి నాయకుడని నాతో పార్టీ పెట్టించాల్సిన అవసరం ఆయనకు లేదన్నారు. కేసీఆర్ నిర్ణయంతోనే నన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని కవిత పేర్కొన్నారు. బీఆర్ఎస్ ను గాని, కేసీఆర్ ను గాని ఇష్యూ బేస్డ్ గానే విమర్శిస్తానన్నారు. పార్టీ పెట్టడం పెద్దపని కాదని పార్టీ కన్నా ప్రజల సమస్యలు తీరడమే ముఖ్యం అన్నారు. బీఆర్ఎస్ లో బాధ్యతను మరచిన మోసపూరిత వ్యక్తులదే పై చేయి అయిందని వారి కారణంగానే బీఆర్ఎస్, కేసీఆర్ కు నష్టం జరుగనుందని అన్నారు. ఇప్పుడు నాదారి నేను వెతుక్కుంటున్నాను. నాకు తెలియని తెలంగాణ కాదు. నా బాధ ప్రజలకు చెబుతూ, వాళ్ల బాధలు వింటూ సమస్యల పరిష్కారినికి జనం బాట ద్వారా పరిష్కరిస్తానని అన్నారు.

**జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నేను ఎలాంటి స్టాండ్ తీసుకోలేదు...**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై తెలంగాణ జాగ్రుతి ఎలాంటి స్టాండ్ తీసుకోలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. హైదరాబాద్ లో జాగృతికి బలమైన క్యాడర్ ఉందని తెలిపారు. స్థానికి జాగృతి కార్యకర్తలు ఏపార్టీకి ఓటు వేయాలని వారే నిర్ణయం తీసుకుంటారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలు సాధారణంగా రాలేదని ఎమ్మెల్యే మరణంతో వచ్చిన ఉప ఎన్నికకు అంత ప్రాధాన్యత అక్కరలేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ జాగృతి పోటీ చేయాలంటే ముందు ఎన్నికలు జరుగాలి కదా అని అన్నారు.

# ఇబ్రహీంపట్నంలో కామ్రేడ్ పాషా, నరహరి 36వ వర్ధంతి








పేదరికం, దోపిడీ ఉన్నన్ని నాళ్ళు ఎర్రజెండా ఉంటుంది.

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** కమ్యూనిస్టులను లేకుండా చేయాలని చూస్తున్న సామ్రాజ్యవాద, పెట్టుబడిదారీ, పాలక పక్షాలు ముందు పేదరికం, దోపిడీ లేని సమాజాన్ని నిర్మించాలని, అప్పుడే కమ్యూనిస్టులు అవసరం ఉండబోదని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. దోపిడీ, పేదలు అణిచివేత, అవినీతి, అరాచకత్వం ఉన్నన్ని రోజులు ఎర్రజెండా బతికే ఉంటుందని గుర్తు చేశారు. పాషా, నరహరి అమరుల ఆశయ స్ఫూర్తితో భవిష్యత్తు ఉద్యమాలకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా సీపీఐ(ఎం) రథసారథులు పాషా, నరహరి 36వ వర్ధంతిని ఇబ్రహీంపట్నంలో అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించారు. అంతకు ముందు ఆర్టీసీ డిపో నుండి చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా పాషా, నరహరి చిత్రపటాలకు పూలమాలలు వేసి తమ్మినేని నివాళు లర్పించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.సామెల్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో జిల్లా కార్యదర్శి పి.యాదయ్యతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడుతూ...ఈ దేశంలో కమ్యూనిస్టులు లేకుండా చేయాలని కలలు కంటున్నా పెట్టుబడిదారులు, భూస్వాములు, పాలక పక్షాలు ఆటలు సాగవన్నారు. ఎర్రజెండా నాయకత్వంలోనే పేదలు, రైతులు, కూలీలు ఉద్యమించి తన హక్కులు సాధించుకుంటున్నారని గుర్తు చేశారు. కమ్యూనిస్టులకు సీట్లు, ఓట్లు ముఖ్యం కాదని, ప్రజా సమస్యలు ఉన్నంతకాలం ఎర్రజెండా బతికే ఉంటుందని, కమ్యూనిస్టులు ఆ జండా నాయకత్వంలో ఉద్యమిస్తూనే ఉంటామని తెలిపారు. ఈ ఉద్యమాలో హత్యలు, లాఠీలు, ప్రజా సమస్యలు ఉన్నంతకాలం ఎర్రజెండా బతికే ఉంటుందని, కమ్యూనిస్టులు ఆ జండా నాయకత్వంలో ఉద్యమిస్తూనే ఉంటామని తెలిపారు. ఈ ఉద్యమాలలో కేసులకు ఎర్రజెండా నాయకత్వంలో పేదలు ఎదురొడ్డి నిలబడుతోందని గుర్తు చేశారు. 170 సంవత్సరాల చరిత్ర కలిగిన కమ్యూనిజం పడి లేచిన కెరటంలా విస్తరిసోదన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ఉద్యమాలు విసరిస్తున్నాయని చెప్పారు. అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని సైతం ఎర్రజెండా ఎదిస్తోందన్నారు. అమెరికా రూ.37 లక్షల కోట డాలర అప్పులో కూరుకుపోయిందని, ఈ అప్పుల నుండి బయటపడేందుకు ప్రపంచ దేశాల మీద సుంకాలు విధిస్తోందన్నారు. దాంతో అన్ని దేశాలు వణికి పోతున్నాయన్నారు. అమెరికాను ఎదిరించే స్థితిలో లేవన్నారు. చైనా మాత్రమే అమెరికాను ఎదిరించి నిలబడుతుందని తెలిపారు. అమెరికా తమ దేశంపై సుఖాలు విధిస్తే అందుకు రెట్టింపుగా సుంకాలు అమెరికాపై విధిస్తామని చైనా ప్రభుత్వం హెచ్చరించిందని గుర్తు చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం బీసీ రిజర్వేషనకు అడ్డుపడుతుందన్నారు. 42శాతం రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వ అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిస్తే గవర్నర్ సంతకం చేయకుండా, కేంద్రం ఆమోదం తెలపకుండా బీసీ సమాజాన్ని మోసం చేస్తుందన్నారు. రిజర్వేషన్లకు అడుకోవడంలో అసలు దోషీ బీజేపీ మాత్రమేనని విమర్శించారు. కేంద్రంలో బీసీ జనగణన చేయాలని అన్ని రాజకీయ పక్షాలు ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేసినా, మో ప్రభుత్వం ఎందుకు జనగణన చేయడం లేదని ప్రశ్నించారు. బీసీ రిజర్వేష, సాధించుకునేందుకు అన్ని రాజకీయ పక్షాలు ఢిల్లీలో కూర్చొని తేల్చుకునేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ దేశాన్ని మోడీ ప్రభుత్వం ముక్కలు చేయాలని చూస్తుందని విమర్శించారు. భారత రాజాంగాన్ని లేకుండా చేయాలని చూస్తున్న మోడీ ప్రభుత్వాన్ని అడుగడుగునా అడ్డుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఫోర్ సిటీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేద రైతుల నుంచి భూములు లాకుంటుందన్నారు. మరోవైపు త్రిబుల్ఆర్ పేరుతో రైతుల నుంచి భూములు లాకుంటుందన్నారు. పాలక పక్షాలు ఏవైనా బలి చేసేది రైతులను మాత్రమేనని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను తుంగలో తొక్కి పాలక పక్షాలు వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే ఫార్మాసిటీని రద్దు చేస్తామని చెప్పి కాంగ్రెస్ నేడు అదే ఫార్మాసిటీని కొనసాగించడం ఏమిటని ప్రశ్నించారు. మరోవైపు ఫ్యూచర్ సిటీ పేరుతో మరిన్ని భూములను కాంగ్రెస్ ప్రభుత్వం సేకరిస్తుందన్నారు. ఈ విధానం సరైనది కాదని తెలిపారు. ఈ తరుణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అందుకు పాషా, నరహరి నిర్మించిన ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయేందుకు కక్కన బదులు కావాలని అప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామతెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాడిగళ భాస్కర్, డి.రాంచందర్, బి.సామెల్, జగదీష్, కందుకూరి జగన్, ఏర్పాల నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు అలంపల్లి నర్సింహ, రావుల జంగయ్య, సీహెచ్.బుగ్గరాములు, సీహెచ్ జంగయ్య, డి.కిషన్, కె.శ్రీనివాస్ రెడ్డి, గోరెంకల నర్సింహ, పి.జగన్, పి.అంజయ్య, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ, బుట్టి బాలరాజ్, రమేష్, శేఖర్, రుద్ర కుమార్, నర్సిరెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కరత్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, గణేష్, శారద, ప్రభాకర్, యాదగిరి, మహేష్, విజయ్, మహేందర్, ఎస్ఎఫ్ఐ నాయకులు తరంగ్, వంశీ, శ్రీకాంత్, మండల విజయ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి





**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండలం కల్మలచెర్వు గ్రామంలో జరిగిన దుర్ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. గరిడేపల్లి ఎస్ఐ చలి కంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం, కల్మలచెర్వు గ్రామానికి చెందిన చల్లా తిరుపతయ్య (38) ఆదివారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో గ్రామ శివారులోని వీర్లబండ వద్ద కటింగ్ మిషన్తో బండరాళ్లు కొస్తుండగా ప్రమాదవశాత్తు మిషన్ ఒక్కసారిగా వెనక్కి తగిలి ఆయన కుడి కాలి తొడ భాగంలో తీవ్ర గాయం అయ్యింది. రక్తస్రావం ఎక్కువగా కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్టు తెలిపారు. మృతుడి తల్లి చల్లా చిట్టెమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# చనిపోయిన వ్యక్తిని రహస్యంగా ఒరిస్సాకు తరలించే ప్రయత్నం చేసిన శ్రీఇందు యాజమాన్యం

చనిపోయిన కార్మికునికి నష్ట పరిహారం ఇవ్వాలి.

సీఐటీయూ యూనియన్ మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఎల్లేశ డిమాండ్.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం శేరిగూడలో తేది 24 ఆగస్టు 2025 న శ్రీ ఇందు కళాశాలలో ఒరిస్సాకు చెందిన దివాకర్ బత్ర తండ్రి చందర్ బత్ర గ్రామం దమ్మన్న గూడ, ఒరిస్సా రాష్ట్ర నికి చెందినా దివాకర్ బత్ర, తన తమ్ముడు ఇద్దరు కలిసి రెండు నెలలుగా పని చేస్తున్నారు. దివాకర్ బత్ర కార్మికుడు సంట్రిన్ పని చేస్తుండగా బిల్డింగ్ నుండి పడి చనిపోయారు కార్మికుడు శ్రీ ఇందు కాలేజ్ యాజమాన్యం గుట్టు చప్పుడు కాకుండా పోస్ట్ మటం చేయకుంగా కార్మికునికి నష్ట పరిహారం ఇవ్వవలసి వస్తది అని ఒరిస్సాకు తరలించడం ప్రయత్నం చేయగా, ఇవార్త తెలిసిన ప్రజలు సమాచారం ఇవ్వగ మళ్ళీ ఇబ్రహీంపట్నం గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకొని రావడం జరిగింది. కాబట్టి వారి కుటుంబనికి 20 లక్షలు రూపాయలు శ్రీ ఇందు కాలేజ్ యాజమాన్యం నష్ట పరిహారం ఇవ్వాలని సీఐటీయూ యూనియన్ మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఎల్లేశ డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చనిపోయిన కార్మికున్ని గుట్టు చప్పుడు చేయకుండా పంపించిన యాజమాన్యంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి, ప్రభుత్వం అనుమతులు లేకుంగా బిల్డింగ్ కట్టుతున్న వాటిని ఆపాలని, శ్రీ ఇందు కళాశాల ముందు బ్రిడ్జ్ కాడి నుండి పెట్రోల్ బంకు వరకు రోడ్ సెంటర్ నుండి 20 పిట్ల రోడ్ శ్రీ ఇందు కాలేజ్ లోపల ఉన్నా రోడ్ వేడెల్పుచేసి, ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నాము అని తెలిపారు.

# ఏ భాయ్ జర దేక్ కే ఛలో..!

## జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ పీడ విరగడ చేద్దాం

## షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" పిలుపు





**అక్షర విజేత షాద్నగర్ :** జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ ముమ్మర ప్రచారం బూత్ నంబర్ 248, 249లో విస్తృత ప్రచారం నవీన్ యాదవ్ ను భారీమెజారేటి తో గెలిపించాలని కాంగ్రెస్ కరపత్రాల పంపిణీ ఏ భాయ్ జర దేక్ కే ఛలో.. ఎలక్షన్ మే కాంగ్రెస్ పార్టీకో జితావ్.. అక్కా.. నవీన్ యాదవ్ గెలుపు జూబ్లీహిల్స్ గెలుపు అభివృద్ధికి మలుపు అంటూ కరపత్రాలు పట్టుకొని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. యూసుఫ్ గూడ డివిజన్ లో కృష్ణానగర్ లో బూత్ నెంబర్ 248 249లో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శంకర్ ఆదివారం పాల్గొన్నారు. స్థానిక నాయకులతో పాటు షాద్ నగర్ నియోజకవర్గం చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే వెంట హాజరయ్యారు. ఈ సందర్భంగా యూసుఫ్ గూడా డివిజన్ కు ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తనదైన శైలిలో ముమ్మర ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ప్రచారంలో ప్రజలను తనదైన శైలిలో కలుసుకొని గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వారి అక్రమాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాల్సిందిగా అభ్యర్థిస్తున్నారు. ముఖ్యంగా నవీన్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మరింత సంక్షేమం అభివృద్ధి పెరుగుతుందని అనవసరంగా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి జరగదని ప్రజలు విజ్ఞతతో ఓటు వేయాలని కోరారు. తెలంగాణలో జరుగుతున్న ఈ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించి తద్వారా ప్రజలకు మంచి సందేశాన్ని అందించాలని బిఆర్ఎస్ పార్టీ పీడ విరగడ చేయాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో కెసిఆర్ కుటుంబ పాలనతో రాష్ట్రం సతమతమయిందని అదేవిధంగా ఓడినాక అసెంబ్లీ ముఖం చూడని కేసీఆర్ ను బలపరిస్తే మరోసారి నియోజకవర్గ అట్టడుగు స్థాయికి చేరుకుంటుందని ఫామ్హౌస్ పాలన వస్తుందని అన్నారు. గెలిచాక ప్రజలకు ముఖం చూపించలేని కేసీఆర్ తన అభ్యర్థిని గెలిపించి అభివృద్ధికి ఎలా సహకరిస్తారని ఫామ్హౌస్ వ్యవహారాల తప్ప మరో రాజకీయం ఉండదని అభివృద్ధి ఉండదని విమర్శించారు. ఇప్పటికే అధికారం కోసం పార్టీ పట్టు కోసం కేసీఆర్ కుమారుడు కేటీఆర్ అదేవిధంగా చెల్లెలు కవిత పోట్లాడుతుంటే మరోవైపు హరీష్ రావు, సంతోష్ రావులు కూడా అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని కుటుంబ పార్టీని గద్దెనెక్కిస్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఏమవుతుందని రాష్ట్రంలో ప్రజలు బాగా ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఇప్పుడు కూడా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పత్రం కడితే ఈ ప్రాంతం మొత్తం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే శంకర్ ప్రచారం చేశారు. ఆటో డ్రైవర్లు ఇతర ప్రజలు అందరినీ కలిసిన ఎమ్మెల్యే శంకర్ "ఏ భాయ్ జర దేక్ కే ఛలో.. ఓట్ కాంగ్రెస్ కో దాలో" అంటూ తనదైన శైలిలో ప్రజలను ప్రచారంలో పలకరించారు..

## పూజలు చేస్తానని..పాడు చేశాడు....

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** ఆదిలాబాద్ మంత్రాల నేపంతో మైనర్ బాలిక పై లైంగిక దాడికి పాల్పడిన నకిలీ బాబాను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు తాజాగా ఆయన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు ఆదిలాబాద్ పట్టణానికి చెందిన మైనర్ బాలిక తరచూ అనారోగ్యానికి గురవ్వడంతో తన స్నేహితురాలు తండ్రి అయిన గాదిగూడకు చెందిన నిందితుడు షేక్ కలీం మంత్రాలు తంత్రాలు తాయిత్తులతో నయం చేస్తానని నమ్మబలికాడు బాధితురాలితో సహా వారి కుటుంబీకులను ఈనెల 9న నిర్మల్ జిల్లా సోన్ నది సమీపంలో పలు పూజా కార్యక్రమాలు చేయించారు తిరిగి 11న బాధితురాలి స్వగృహానికి తీసుకువచ్చారు అదే రోజు రాత్రి నిందితుడు బాధితురాలి ఇంట్లో బస చేసి పూర్తిగా నయం కావాలంటే ఈరోజు రాత్రి ఒంటరిగా బాధితురాలితో పలు పూజా కార్యక్రమాలు చేయాలని నమ్మబలికి కుటుంబీకులను వేరే గదిలో ఉంచి రాత్రి సమయంలో బాధితురాలి పై లైంగికంగా వేధింపులకు పాల్పడ్డాడు ఈ విషయం కుటుంబీకులకు చెబితే వారిని చంపేస్తానని బెదిరించాడు మరుసటి రోజు ఉదయం బాధితురాలు తల్లిదండ్రులకు చెప్పడంతో కుటుంబీకులు వెంటనే ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. నిందితుడి పై ఫోక్సో కేసు నమోదవడంతో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు సీఐ సునీల్ కుమార్ వెల్లడించారు మంత్రాలను తంత్రాలు అనే బాబాలను అస్సలు నమ్మవద్దని సూచించారు ఎలాంటి వైద్య సమస్యలు ఉన్న నిర్భయంగా గుర్తింపు పొందిన ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను సంప్రదించాలని సూచించారు

## ఘనంగా గణపతి ప్రతిష్ఠ



**అక్షర విజేత,రాయికల్ :** రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో వినాయక ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వినాయక విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం, హెూమం, ప్రతిష్టప్రత్యేక పూజా, శాస్త్రోక్తం గా వేదమంత్రోచ్చారణలతో భక్తి,శ్రద్ధలతో ప్రతిష్ఠ వైభవంగ అర్చకులు చెరుకు మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలోమహిళలు మంగళ హారతులతో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి ఫలం పుష్పం సమర్పించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు కాయితీ మురళి, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, మాజీ ఉపసర్పంచ్ అన్నవేణి వేణు బొడ్డుపల్లి విజయ్, పొడకంటి హరీష్,మామిడాల నాగరాజు,కొమ్మ దిలీప్, గంగరాజాం,గోపి,అరవింద్, శంకర్, స్రవంతి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## శోకసముద్రంలో శివాయిపల్లీ గ్రామం బస్ ప్రమాదంలో మృతిచెందిన సంద్యారాణి,చందన గౌడ్ మృతదేహాలు స్వస్థలానికి చేరిన వేళ విషాదం



**అక్షర విజేత మెదక్ :** మెదక్ జిల్లా శివాయంపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి విషాద ఛాయలు అలుముకున్నాయి. శుక్రవారం నాడు కర్నూలు బస్ ప్రమాదంలో దుర్మరణం పొందిన శ్రీమతి సంద్యారాణి చందన గౌడ్ ల మృతదేహాలు రాత్రికి వారి స్వస్థలానికి చేరుకున్నాయి. కుటుంబ సభ్యులు,బంధువులు, గ్రామ ప్రజలు మృతదేహాలను చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. దీనితో గ్రామమంతా క్షణాల్లో నిశ్శబ్దంగా మారిపోయింది. శివాయపల్లి గ్రామానికి చెందిన చందన గౌడ్ గా సంద్యారాణి గౌడ్ గారు కర్నూలు జిల్లా పరిధిలో ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదంలో ఇరువురు అక్కడికక్కడే బస్సులో కాలిన మంటలో చిక్కుకొని మృతిచెందారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే వారి స్నేహితులు, బంధువులు,గ్రామ ప్రజలు షాక్‌కు గురయ్యారు. వారి మరణం గ్రామానికి పెద్ద నష్టమని స్థానికులు కన్నీటి పర్యంతమయ్యారు. శివాయంపల్లిలోని ప్రతి ఇంట్లో ఆవేదన కనిపిస్తోంది. ఆత్మీయతతో,మానవత్వంతో నిండిన ఈకుటుంబం ఆకస్మికంగా దురదృష్టవశాత్తు ఇంతటి విషాదం చోటుచేసుకోవడంతో అందరినీ కలిచివేసింది. వారి అంత్యక్రియలు రేపు సోమవారం ఉదయం 10 గంటలకు శివాయంపల్లిలో జరగనున్నాయని కుటుంబ సభ్యులు పాపన్నపేట మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్ తెలిపారు. శివాయంపల్లి గ్రామమంతా ప్రస్తుతం కన్నీటి వాతావరణం నెలకొంది. ప్రజలు వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నారు. తొందరగా మనల్ని విడిచి పోవడం అనుకోలేనిది"అంటూ ప్రతి ఒక్కరి మనసు దుఃఖంతో నిండిపోయింది.

## హైదరాబాద్ ఐటీ ఉద్యోగుల భారీగా బిఆర్ఎస్‌లో చేరిక







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** హైదరాబాద్ నగరంలోని శ్రీనగర్ కాలనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఐటీ రంగానికి చెందిన ఉద్యోగులు అర్చన, శివా ప్రకాష్, వంశీ, కార్తీక్, వెంకటేష్, వర్మ, వైష్ణవి, రోహిత్, పవన్, వివేక్, సాయి గౌడ్, మోహన్, సందీప్, అజయ్, సంతోష్, వెంకటరమణ, కార్తీక్ బండి, గౌడ్, దిలీప్, సూర్య, మైత్రేష్ తదితరులు భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఐటీ ఉద్యోగులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌ను సేఫ్ సిటీగా అభివృద్ధి చేయడం, ఆధునిక ఐటీ పాలసీల రూపకల్పనతో అనేక జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు నగరానికి రావడం వంటి అంశాలను గుర్తు చేశారు. ప్రస్తుతం విద్యుత్ కోతలు, లా అండ్ ఆర్డర్ లోపం, షీ టీమ్ వ్యవస్థ బలహీనత వంటి సమస్యల వల్ల నగర ఐటీ రంగం ఇబ్బందులు పడుతోందని పేర్కొన్నారు. మళ్లీ హైదరాబాద్ ఐటీ హబ్‌గా నిలవాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి రావడం అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వారిని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కొత్తగా పార్టీలో చేరిన ఐటీ ఉద్యోగులకు బిఆర్ఎస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జేఎసి వెంకన్న, మురుగేష్, మేకల రాము యాదవ్, హేమంత్ పటేల్, అప్పు ఖాన్, నారాయణ, బాబు రావు, వెంకటేష్, అనిత, మురళి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ కృషి

### టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉందని, ఈ అభివృద్ధిని కొనసాగించాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఆదివారం మధురానగర్ డివిజన్‌లో జరిగిన సమావేశానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటుంది, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే మా లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పార్టీ కార్యకర్తలు, నాయకులంతా ఏకతాటిపై పని చేసి విజయాన్ని సాధించాలంటూ పిలుపునిచ్చారు.

## చెస్ పోటీలకు ఎంపికైన మునగాల వాసి



**అక్షర విజేత మునగాల:-** మునగాల: జిల్లా స్థాయిలో చదరంగం క్రీడాకారుల ఎంపిక పోటీలు, ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపికకు మునగాల మండల కేంద్రానికి చెందిన, తేజ విద్యాలయ కొమరబండ విద్యార్థి పోటీల్లో పాల్గొని ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి పోటీలకు అండర్ 17 బాలుర విభాగంలో శ్రీ హర్ష (8వ తరగతి) ఎంపికయ్యాడు. ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో జరిగే పోటీలలలో పాల్గొనే అవకాశం లభించింది. శ్రీ హర్షని ప్రిన్సిపాల్ రమాదేవి, చెస్ మాస్టర్ నర్సింహరావు , చెస్ కోచ్ అనిల్ కుమార్ ఉపాధ్యాయులు, మునగాల గ్రామ పెద్దలు, నల్లపాటి శ్రీనివాస్ అభినందించారు.

## అన్నారం చర్చి వద్ద గృహ వెలుగు పండుగ ఘనంగా 13వ వార్షికోత్సవం సందడి







**అక్షర విజేత మెదక్ :** మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని అన్నారం గ్రామంలో గల చర్చ్ వద్ద ఆదివారం రాత్రి ఘనంగా గృహ వెలుగు పండుగ నిర్వహించబడింది. చర్చ్ నిర్మాణం పూర్తిట్కి 13 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ఈ వేడుకను ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా గ్రామస్తులు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. చర్చ్ పరిసరాలన్నీ దీపాలతో, పూలతో అలంకరించబడి, ఒక భక్తి భావనతో నిండిపోయాయి. రాత్రి వేళలో నిర్వహించిన దీపోత్సవ ప్రదర్శనలో మహిళలు, బాలికలు తమ చేతుల్లో దీపాలు పట్టుకుని గీతాలు పాడుతూ దేవుని స్తుతించారు. చర్చ్ ముందు గుమిగూడిన భక్తులు క్రీస్తు సిలువను భక్తి భావంతో ప్రదక్షిణ చేశారు. చిన్నారులు నుంచి వృద్ధుల వరకు అందరూ ఒకే తాటిపై పాల్గొని, ప్రేమ, శాంతి, సోదరభావం అనే క్రైస్తవ స్ఫూర్తిని ప్రతిబింబించారు. వేడుకను ప్రారంభించిన చర్చ్ పాస్టర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దేవుని ఆశీస్సులు అందరికీ చేకూరాలని, ఈ చర్చ్ భవిష్యత్తులో మరింత సేవా కార్యక్రమాలకు కేంద్రబిందువుగా మారాలని ఆకాంక్షించారు. ఆయన ప్రసంగిస్తూ "ఈ గృహ వెలుగు పండుగ మనలోని చీకట్లను తొలగించి ప్రేమ, క్షమ, శాంతి అనే విలువలను మన హృదయాలలో వెలిగించాలి" అని తెలిపారు. చర్చ్ కమిటీ సభ్యులు నల్లలో ఏవన్ , బేగరి కుమార్. సాకి దేవరాజ్ , మల్లేశం గణపురం ఈ వేడుకకు గ్రామ ప్రజల సహకారం విశేషమని పేర్కొన్నారు. గ్రామంలోని యువత, మహిళా సంఘాలు, పిల్లలు అందరూ తమ వంతు సేవలను అందించారు. పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించిన చర్చ్ ఆవరణ పండుగ వాతావరణాన్ని మరింత అందంగా మార్చింది. భక్తులు విశేషంగా పాల్గొన్న ఈ వేడుకలో సుమారు వెయ్యి మందికి పైగా హాజరయ్యారు. కొందరు గ్రామస్తులు దీపాలు వెలిగించి దేవుని ఆశీర్వాదం కోరగా, మరికొందరు పాడి వాయిద్యాలతో స్తోత్రగీతాలు ఆలపించారు. సాయంత్రం ప్రార్థనలతో మొదలైన ఈ కార్యక్రమం రాత్రివేళ పెద్ద ప్రాసెషన్ తో సాగింది. ఆ ప్రాసెషన్ లో స్త్రీ పురుషులు ఒకే బాటలో సాగి, చర్చ్ చుట్టూ భక్తి మయ వాతావరణాన్ని సృష్టించారు. చర్చ్ పక్కనే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో చిన్నారుల నృత్యాలు, క్రైస్తవ భజనలు, కవితా వచనాలు ప్రదర్శించబడ్డాయి. ప్రతి కార్యక్రమం చివర "దేవునికి మహిమ, ప్రజలకు శాంతి" అనే నినాదంతో ముగిసింది. గ్రామ పెద్దలు, చర్చ్ సభ్యులు గత పదమూడు సంవత్సరాల చర్చ్ అభివృద్ధి ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్నారం గ్రామానికి చెందిన క్రైస్తవ సోదరులు మాత్రమే కాకుండా పరిసర గ్రామాల భక్తులు కూడా పెద్ద సంఖ్యలో విచ్చేశారు. అందరూ కలసి ప్రార్థనలు చేసుకున్నారు. చివరగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసి, పండుగను సుభాషీర్వాద వాతావరణంలో ముగించారు. 13వ వార్షికోత్సవం సందర్భంగా చర్చ్ నిర్వాహకులు ప్రకటించినట్లు, రాబోయే సంవత్సరంలో చర్చ్ భవన విస్తరణ, బలహీన వర్గాల పిల్లలకు విద్యా సహాయం వంటి సేవా కార్యక్రమాలను చేపట్టనున్నారు. గ్రామం మొత్తం ఆ రాత్రి ప్రకాశవంతంగా మారి, చుట్టుపక్కల నుంచీ వచ్చిన భక్తులు "గృహ వెలుగు పండుగ"ను మరపురాని అనుభూతిగా మలిచారు.

## పట్టు వస్త్రాలు ,మేకపోతును అందించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**తుర్కపల్లి, (అక్షర విజేత ) :** తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామానికి చెందిన మార్క సంధ్య వెంకటేష్ ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని...అయన ఇచ్చిన మాట ప్రకారం లబ్ధిదారులకు పట్టు వస్త్రాలు ,మేకపోతును అందజేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ.... గత పాలకులు పేదల గురుంచి ఏ మాత్రం పట్టించుకోకుండా డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని... ఏ ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వకుండా పేద ప్రజలని మోసం చేసి పది సంవత్సరాలు పబ్బం గడిపారు అని... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనా వచ్చాక ఇచ్చిన మాటకి కట్టుబడి ప్రతి పోదోడికి న్యాయం చెయ్యాలని ఇల్లు లేని వారికి ఇందిరామ్మా ఇల్లు ఇస్తునమాని అన్నారు. అనంతరం లబ్దిదారులు మాట్లాడుతూ... ప్రజా పాలనలో మా కుటుంబానికి ఇల్లు రావటం చాలా సంతోషం గా ఉందని.. అలాగే మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఆలేరు ఎమ్మెల్యే అయిలన్న కి వారి కుటుంబం నుండి ధన్యవాదములు తెలుపుతున్నామాని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు, దత్తయిపల్లి పెద్దలు, పురాప్రముఖులు, యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రానున్న స్థానిక ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి

### వొడితల ప్రణవ్ బాబు



**అక్షర విజేత, కమలాపూర్ :** కమలాపూర్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబును మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా కమలాపూర్ యూత్ కాంగ్రెస్ నాయకులను ఉద్దేశిస్తూ రానున్న స్థానిక ఎలక్షన్ల కోసం ప్రజా పాలన కార్యక్రమాలను మరియు ఆరు గ్యారంటీలను ఏ విధంగా అయితే ప్రభుత్వం అమలు చేస్తుందో వాటి పనితీరును మండలంలో విస్తృత స్థాయిలో ప్రచారం చేసి రానున్న స్థానిక సంస్థల్లో అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ ధర్మల శ్రీకాంత్ ,అసెంబ్లీ కార్యదర్శి ఆడెపు శ్రీకాంత్, మండల వైస్ ప్రెసిడెంట్ ఎంబడి తేజ వర్మ, మండల ప్రధాన కార్యదర్శి గాలిబ్ నవీన్, కార్యదర్శి మొగిలిచర్ల శ్రీనివాస్, పాల్గొన్నారు..

# బీజేపీ గెలుపు

# జూబ్లీహిల్స్ అభివృద్ధికి మలుపు

### గడప గడపకు బీజేపీ ప్రచారం

### రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, బిజెపి ఎమ్మెల్సీ మల్కా కొమురయ్యతో కలిసి పాల్గొన్న బీజేపీ సీనియర్ నాయకులు గౌండ్ల కృష్ణ గౌడ్





**అక్షర విజేత, చేవెళ్ల :** పాల్గొన్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ తో బీజేపీ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య తో కలిసి బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి మద్దతుగా గడప గడపకు బీజేపీ ప్రచార కారిక్రమంలో పాల్గొన్నరు ఈ సందర్భంగా గౌండ్ల కృష్ణ గౌడ్ మాట్లాడుతూ బీజేపీ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధికి మలుపు అంటూ కరపత్రాలు పట్టుకొని ఎన్నికల ప్రచారంలో స్థానిక నాయకులతో కలిసి ప్రచారంలో ప్రజలను తనదైన శైలిలో కలుసుకొని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వారి అక్రమాలను ప్రజలకు వివరిస్తూ బీజేపీ పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి ఓటు వేయాల్సిందిగా అభ్యర్థిస్తున్నామన్నారు. బీజేపీ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మరింత సంక్షేమం అభివృద్ధి పెరుగుతుందని అనవసరంగా కాంగ్రెస్ బీఆర్ఎస్, పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి జరగదని ప్రజలు విజ్ఞతతో బీజేపీ కి ఓటు వేయాలని కోరారు. ఈ కారిక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కరికె శ్రీనివాస్, కరికె రవీందర్, బోడపోతుల శ్రీనివాస్ గౌడ్, సామ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో విగ్రహాలు పెట్టి పూజించడం సరైన విధానం కాదని అంటున్నారు.అది నిజమేనా?



ఎవరికి వారు.. తామే అన్నీ తెలిసిన వాళ్లమని అనుకుంటారు. తోచింది ఏదో చెబుతుంటారు. అవన్నీ నిజాలు అని మనం ఎందుకు అనుకోవాలి. భగవంతుడు అంతటా ఉన్నాడు. కానీ, వ్యక్తమయ్యే 'రూపం' ఉన్నప్పుడే మనం ఆ విగ్రహాన్ని చూస్తూ మన మనసు నిలుపుకొనే ప్రయత్నం చేస్తాం. పూజ, సంకీర్తన, అర్చన.. ఇత్యాదులన్నీ మన చిత్తాన్ని శుద్ధి చేసుకోవడానికే. తద్వారా ఆ వ్యక్తి, సానుకూల భావనతో జీవించగలుగుతాడు. ఆవాహన అనే ఒక ప్రక్రియ ఉంది. అది అత్యంత విజ్ఞానపూరితంగా ఉంటుంది. అంతటా ఉన్న శక్తిని విగ్రహంలోకి తీసుకొని రావడం. దానికి మన భావబలం, మంత్రబలం తోడుకావాలి. అప్పుడు శక్తి.. విగ్రహాలలో ఉత్పన్నం అవుతుంది. ఇంట్లో కానీ, ఆలయాలలో కానీ విగ్రహాలకు శక్తి ఉంటుంది. అది మన భావబలంతోనే సమకూరుతుంది. ఆలయాలలో ఒక విధానం (ప్రాసెస్)తో విగ్రహ ప్రతిష్ఠాపన చేస్తారు. వాటిని ఊరికే కొట్టి పారేయకూడదు. చాలా లోతైన విజ్ఞాన విధానం అది. పాజిటివ్ ఎనర్జీని మనం విగ్రహం ద్వారా పొందుతాం. అంతెందుకు.. తులసి మొక్క చుట్టూ ఒక పాజిటివ్ ఎనర్జీ ఉంటుంది. అందుకే, ఇళ్లల్లో అంతగా నిలిచిపోయింది. మీరు అడిగిన విషయం ఎంతో విపులంగా చెప్పాల్సింది. కాబట్టి, దానిపట్ల మీకు వక్రదృష్టి వద్దు. మన పూర్వీకులు మనం చెడిపోవాలని ఆ పద్ధతులు పెట్టలేదు. చైతన్యవంతం కావాలని చెప్పారు. అవి పాటించడం వల్ల బాగుపడేది మనమే! కిందిభాగం మొత్తం ఓపెన్ పెట్టుకొని, ఫస్ట్ ఫ్లోర్‌లో ఇల్లు కట్టుకోవడం వల్ల దోషంలేదు. అయితే.. పైన ఉండే ఇంటిలోకి స్లాబు బయటినుంచి వాయవ్యంలో లేదా ఆగ్నేయంలో మెట్లు పెట్టుకొని వెళ్లాల్సి ఉంటుంది. స్టిల్ట్ భాగం.. అదే కింది భాగంలో నైరుతిలో ఒక ఆఫీస్‌ను అవసరమైనంత స్థలం తీసుకొని కట్టుకోవచ్చు. ఆ ఆఫీస్ స్థలం పోను మిగతా భాగం పార్కింగ్ పెట్టుకోవచ్చు. అయితే.. ఆఫీస్ నుంచే మెట్లు పెట్టుకొని ఫస్ట్ ఫ్లోర్‌లోకి వెళ్లకూడదు. తద్వారా ఇంటి పైభాగం నుంచి కిందికి నైరుతి నుంచి నడక వచ్చి.. పెద్దదోషం అవుతుంది. కింద ఆఫీస్, పైన ఇల్లు సపరేటుగా ఉండటం మంచి విధానం. అప్పుడు ఇంటికి ప్రైవసీతోపాటుగా వాస్తుదోషం కూడా లేకుండా ఉంటుంది. అన్నీ సరిగ్గా ఆలోచించి ఇల్లు కట్టుకోండి. ఈలోకంలో ఎవరు ఎంత పెద్ద ఇల్లు కడతారో.. ఎవరు ఏ చిన్న ఇంట్లో సర్దుకొని జీవిస్తారో చెప్పడం కష్టం. ఎవరి అవసరాలు వారివి. ఎవరి ఆర్థిక స్థితులు వారివి. శాస్త్రం.. అందరూ ఇంతే వైశాల్యంలో ఇండ్లు కట్టాలి అని చెప్పలేదు. అలా అయితే.. రాజుల గృహాలు, సత్రాలు, మఠాలు, మందిరాలు అంత విభిన్న వైశాల్యంలో ఎందుకు ఉంటాయి? కాంపౌండు లోపలి ఖాళీ స్థలం.. ఎదురుగా కట్టిన ఇంటికి పడమర తగిలినా.. నైరుతిలో తగిలినా.. అది పోటుకాదు %-% చూపుకాదు. ఎలాంటి దోషంకాదు. కొందరు అతిగా ఆలోచించి, వాటిని పక్కింటి సందిపోటు అంటారు. అవి వీధులు కావు. వాటిని ఓపెన్ ప్లేస్, ఇంటి చుట్టూ వదిలిన ఆవరణగా భావించాలి. 'మీ పక్కింటి ఆయన లావుగా ఉన్నాడు. నువ్వెందుకు సన్నగా ఉన్నావు?' అన్నట్లు ఉంటుంది ఈ మాట. ఒక స్థలంలో మూడు ఇండ్లు కట్టుకొని.. అదే స్థలం వెనక ఆ మూడు ఇండ్ల స్థలంలో ఒక్కటే ఇల్లు కడితే.. ఎదుటి ఇండ్ల మధ్య ఖాళీ స్థలం వీళ్లకు దోషం అని కొందరు అనుకోవడం తప్పు. ఎవరు ఏ స్థాయిలో ఇండ్లు కట్టుకున్నా.. శాస్త్ర ప్రకారం కట్టుకుంటే చాలు. నిర్మాణం ఏదైనా.. నిర్లక్ష్యం పనికిరాదు. చిన్న గొర్రెల షెడ్డు అయినా.. బాతుల పాక అయినా.. వాటి ప్రాధాన్యతలు వాటికి ఆపాదిస్తూ కడతాం. అలాంటిది.. 'వృద్ధాశ్రమాలు' అనగానే, తక్కువ భావన ఎందుకు? అసలు వాళ్ల గురించే ఎక్కువ ఆలోచించాలి. బాధాకరమైన విషయం ఏమిటంటే.. సంతానం యోగ్యమైనదైనా, ఇంకా ఇంకా అనాథ ఆశ్రమాలు, పెద్దల ఆవాసాలు పెరుగుతుండటం. పెద్దవాళ్లు తక్కువసేపు నిద్రిస్తారు. ఎక్కువసేపు కూర్చుని ఉంటారు. మంచాల మీద ఒరిగినా.. వాళ్లు సరిగ్గా నిద్రపోరు. కాబట్టి, చెట్లు, పచ్చదనం, పూలు %-% పండ్లుకాసే చెట్ల మధ్య, విశాలమైన కోర్టు యార్డుతో.. చుట్టూ గదులు ఉండి, వాటిని అనుసరిస్తూ పొడవైన, విశాలమైన వరండా ఉండి.. జారని, వర్షం పడని ఫ్లోరింగ్, పిరమిడ్ పైకప్పులతో.. గాలి %-% వెలుతురు ధారాళంగా వచ్చేలా నిర్మాణం చేయాలి. ఖాళీ భాగం ఎక్కువగా ఉండేలా.. వాళ్లు అన్నీ మరిచి ఆనందంగా గడిపేలా ఆ ప్రదేశాన్ని దిశలకు కుదిరించాలి. అంటే.. ఆరోగ్యప్రధానంగా నిర్మాణం చేపట్టాలి. మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా



# సైలెంట్ ఆరిటెక్ట్ ఆఫ్ మాడ్రన్ ఇండియా





దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు నివాళు లర్పిస్తున్నాం. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి మా పార్టీ తరఫున మద్దతు ప్రకటిస్తున్నాం. మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలన్న ప్రతిపాదనకు సంపూర్ణంగా మద్దతు తెలుపుతున్నాం. భారతరత్న పురస్కారానికి మనోహ్మన్‌సింగ్ అర్హులని భావిస్తున్నాం. ప్రభుత్వ ప్రకటనతో ఏకీభవిస్తున్నాం. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ గొప్పదనాన్ని, సామర్థ్యాన్ని, తెలివితేటలను మొదటిసారిగా గుర్తించింది మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అనేది నిర్వివాదాంశం. పీవీ దేశ ప్రధానిగా ఎన్నికైన తర్వాత ల్యాట్రల్ ఎంట్రీ (రాజకీయాలతో సంబంధం లేనివారిని రాజకీయాల్లోకి తీసుకురావడం) ద్వారా రాజకీయాలతో సంబంధం లేని, ఆర్‌బీఐ గవర్నర్‌గా పనిచేసిన మంచి ఆర్థికవేత్తగా గుర్తించి మన్మోహన్‌ను ఆర్థికశాఖ మంత్రిగా నియమించారు. మన్మోహన్‌సింగ్ 1991లో బడ్జెట్ ప్రవేశపెడుతూ.. 'ప్రపంచం మొత్తం వినాల్సిన సమయం వచ్చింది-నా దేశం మేలొని ఉన్నది' అంటూ గొప్పగా మాట్లాడారు. ఆ మాటలు.. ఆయన సిద్ధాంతం, నాటి పీవీ నరసింహారావు నాయకత్వం నేడు దేశంలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చింది. 15 రోజులు మాత్రమే ఫారెక్స్ నిల్వలున్న ఆనాటి రోజు నుంచి ప్రపంచమంతా ఆశ్చర్యపడే స్థాయికి దేశాన్ని పరుగెత్తించిన ఆర్థిక సంసరణల శీలి డాక్టర్ మన్మోహన్‌సింగ్. అనవసరపు డాంభికాలు, ఆర్భాటాలు, హడావుడి లేకుండా 'సింపుల్ లివింగ్.. హై థింకింగ్' అనే మాటకు పర్యాయపదంగా మన్మోహన్‌సింగ్‌ను మనం చెప్పుకోవచ్చు. విశ్వాసం అనేది నేటి రాజకీయాల్లో చాలా అరుదైన పదం. తనకు అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం సేవలందించిన మహానుభావుడు మనోహ్మన్‌సింగ్. ఆర్థికమంత్రిగా, తర్వాత ప్రధానిగా పదేండ్లు పనిచేసి, ఆ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత కూడా పార్టీ కోసం పనిచేసిన, అవసరమైతే పూర్తి స్థాయిలో ప్రజాస్వామిక నిరసనల్లో పాల్గొన్న అభ్యుదయవాది, నిరాడంబర మనిషి మన్మోహన్ సింగ్. ఆయన ప్రధానిగా ఉన్న కాలంలోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. ఏడాదిన్నరపాటు వారి క్యాబినెట్‌లో కేంద్రమంత్రిగా పనిచేశారు. నాటి కాంగ్రెస్ పార్టీ తో పొత్తు పెట్టుకుని గెలుపొందిన తర్వాత భాగస్వామ్య పక్షాలను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. కేసీఆర్‌కు షిప్పింగ్ మంత్రి పదవి ఇస్తే.. డీఎంకేతో చికుముడి ఏర్పడింది. యూపీఏలో ప్రధాన భాగస్వామ్య పక్షం డీఎంకే అభ్యంతరం లేవనెత్తింది. తమకు హామీనిచ్చి వారికి ఎలా ఇస్తారని అభ్యంతరం వ్యక్తం చేస్తే కేసీఆర్ క్షణం కూడా సంకోచించకుండా మన్మోహన్ సింగ్ వద్దకు వెళ్లి 'నేను వచ్చింది పదవుల కోసమో, పోర్ట్‌ఫోలియోల కోసమో కాదు, నేను వచ్చింది తెలంగాణ కోసం' అని చెప్పి కేసీఆర్.. ఆ మంత్రిత్వ శాఖను డీఎంకేకు ఇచ్చారు. ఈ సందర్భంగా 'ఏ నిబద్ధతతో వచ్చారో, అది ఫలించాలని కోరుకుంటున్నాన'ని మన్మోహన్ కేసీఆర్‌తో అన్నారు. 'మీరు తీసుకున్న నిర్ణయంతో గుర్తింపు వస్తుంది, మీరు కర్మయోగిగా గుర్తించబడతారు' అని అన్నారు. ఒక గొప్ప ఆలోచనకు అరుదైన సంద ర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ దానిని ఆపలేదు. దీన్ని మన్మోహన్‌సింగ్ బలంగా నమ్మారు కాబట్టే తెలంగాణ ఉద్యమంలో ఉన్న నిబద్ధత, ఉద్యమానికి ఉన్న బలం, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తి.. అన్నీ ఆయనకు అర్థమయ్యాయి. కాబట్టే అనివార్య పరిస్థితుల్లో మన్మోహన్‌సింగ్ నాయకత్వంలో తెలంగాణ ఏర్పడింది. దాన్ని మేం మరిచిపోం. మన్మోహన్‌సింగ్ నిబద్ధతను గుర్తు చేసే సందర్భంలో సరిగ్గా ప్రధానిగా వారు ఎన్నికైన ఆరు నెలలకు.. క్యాబినెట్ సహచరుడిగా 2004, డిసెంబర్ 18 (సరిగ్గా 20 ఏండ్ల కిందట) ముఖ్యమైన డెలిగేషన్ తీసుకొస్తున్నారని, తమకు సమయం ఇవ్వాలని కేసీఆర్ కోరారు. బలహీన వర్గాలకు చెందిన ఆర్.కృష్ణయ్య, వకుళాభరణం కృష్ణమోహన్‌రావు వంటి నాయకులను తీసుకొస్తున్నా తమకు ఐదు నిమిషాలు సరిపోదని 30 నిమిషాలు కావాలని కోరారు. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న నాటి ప్రధాని వారికి 45 నిమిషాల సమయం ఇచ్చారు. ఓబీసీలకు అన్ని రాష్ట్రాల్లో మంత్రిత్వ శాఖలున్నాయి. కేంద్రంలో ఓబీసీలకు ఒక మంత్రిత్వ శాఖ ఉండాలని వారు చెప్పడంతో 45 నిమిషాల సమయం ఇచ్చిన మన్మోహన్‌సింగ్ గంటన్నరపాటు వారితో గడిపి సమస్యను పూర్తిస్థాయిలో అధ్యయనం చేశారు. చూస్తానంటూ హామీనిచ్చారు. ఇది ఆయన గొప్పతనానికి నిదర్శనం. ఎన్నో అడ్డంకులు, ఎన్నో అభ్యంతరాలున్నా మన్మోహన్‌సింగ్ ప్రజా ఉద్యమాలకు అండగా నిలబడ్డారు. ఎన్నడూ, ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా సంసరణల బాట నుంచి వెనకి తగ్గలేదు. ఆయన్ని మనం 'సైలెంట్ ఆరిటెక్ట్ ఆఫ్ మాడ్రన్ ఇండియా' అని పిలువవచ్చు. ఆయన మన్మోహన్ కాదు, మౌన మోహన్ సింగ్ అని, మౌన ముని అని పేర్లు పెట్టారు. అయితే, అవేవీ పట్టించుకోకుండా ఆయన తన పని తను చేసుకుంటూ పోయారు. విప్లవాత్మకమైన సంసరణలు తీసుకువచ్చారు. ఎంతో మంది అనేక రకాలుగా అవమానించే ప్రయత్నం చేసినా ఆయన పట్టించుకోకుండా ముందుకువెళ్లారు. అవమానిస్తే ఆకాశం స్థాయి తగ్గదు. ఎన్ని నిందలు వేసినా మహోన్నతులు వణకరు, బెణకరు. అలాంటి స్థితప్రజ్ఞతను మనం మన్మోహన్‌సింగ్‌లో చూశాం. మన్మోహన్ సింగ్ గురించి మాట్లాడుకునేటప్పుడు మన తెలుగు బిడ్డ.. తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు గురించి కూడా గుర్తుచేసుకోవాలి. మన్మోహన్‌ను రాజకీయాల్లోకి తీసుకువచ్చిందే పీవీ. కేసీఆర్ ఆదేశాల మేరకు నేను, మా పార్టీ రాజ్యసభ సభ్యుల బృందం ఢిల్లీకి వెళ్లి మన్మోహన్‌సింగ్‌కు ఘనంగా నివాళులర్పించాం. ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్నాం. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించాం. మా సానుభూతి వ్యక్తం చేశాం. ఢిల్లీలో మన్మోహన్‌సింగ్‌కు జరిగిన గౌరవప్రదమైన వీడోలు మన పీవీకి జరుగలేదనే బాధ కలిగింది. మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలని, విగ్రహం పెడతామని సీఎం ప్రకటించారు. మేం స్వాగతిస్తున్నాం. ఆయా కార్యక్రమాల్లో మేం కూడా పాల్గొంటాం. మనవాడైన పీవీ నరసింహారావుకు కూడా ఢిల్లీలో స్మారకం ఏర్పాటుచేయాలని తెలంగాణ శాసనసభ తీర్మానం చేయాలి. మన తెలుగు, తెలంగాణ బిడ్డకు సముచిత గౌరవం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలనే ప్రతిపాదన అసెంబ్లీ నుంచి పంపిస్తే బాగుంటుంది. ఢిల్లీలో ప్రధానులందరికీ స్మారకం ఉన్నది. పీవీకి మాత్రమే లేదు. అది మనకు అవమానం, తీరని లోటు. ఈ తీర్మానంతో పాటు దానిని కూడా జతపరిచి పంపించినట్టయితే మన గౌరవం కూడా పెరుగుతుంది. సీఎం ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాం. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాం.

# వారసత్వ రాజకీయ మీమాంస




వారసత్వ రాజకీయాలపై వాదోపవాదాలు అనేకం వింటుంటాము గాని, విషయాన్ని లోతులకు వెళ్లి అర్థం చేసుకునే చర్చలు కనిపించటం లేదు. వారసత్వ రాజకీయాలు భారతదేశంలోనే కాదు, అనేక ఆసియన్, ఆఫ్రికన్, లాటిన్ అమెరికన్, పాశ్చాత్య దేశాలలోనూ ఎందుకున్నాయన్నది మనం వేసుకోవలసిన మొదటి ప్రశ్న. వారసత్వ రాజకీయాలన్నవి ప్రపంచం ఆధునిక ప్రజాస్వామ్య దశలోకి ప్రవేశించటానికన్న ముందటి మధ్యయుగాల కాలంలో, ఇంకా చెప్పాలంటే అంతకన్న వెనుకటి ఆదిమ జాతి సమాజాలలోనే ఆవిర్భవించగా, ప్రజాస్వామ్య వ్యవస్థలలోనూ కొనసాగటానికి గల కారణాలేమిటన్నది రెండవ ప్రశ్న. అవి నిజంగా ప్రజాస్వామ్య విరుద్ధమా, లేక అంతిమంగా ఆ రాజకీయం ఏ దశలోనైనా సరే ప్రజలు ఆమోదించటం, లేదా తిరస్కరించటంపై ఆధారపడి సాగుతున్నదా అనేది మూడవ ప్రశ్న. ఇప్పుడు కొన్ని ఉదాహరణలు చూద్దాము. నెహ్రూ-గాంధీ వంశంలో మోతీలాల్, జవహర్‌లాల్, ఇందిర, రాజీవ్‌ల తర్వాత సోనియా, రాహుల్ గాంధీ రంగంలోకి వచ్చారు. వీరిలో మోతీలాల్ స్వాతంత్ర్యోద్యమ కాలంలో తన ప్రతిభ కారణంగా పార్టీ అధ్యక్షునిగా ఆమోదం పొందారు. తర్వా త నెహ్రూ, ఇందిరాగాంధీల గురించి తెలిసిందే. అయితే ఇందిర, రాజీవ్, సోనియాల దశ వచ్చేసరికి ఒడిదుడుకులు మొదలై, ప్రస్తుతం రాహుల్ కాలంలో పరిస్థితి ఎందువల్ల బాగా క్షీణించింది? సూటిగా చెప్పుకోవాలంటే వీరం దరిదీ వారసత్వ రాజకీయమే. అయితే ఆ వంశస్థులకు ప్రతిభా సామర్థ్యాలుండి, బాగా పాలించినపుడు ప్రజామోదం లభించింది. ఈ రెండూ లేనపుడు, ముఖ్యంగా పరిపాలన సరి గా లేనపుడు, ప్రజలు తిరస్కరిస్తూ వచ్చారు. అంతే తప్ప, వారిది ఒకానొక వంశమా కాదా అన్నది ప్రజల దృష్టిలో సమస్య కాలేదు. ఒక వంశస్థులు పాలించటానికి ప్రజాస్వామ్యం అనే సిద్ధాంతంతో మమేకత ఉందా లేక వైరుధ్యమా అన్నది వారి దృష్టిలో ఒక ప్రశ్న కాలే దు. ఇంతకూ వారసత్వమన్నది ప్రజాస్వా మ్యం అనుకునే ఆధునిక వ్యవస్థల్లో సరైనదేనా అంటే అవుననలేము. కాని, అసలు ఈ విధమైన రాజకీయాలు ఎందుకు కొనసాగుతున్నాయన్నది జాగ్రత్తగా అర్థం చేసుకోవలసిన మొ దటి విషయం కాగా, అందుకు ప్రత్యామ్నాయత అన్నది ఏ పరిస్థితులలో ఎప్పుడు ఆవిర్భవించి ప్రజామోదాన్ని ఏ విధంగా పొందుతుందన్నది రెండవ విషయం. ఇటువంటి సమగ్ర అవగాహనలు లేకుండా కేవలం వారసత్వ రాజకీయాలను షరామామూలుగా ఆక్షేపించటం వల్ల కలిగే ప్రయోజనం ఉండదు. ఇపుడు మరికొన్ని ఉదాహరణలను చెప్పుకుందాం. తమిళనాడులో కరుణానిధి, ఆయనకు వారసునిగా స్టాలిన్ రాగా, ఉదయనిధి ఇంకా పూర్తిస్థాయి పాలకుడు కాలేదు గాని, ఇంతవరకైతే పార్టీలో గాని, ప్రజలలో గాని వ్యతిరేకతలు కన్పించటం లేదు. అందుకు ఏకైక కారణం సమర్థతలు, మంచి పాలన. ఇదే పద్ధతిలో ఇంకా అనేక రాష్ట్రాలలో, పార్టీలలో పలు ఉదాహరణలు చెప్పవచ్చు. వారస త్వ రాజకీయాలను ఇంతగా విమర్శించే బీజేపీలో కూడా. ఆ పార్టీలో వారసత్వం ప్రధాని, పార్టీ అధ్యక్ష స్థాయులలో లేకపోవటానికి, దిగువస్థాయులలో ఉండటానికి కూడా కారణాలున్నాయి. ఆ మాటకు వస్తే కమ్యూనిస్టులలో ఏ స్థాయిలోనూ అనువంశిక రాజకీయాలు కన్పించవు. కనుక, కుటుంబ వారసత్వాలే ప్రజాస్వామికతకు ఏకైక గీటురాయి అయ్యే పక్షంలో మన దేశంలో కమ్యూనిస్టులకు మిం చి ప్రజాస్వామికులు లేరు. లాటిన్ అమెరికా, ఆఫ్రికాల వరకు వెళ్లకుండా ఆసియాలోనే మన పొరుగు దేశాలను గమనిస్తే పాకిస్థాన్, బంగ్లాదేశ్, మయన్మార్, శ్రీలంకలలో ఏమి జరుగుతూ వస్తున్నదో తెలిసిందే. వీటన్నింటా గల వంశాలను ప్రజలు పరిపాలనలు బాగున్నప్పుడు ఆమోదించి, లేనప్పుడు తిరస్కరించారు. సరికొత్తగా బంగ్లాలో షేక్ హసీనా, శ్రీలంకలో గతకాలపు వివిధ కుటుంబాలన్నింటిని అధికారం నుంచి పారదోలి, కొత్త శక్తులను అదే కారణంగా అధికారంలోకి తెచ్చారు ప్రజలు. ఈ విధమైన ఆమోదాలు, తిరస్కరణలూ ప్రపంచమంతటా ఉన్నాయి. ఆ మార్పుల గురించి వార్తలు మనకిక్కడ తెలియకపోవటం ఒక్కటైతే, మన పరిమిత వార్తా ప్రపంచమే సర్వస్వమని భావించి, ప్రపంచం వైపు దృష్టి సారించకపోవటం మరొకటి అవుతున్నది. నిజానికి ఇందుకు, ఆధునిక ప్రజాస్వామ్యానికి నిలయాలనుకునే పాశ్చాత్య దేశాలు సైతం పూర్తిగా మినహాయింపు కావు. అక్కడ ఇంగ్లండ్‌తో సహా కొన్ని దేశాలలో అసలు నామమాత్రంగానైనా రాచరికాలు ఎందుకున్నట్టు? బ్రిటిష్ వారు కామన్‌వెల్త్ పేరిట, తమ మాజీ వలస దేశాలపై తమ రాచరికం పట్ల విధేయతను రుద్దుతున్నది ఎందువల్ల? కొన్ని యురోపియన్ దేశాల చట్టసభలలో వారసత్వ సభ్యత్వాలు ఎందుకు కొనసాగుతున్నాయి? దీనినంతా అక్కడి ప్రజాస్వామిక వ్యవస్థలు, ప్రజలు ఆమోదించటం ఎందుకోసం? పరిస్థితులు ఇవి కాగా, ఈ వాస్తవాలను విస్మరిస్తూ కొందరు ఇతరులపై వారసత్వాలు, అప్రజాస్వామికతలు అంటూ గురివింద విమర్శలు చేయటంలోని నిజ ఉద్దేశాలు ఏమిటో గ్రహించలేని వారెవరైనా ఉంటారా? ఇందుకు సంబంధించి అర్థం చేసుకోవలసిన ముఖ్యమైన విషయాలు కొన్నున్నాయి. అధికార వారసత్వాలు, ఆ పద్ధతిలో వచ్చిన వారసులను వారి సమర్థతలను బట్టి ప్రజలు అంగీకరించటం లేదా అంగీకరించకపోవటమన్న సంప్రదాయం ఆదిమ తెగల నుంచే మొదలైంది. తదనంతర యుగాలలో కొనసాగి ఇప్పటికీ కన్పిస్తున్నది. ఇది మొదటి విషయం. బ్రిటిష్ వలసల పాలన ముగిసి ఇక స్వాతంత్ర్యం రానుండగా, కొత్త వ్యవస్థలో ఇక రాచరిక వారసత్వాలు ఉండవని గ్రహించిన గతకాలపు రాజవంశాల వారు కాంగ్రెస్‌లో చేరటం లేదా స్వతంత్రులుగా పోటీ చేయటం వంటి మార్గాలలోకి వెళ్లి, తమ ప్రభావంలో గల ప్రాంతాలలో ఆ తర్వాత కూడా రాజకీయ వారసత్వాలు కొనసాగేట్టు చూశారు. అవి పలుచోట్ల ఇంకా ఉన్నాయి. జనసంఘ్, స్వతంత్ర పార్టీలు ఏర్పడినాకా కొందరు వాటిలో చేరారు. ఇది రెండవది. ఆధునికతలు వచ్చినా కొద్దీ వారసత్వాలు బలహీనపడి ప్రజాస్వామికతలు రాగలవనే థియరీలు ఉన్నాయి గాని, ఆధునిక కాలంలోనూ ధన బలం, కులబలం ఉన్నవారు రాజకీయ బలం కూడా సంపాదించి వారసత్వాలను తేలికగా కొనసాగించారు. ఇది మూడవది. వీటన్నింటి మధ్య, పైన చెప్పుకున్నట్టు, ఎవరి వారసత్వాలు ఏవైనా వారి సమర్థతలు, ప్రజాదరణ అన్నవి ఆ వారసత్వాలు కొనసాగేందుకు లేదా చెదిరిపోయేందుకు ఆధారంగా మారాయి. అది కూడా ప్రజాస్వామ్యమే. ఇటువంటి ప్రజాస్వామిక చైతన్యాలు పెరిగే కొద్దీ, ఎవరి వారసత్వాలు ఏవైనా వాటిపట్ల సంప్రదాయిక భక్తి విధేయతలు బలహీన పడుతున్నాయి. సమర్థత, సుపరిపాలన గీటురాళ్లవుతున్నాయి. అందువల్ల, యథాతథంగా వారసత్వ రాజకీయాల గురించి మితిమీరిన ఆందోళన అక్కరలేదు.

# దక్షిణ కొరియా అధ్యక్షుడికి షాక్ అరెస్ట్ వారెంట్ జారీచేసిన కోర్టు



దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఎమర్జెన్సీ వివాదం నేపథ్యంలో ఇప్పటికే అభిశంసనను ఎదుర్కొంటున్న ఆయనకు అక్కడి కోర్టు షాక్ ఇచ్చింది. దేశంలో మార్షల్ లా విధించిన కేసులో అరెస్టు చేసేందుకు వారెంట్ జారీ చేసింది. యోల్‌ను అదుపులోకి తీసుకుని, ఆయన కార్యాలయంలో సోదాలు చేసేందుకు న్యాయస్థానం అనుమతిచ్చిందని దర్యాప్తు అధికారులు వెల్లడించారు. దీంతో యోల్‌ను త్వరలోనే అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ నెల 3న దేశంలో ఎమర్జెన్సీ విధిస్తున్నట్లు యోల్ ప్రకటించడం సంచలనం రేపింది. ప్రస్తుతం ఈ కేసులో అధ్యక్షుడిని పోలీసులు, రక్షణ మంత్రిత్వ శాఖ, అవినీతి నిరోధక శాఖల అధికారులతో కూడిన సంయుక్త బృందం విచారిస్తున్నది. కాగా, ఇప్పటికే ఈ కేసులో మూడుసార్లు పిలిచినప్పటికీ యోల్ విచారణకు హాజరుకాకపోవడంతో అరెస్టు వారెంట్ జారీ చేయాలని పోలీసులు కోర్టును కోరారు. దీంతో పోలీసుల విజ్ఞప్తిని కోర్టు అంగీకరించింది. విచారణలో నేరం రుజువైతే ఆయనకు జీవిత ఖైదు లేదా మరణశిక్ష విధించే అవకాశం ఉన్నది. కాగా, డిసెంబర్ 14న దేశంలో మార్షల్ విధించినందుకు ఆయన వ్యతిరేకంగా విపక్షాలు నేషనల్ అసెంబ్లీలో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాయి. దీనికి అనుకూలంగా 204 మంది ఓటువేయగా, 85 మంది మాత్రమే వ్యతిరేకించారు. అప్పటి నుంచి యూన్? అధికారాలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. అయితే యూన్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించాలా లేదావద్దా అనే అంశాన్ని రాజ్యాంగ న్యాయస్థానం నిర్ణయిస్తుంది. అభిశంసన తీర్మానాన్ని కోర్టు 180 రోజుల్లోగా పరిశీలిస్తుంది. ఆయనను పదవి నుంచి తొలగించాలని ఆదేశిస్తే, 60 రోజుల్లోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది.

## సీనియర్లకు ఇప్పుడిదే బెస్ట్ ఆప్షన్.. ఈ బ్యాంకుల్లో 9.1 శాతం వడ్డీ.. రూ.5 లక్షలకు ఎంతొస్తుందంటే?




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును తగ్గించిన క్రమంలో దిగ్గజ బ్యాంకులన్నీ డిపాజిట్లపై వడ్డీ రేట్లను తగ్గించేస్తున్నాయి. పెద్ద బ్యాంకుల్లో ప్రస్తుతం చాలా తక్కువ వడ్డీ వస్తోంది. ఇలాంటి తరుణంలో సీనియర్ సిటిజన్లకు ఉన్న ఏకైక మార్గం స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు. వాటిల్లో ఇప్పటికీ 9.10 శాతం వరకు వడ్డీ లభిస్తోంది. మరి ఏ బ్యాంకులో ఎంత? రూ.5 లక్షలు జమ చేస్తే ఎంతొస్తుంది? అనేది ఇప్పుడు మనం తెలుసుకుందాం.దాదాపు ఐదు సంవత్సరాల తర్వాత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును తగ్గించింది. వరుసగా రెండు ద్వైమాసికాల్లో పాలసీ రేటును 50 బేసిస్ పాయింట్ల మేర కోత పెట్టింది. ఇది గృహ, వాహన, వ్యక్తిగత రుణాలు తీసుకున్న వారికి భారం తగ్గిస్తుంది. అయితే, అదే సమయంలో బ్యాంకుల్లో డబ్బులు దాచుకునే వారికి ఆదాయాన్ని తగ్గించివేస్తుంది. ఎందుకుంటే బ్యాంకులు డిపాజిట్ల వడ్డీ రేట్లను సైతం కోత పెడుతున్నాయి. ఇప్పటికే దిగ్గజ బ్యాంకులన్నీ పొదుపు ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్ల వడ్డీ రేట్లను తగ్గించాయి. మరిన్ని బ్యాంకులు అదే దారిలో నడుస్తున్నాయి. ఈ క్రమంలో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీ కోరుకునే వారు, ముఖ్యంగా 60 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్లకు ఉన్న ఏకైక మార్గం స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు.ఎలాంటి రిస్క్ లేకుండా స్థిరమైన ఆదాయం కోరుకునే వారిలో సీనియర్ సిటిజన్లు ముందు వరుసలో ఉంటారు. వారంతా బ్యాంకుల్లో అధిక వడ్డీ ఇచ్చే డిపాజిట్ పథకాల్లో ఎఫ్‌డీ చేస్తుంటారు. అయితే, ఇప్పుడు బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గిస్తుండడంతో ఏం చేయాలో తెలియని పరిస్థితి. అయితే, ఇప్పటికీ పలు బ్యాంకులు గరిష్ఠ వడ్డీ రేట్లను అందిస్తున్నాయి. ఎస్‌బీఐ, పీఎన్‌బీ, హెచ్‌డీఎఫ్‌సీ వంటి పెద్ద బ్యాంకులను మించి అధిక వడ్డీ ఇస్తున్నాయి. అందులో స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు ముందున్నాయి. గరిష్ఠంగా 9.10 శాతం వడ్డీ ఇస్తున్నాయి. చాలా బ్యాంకుల్లో 3 ఏళ్ల మెచ్యూరిటీ టెన్యూర్ పై గరిష్ఠ వడ్డీ రేట్లు కల్పిస్తున్నాయి.


### రూ.5 లక్షలు జమ చేస్తే ఏ బ్యాంకులో ఎంతొస్తుంది?

ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ప్రస్తుతం గరిష్ఠంగా 9.10 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది. రూ.3 కోట్ల లోపు ఉండే రిటైల్ టర్మ్ డిపాజిట్లపై 3 ఏళ్ల టెన్యూర్ ద్వారా ఈ వడ్డీ రేటును ఇస్తోంది. దీని ప్రకారం ఒక సీనియర్ సిటిజన్ ఇందులో రూ.5 లక్షలు జమ చేశాడు అనుకుందాం. మెచ్యూరిటీ తర్వాత చేతికి రూ. 6,36,000 వరకు అందుతాయి.ఇక నార్త్ ఈస్ట్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ సీనియర్లకు 9 శాతం వరకు వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది. ఇందులో రూ.5 లక్షలు జమ చేస్తే 3 ఏళ్ల తర్వాత చేతికి రూ. 6,34,595 వరకు అందుతాయి. అలాగే జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో గరిష్ఠ వడ్డీ రేటు 8.75 శాతంగా ఉంది. ఈ రెండు బ్యాంకుల్లో 3 ఏళ్ల కాలపరిమితిపై రూ.5 లక్షలు జమ చేస్తే మెచ్యూరిటీ తర్వాత చేతికి రూ. 6,30,800 వరకు అందుతాయి. ఇక యూనిటీ స్మాల్ ఫైన్స్ బ్యాంక్ 8.65 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. దీని ప్రకారం రూ.5 లక్షలపై అసలు, వడ్డీ కలిపి చేతికి రూ. 6,29,350 వరకు వస్తాయి. ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో వడ్డీ రేటు 8.25 శాతంగా ఉంది. దీని ప్రకారం చూస్తే రూ.5 లక్షలపై 3 ఏళ్ల తర్వాత చేతికి రూ. 6,23,350 వరకు అందుతాయి.

## ట్యాక్స్ పేయర్లూ.. దొరికితే జైలుకే.. వారిపై ఐటీ శాఖ గట్టి నిఘా, కీలక ఆదేశాలు!

ఆదాయపు పన్ను శాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. టాప్ అడ్వాన్స్ ట్యాక్స్ పేయర్లపై ప్రత్యేక నిఘా పెట్టాలని నిర్ణయించింది. ఎక్కువ మొత్తంలో ముందస్తు పన్ను చెల్లిస్తున్న వారిని దగ్గరుండి పర్యవేక్షించాలని ఐటీ విభాగానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఆదేశాలు జారీ చేసింది. ఇక బోగస్ క్లెయిమ్స్ చేస్తే కటకటాల పాలు కావాల్సి వస్తుంది చూసుకోండి.కొత్త ఆర్థిక సంవత్సరం మొదలైన క్రమంలో ఆదాయపు పన్ను పరిధిలోకి వచ్చే వారు ఐటీ రిటర్నులు ఫైల్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. రూ. 10 వేలకు పైగా పన్ను చెల్లించే వారు అడ్వాన్స్‌గా ట్యాక్స్ కడుతుంటారు. వారంతో అదనపు పన్ను చెల్లింపులపై మినహాయింపులు, తగ్గింపులు కోరుతూ క్లెయిమ్స్ సమర్పించి తిరిగి పొందుతుంటారు. ఇదంతా ప్రతి సంవత్సరం సాధారణంగా జరిగే ప్రక్రియే. అయితే, ఆదాయపు పన్ను చట్టంలోని చిన్న చిన్న లొసుగులను ఆసరాగా చేసుకుని కొందరు బోగస్ క్లెయిమ్స్ చేస్తున్నట్లు ఐటీ విభాగం గుర్తించింది. అలాగే మినహాయింపులు, తగ్గింపు కోరుతూ నకిలీ క్లెయిమ్స్ చేసే వారిని గుర్తించే పనిలో పడింది. అలాంటి వారందరినీ గుర్తించాలని ఐటీ విభాగానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి (%జదీఋ%) ఆదేశాలు జారీ చేసింది.అలాగే టాప్ అడ్వాన్స్ ట్యాక్స్ పేయర్లు అంటే ఎక్కువ మొత్తంలో ముందస్తుగా పన్నులు చెల్లిస్తున్న వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని, వారిని దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదాయపు పన్ను (ఐటీ) విభాగానికి సీబీడీటీ ఆదేశాలు జారీ చేసింది. అధిక మినహాయింపులు, తగ్గింపులు పొందేందుకు బోగస్ క్లెయిమ్స్ చేస్తే గుర్తించాలని తెలిపింది. నకిలీ క్లెయిమ్స్‌ను గుర్తించడం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లను పెంచే వ్యూహాన్ని అనుసరించాలని సూచించింది. నకిలీ క్లెయిమ్స్ చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. కొన్నిసార్లు జైలుకు సైతం వెళ్లాల్సి వస్తుందని గుర్తు చేసింది. మినహాయింపులు, తగ్గింపుల కోసం బోగస్ క్లెయిమ్స్ చేయొద్దని స్పష్టం చేసింది.ఈ ఆర్థిక సంవత్సరం 2025- 26 కోసం ఇటీవలే కేంద్ర కార్యాచరణ ప్రణాళిక (సీఏపీ)ని సీబీటీడీ ఇటీవలే విడుదల చేసింది. ఇది ఆదాయ సేకరణకు సంబంధించిన విభాగంలో కీలక పనితీరు ప్రాంతాలను నడిపించేందుకు మార్గదర్శకంగా పని చేస్తుందని పేర్కొంది. మరోవైపు.. ఫిబ్రవరిలో సమర్పించిన బడ్జెట్ అంచనాల ప్రకారం ప్రస్తుత ఆర్థిక ఏడాదికి ప్రత్యక్ష పన్నుల విభాగం కింద ఐటీ విభాగానికి కేంద్రం రూ. 25.20 లక్షల కోట్ల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇందులో రూ. 10.82 లక్షల కోట్లు కార్పొరేట్ పన్నులు ఉండగా.. రూ. 13.60 లక్షల కోట్లు కార్పొరేటేతర పన్ను (వ్యక్తిగత ఆదాయపు పన్ను వంటివి), రూ.78 వేల కోట్లు సెక్యూరిటీల ట్రాన్సాక్షన్ ట్యాక్స్ వంటివి ఉన్నాయి. 2024- 25లో నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ. 22.37 లక్షల కోట్లుగా నిర్దేశించింది. అయితే, అది స్వల్పంగా తగ్గి రూ. 22.26 లక్షల కోట్లు వసూలైంది.

## ట్రంప్ రాకతో 'హైదరాబాద్ రియాల్టీ'కి కొత్త జోష్.. వేల కోట్ల పెట్టుబడి.. సిటీలోనే ఎత్తైన టవర్లు!



ప్రస్తుతం స్తబ్దుగా కొనసాగుతున్న హైదరాబాద్ స్థిరాస్తి మార్కెట్లో కొత్త జోష్ రానుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, అంబానీలకు చెందిన కంపెనీలు స్థానిక మార్కెట్లోకి ప్రవేశిస్తున్నాయి. వారు నిర్మించబోయే టవర్లపై ప్రస్తుతం చర్చ కొనసాగుతోంది. హైదరాబాద్‌లోనే అత్యంత ఎత్తైన టవర్లను నిర్మించనున్నారని, వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెడుతున్నట్లు సమాచారం. మరి ఆ వివరాలు తెలుసుకుందాం.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీ భారత్‌లోని పలు నగరాలకు విస్తరిస్తోంది. ఇప్పటికే ముంబై, పుణె, గుర్గావ్, కోల్‌కతా వంటి నగరాల్లో ట్రంప్ టవర్లను నిర్మించారు. ఈ క్రమంలోనే దక్షిణ భారత్‌లోకి అడుగు పెట్టేందుకు స్థానిక నిర్మాణ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంటోంది. దక్షమాదిలో రూ.6-7 వేల కోట్లు పెట్టుబడి పెట్టాలని ట్రంప్ కంపెనీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. అందుకు తగినట్లుగానే హైదరాబాద్ లోని కోకాపేటలో ట్రంప్ టవర్ల నిర్మాణానికి స్థానిక సంస్థ ఐరా రియాల్టీతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకుంది.కోకాపేటలో ట్రంప్ టవర్లు నిర్మించేందుకు అనుమతుల కోసం దరఖాస్తు చేసినట్లు ఐరా రియాల్టీ తెలిపింది. రెండు వారాల్లో అనుమతి వచ్చే అవకాశం ఉందని, ఆ తర్వాత పూర్తి వివరాలు బహిర్గతం చేస్తామని కంపెనీ వర్గాల ద్వారా తెలిసింది. మొత్తం 63 అంతస్తుల్లో జంట టవర్లను నిర్మించనున్నారని, అవి నగరంలోనే అత్యంత ఎత్తైనా టవర్లుగా నిలవనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కోకాపేటలో అత్యంత ఎత్తైన భవనం 57 అంతస్తులతో ఉంది. ఇదే స్థాయిలో నిర్మించేలా మరిన్ని కంపెనీలు అనుమతుల కోసం దరఖాస్తు చేసినట్లు సమాచారం.మరోవైపు.. అపర కుబేరుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ సైతం హైదరాబాద్‌లోకి అడుగుపెట్టాలని భావిస్తున్నారుప. పశ్చిమ హైదరాబాద్‌లో వివాదాలు లేని భూమి కోసం అన్వేషిస్తున్నారట. భూమి కలిగిన స్థానిక రియల్ ఎస్టేట్ కంపెనీలతోనూ ఆయన చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

## ఈ ఒక్క కార్డ్ ఉంటే.. నెలకు రూ.3 వేల పెన్షన్.. ఉచితంగా రూ.2 లక్షల బీమా సహా మరెన్నో..!




కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకంలో చేరి కార్డు తీసుకుంటే నెలకు రూ. 3 వేల పెన్షన్, ఉచితంగా రూ. 2 లక్షల ప్రమాద బీమా సహా చాలా బెనిఫిట్స్ పొందవచ్చు. 18 నుంచి 40 సంవత్సరాలలోపు వారు ఇందులో చేరవచ్చు. ఇప్పటికే 30.42 కోట్ల మంది ఇందులో చేరినట్లు కేంద్రం తెలిపింది. మల్టిపుల్ బెనిఫిట్స్ అందిస్తోన్న ఈ కేంద్ర పథకం గురించిన పూర్తి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.దేశంలోని అసంఘటిత రంగంలోని కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని తీసుకొచ్చింది. అదే ఈ-శ్రమ్ కార్డు. కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ పథకం ద్వారా అసంఘటిత రంగానికి చెందిన కార్మికులు (రైతులు, గృహ నిర్మాణ, అడ్డా కూలీలు) ఉచితంగా రూ. 2 లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నారు. 60 సంవత్సరాలు నిండిన తర్వాత నెలకి రూ. 3000 పెన్షన్ సైతం అందిస్తారు. పిల్లల విద్యా, వివాహానికి ఆర్థిక సాయం అందిస్తారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ఉచిత హెల్త్ కేర్ వంటి సౌకర్యాలు ఈ-శ్రమ్ కార్డు ద్వారా అందిస్తోంది కేంద్రం.దేశ వ్యాప్తంగా అసంఘటిత రంగంలోని కార్మికుల సెంట్రలైజ్డ్ డేటా బేస్ రూపొందించేందుకు ఈ-శ్రమ్ పోర్టల్ ప్రారంభించింది కేంద్రం. అర్హత కలిగిన లబ్దిదారుల్ని గుర్తించి, వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చేయడమే ఈ పోర్టల్ ముఖ్య ఉద్దేశం. ఉచిత ప్రయోజనాలు పొందేందుకు కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్‌లో తమ ఆధార్ నంబర్ లింక్ చేయాలి. ఇప్పటికే దేశవ్యాప్తంగా 30.42 కోట్లకు పైగా అసంఘటిత రంగంలోని కార్మికులు రిజిస్టర్ చేసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.ఈ-శ్రమ్ పోర్టల్‌లో అత్యధికంగా ఉత్తర్ ప్రదేశ్ నుంచి 8.38 కోట్ల మంది రిజిస్టర్ చేసుకోగా.. బీహార్ నుంచి 2.98 కోట్ల మంది పేరు నమోదు చేసుకున్నారు. ఆ తర్వాత పశ్చిమ బెంగాల్ నుంచి 2.64 కోట్ల మంది, మధ్యప్రదేశ్ నుంచి 1.87 కోట్ల మంది, మహారాష్ట్ర నుంచి 1.77 కోట్ల మంది తమ పేరు నమోదు చేసుకున్నారు.

### ఈ-శ్రమ్ కార్డు ప్రయోజనాలు..


ఈ-శ్రమ్ కార్డు పొందిన కార్మికులు ఒకవేళ ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి రూ. 2 లక్షలు బీమా సొమ్ము ఇస్తారు. ఇది పూర్తిగా ఉచితంగా ఉంటుంది. శాశ్వత వైకల్యానికి రూ. 1 లక్ష కవరేజ్ ఉంటుంది. అర్హత కలిగిన కార్మికులు పీఎం శ్రమ్ యోగి మాన్‌ధన్ పింఛన్ పథకం (%ూమీశ్‌వీ%) కింద నెలకి రూ. 3000 పెన్షన్ ఇస్తారు. అర్హత గల కార్మికులు పీఎం ఆవాస్ యోజన పథకం కింద పక్కా ఇంటిని నిర్మించుకునేందుకు రూ. 1.2 లక్షల ఆర్థిక స్థాయి ఇస్తారు. ఇది తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు. కార్మికుల పిల్లల విద్యా, వివాహానికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం వస్తుంది.అర్హత కలిగిన వారికి పీఎం కౌశల్ వికాస్ యోజన ద్వారా నైపుణ్య శిక్షణ అందించి, నెలకి రూ. 8000 వరకు స్టైఫండ్ అందిస్తారు. అర్హత ఉన్న కార్మికులకు ఆయుష్మాన్ భారత్ పథకం కింద రూ.5 లక్షల వరకు ఉచితంగా వైద్య సహాయం లభిస్తుంది. ఈ-శ్రమ్ కార్డు కోసం పేరు నమోదు చేసుకోవాలనుకునే వారి వయస్సు 18 నుంచి 40 సంవత్సరాల మధ్య ఉండాలి. అసంఘటిత రంగానికి చెందినవారై ఉండాలి. అంటే పీఎఫ్, %జుూ×జ% ప్రయోజనాలు పొందేవారు అనర్హులు. ఇక ఈ-శ్రమ్ కార్డు కోసం నమోదు చేసుకోవాలనుకునే వారు ఈ-శ్రమ్ అధికారిక వెబ్ సైట్ %ష్ట్రజూం://వంష్ట్రతీఖఎ.స్త్రశీజ.అఅ/అఅఎవఞఝఅఅ% లేదా ఉమాంగ్ యాప్ ద్వారా రిజిస్టర్ అవ్వవచ్చు.

## కళ్లు చెదిరే ఆఫర్ తెచ్చిన ఐటీ కంపెనీ.. మంచి ఛాన్స్.. మే 8వ తేదీ వరకే ఛాన్స్!



ప్రముఖ ఐటీ కంపెనీ ఒరాకిల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ సాఫ్ట్ వేర్ లిమిటెడ్ కళ్లు చెదిరే ఆఫర్ తెచ్చింది. కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ 2025 ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికానికి గానూ ఒక్కో ఈక్విటీ షేరుకి ఏకంగా రూ. 265 డివిడెండ్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. ఇందుకు సంబంధించిన రికార్డ్ తేదీని మే 8, 2025 గా నిర్ణయించారు. ఆ వివరాలు తెలుసుకుందాం.ఐటీ సెక్టార్, మిడ్ క్యాప్ కేటగిరి కంపెనీ ఒరాకిల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ సాఫ్ట్ వేర్ లిమిటెడ్ కళ్లు చెదిరే ఆఫర్ తెచ్చింది. సంస్థ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఇటీవలే సమావేశమై తమ షేర్ హోల్డర్లకు అదిరే శుభవార్త అందించారు. భారీ డివిడెండ్ ప్రకటించారు. 2025 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికానికి గానూ ఈ డివిడెండ్ ప్రకటించారు. ఈ డివిడెండ్ రికార్డు తేదీని మే 8గా కంపెనీ నిర్ణయించింది. అంటే ఆలోపు ఈ కంపెనీ షేర్లు కొన్న వారికి డివిడెండ్ వస్తుంది. మరోవైపు గత ఏడాది కాలంలో ఈ కంపెనీ షేరు 11 శాతం లాభాన్ని అందించింది. డివిడెండ్, స్టాక్ పని తీరు గురించి తెలుసుకుందాం.కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. ఏప్రిల్ 25వ తేదీన జరిగిన కంపెనీ బోర్డు సమావేశంలో 2025 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికి గాను రూ. 5 ఫేస్ వ్యాల్యూ ఉన్న ఒక్కో ఈక్విటీ షేరుకి రూ. 265 మధ్యంతర డివిడెండ్ ఇచ్చేందుకు ఆమోదం లభించింది. ఈ డివిడెండ్ సంబంధించిన రికార్డు తేదీని మే 8, 2025గా కంపెనీ డైరెక్టర్ల బోర్డు నిర్ణయించింది. అర్హులైన వాటాదారుల ఖాతాల్లో ఈ డివిడెండ్ మే 17, 2025 రోజున చెల్లించనున్నట్లు కంపెనీ తెలిపింది.ఒరాకిల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ సాఫ్ట్ వేర్ లిమిటెడ్ మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం ఆర్థిక ఫలితాలను ఇటీవలే ప్రకటించింది. మార్చి త్రైమాసికంలో కంపెనీ నికర లాభం ఇయర్ ఆన్ ఇయర్ ప్రాతిపదికన రూ. 1835.50 కోట్లుగా నమోదు చేసింది. అంతకు ముందు ఏడాది ఇదే త్రైమాసికంలోని లాభం రూ. 479.24 కోట్లతో పోలిస్తే ఏకంగా 283 శాతం పెరిగింది. డిసెంబర్ 31తో ముగిసిన మూడవ త్రైమాసికంలో కంపెనీ రెవెన్యూ 6.35 శాతం లాభాపడి రూ. 1289.50 కోట్లకు చేరింది.ఒరాకిల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ సాఫ్ట్ వేర్ షేరుకి బై రేటింగ్ ఇచ్చింది ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ కంపెనీ ఛాయిస్ బ్రోకింగ్. ఈ కంపెనీ షేరుకి రూ. 9600 కొత్త టార్గెట్ ప్రైజ్ ఇచ్చింది. అయితే రూ. 8200 వద్ద స్టాప్ లాస్ సూచించింది. స్టాక్ మార్కెట్ చివరి ట్రేడింగ్ సెషన్ గమనిస్తే.. ఒరాకిల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ సాఫ్ట్ వేర్ షేరు ధర 0.26 శాతం నష్టంతో రూ. 8699 వద్ద స్థిరపడింది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 13,220, కనిష్ఠ ధర రూ. 7022.55 వద్ద ఉన్నాయి. గత వారం రోజుల్లో ఈ షేరు 1 శాతం లాభాన్ని ఇవ్వగా.. గత నెల రోజుల్లో 16 శాతం పెరిగింది. గత ఆరు నెలల్లో 20 శాతం నష్టపోయింది. గత ఏడాదిలో 11 శాతం లాభాన్ని ఇవ్వగా.. గత ఐదేళ్లలో 255 శాతం లాభాన్ని అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 75,540 కోట్ల వద్ద ఉంది.

## ఇప్పుడు హైదరాబాద్ లో ఏ ప్రాంతంలో.. ఇల్లు, భూమి కొంటే బెటర్? నిపుణుల సూచనలివే!




ఇప్పుడు హైదరాబాద్ నగరంలో ఏ ఏరియాలో రియల్ ఎస్టేట్ పెట్టుబడులు పెట్టాలి? ఇళ్లు, భూములు కొంటే భవిష్యత్తులో మంచి రాబడులు ఉంటాయా? ప్రస్తుతం సిటీ స్థిరాస్తి మార్కెట్ ఎలా ఉంది? అనే వివరాలపై మార్కెట్ నిపుణుల సూచనలు ఈ కథనం ద్వారా తెలుసుకుందాం. హైదరాబాద్ మహానగరం వేగంగా విస్తరిస్తోంది. ఇక్కడ సొంతిల్లు ఉండాలని భావించే వారి సంఖ్య పెరుగుతోంది. అలాగే స్థిరాస్తి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నారు. అయితే ప్రస్తుతం మార్కెట్ స్తబ్దుగా కొనసాగుతోంది. దీంతో చాలా మంది పెట్టుబడిదారుల్లో పలు సందేహాలు తలెత్తుతున్నాయి. నగర రియల్ ఎస్టేట్ మార్కెట్ పై హైడ్రా ప్రభావం ఇంకా ఉందా? రాబోయే రోజుల్లో మార్కెట్ ఎలా ఉండనుంది? నగరంలోని ఏ ప్రాంతంలో ఇళ్లు, భూములు కొనుగోలు చేస్తే భవిష్యత్తులో మంచి రాబడులు అందుకోవచ్చు? అని అడుగుతున్నారు. అయితే, కొనుగోలు చేసేందుకు ఇదే సరైన సమయమని, ఈ అవకాశాన్ని చేజార్చుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు.స్థిరాస్తి రంగంలో హెచ్చుతగ్గులు ఉంటయి. కొన్నిసార్లు మార్కెట్ పడిపోయినా మరికొన్నిసార్లు 20-30 శాతం వరకు రాబడులు వస్తుంటాయి. కొండాపూర్‌లో 2004లో గజం ధర రూ.2 వేలుగా ఉంటే ఇప్పుడు అది రూ. 1లక్షకు చేరువైంది. కరోనా సమయంలో మార్కెట్ తగ్గినా ఆ తర్వాత వేగంగా కోలుకుంది. అప్పుడు కొనుగోలు చేసిన వారికి ఆ తర్వాత భారీ లాభాలు వచ్చాయి. అందుకే ఇప్పటికే ధరలు పెరిగిన చోట కాకుండా భవిష్యత్తు వృద్ధి ఉండే ప్రాంతాలను ఎంచుకోవాలంటున్నారూ మార్కెట్ నిపుణులు. సరైన చోట, సరైన డెవలప్‌ను ఎంచుకుని పెట్టుబడి పెట్టాలని, సంస్థ ట్రాక్ రికార్డ్ చూసి, అన్ని అనుమతులు వచ్చ ప్రాజెక్టుల్లోనే కొనాలంటున్నారు.హైడ్రాతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పై సానుకూల ప్రభావమే ఉందని, అక్రమ నిర్మాణాలను చేపట్టే వారికే ఇబ్బంది తప్ప మిగితా వారికి కాదంటున్నారు రియాల్టీ నిపుణులు. రీజనల్ రింగ్ రోడ్డు, మూసీ సుందరీకరణ, ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్‌లో ఇన్‌ఫ్రా కోసం బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు కేటాయించడం నగరాభివృద్ధికి దోహదపడుతుందంటున్నారు. బెంగళూరు వంటి నగరాల నుంచి హైదరాబాద్ వైపు గ్లోబల్ కేపబుల్ సెంటర్లు చూస్తున్నాయి. ఇక్కడ అద్దెలు తక్కువగా ఉన్నాయి. ఇవన్నీ నగరానికి కలిసి వస్తాయని, ఇప్పుడు కొనుగోలు చేస్తే భవిష్యత్తులో ధరలు పెరిగే అవకాశం ఉందని, దీంతో లాభాలు అందుకోవచ్చని సూచిస్తున్నారు. ఈ సమయంలో కొనకపోతే అవకాశం చేర్చుకున్నట్లేనంటున్నారు.

### ఈ ప్రాంతాల్లో కొంటే బెటర్..

పశ్చిమ హైదరాబాద్‌లో రద్దీ భారీగా పెరిగింది. అలాగే తూర్పు, పడమర, దక్షిణ ప్రాంతాల్లో భవిష్యత్తులో వృద్ధికి అవకాశాలు ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. రూ.20-30 లక్షల ధరల్లో ఇళ్లు, స్థలాలు సరసమైన రేట్లలో ఫ్లాట్లు కొనాలంటే ఈ ప్రాంతాల్లోనే సాధ్యమవుతుంది. కరీనంగర్ మార్గం, బెంగళూరు జాతీయ రహదారి, శ్రీశైలం, సాగర్ రోడ్డు, విజయవాడ నేషనల్ హైవే వంటి ప్రాంతాల్లో రానున్న రోజుల్లో మరింత ప్రగతి సాధించే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఆయా ప్రాంతాల్లో ధరలు తక్కువగా ఉన్నప్పుడు కొంటే రానున్న రోజుల్లో మంచి రాబడులు అందుకోవచ్చంటున్నారు.

# ఇలా చేస్తే మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు!



నడక.. ఆరోగ్యానికి దివ్యౌషధం! అత్యంత ప్రభావశీలమైన వ్యాయామం! అయితే, మామూలుగా నడిచేకన్నా.. వెనక్కి నడవడం వల్ల మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని అంటున్నారు నిపుణులు. సాధారణంగా వాకింగ్ చేసేటప్పుడు.. శక్తి అనేది చీలమండ నుంచి పుడుతుంది. అదే.. వెనక్కి నడిచే సమయంలో తుంటి, మోకాళ్ల నుంచి శక్తి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ మార్పు శరీరంలో అనేక ప్రయోజనాలను అందిస్తుందని అంటున్నారు. వెనక్కి నడవడం వల్ల నడకలో సమతుల్యత, వేగం మెరుగుపడుతుంది. రివర్స్ వాకింగ్.. కార్డియోరెస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను మెరుగుపరుస్తుందట. అంటే, వ్యాయామం చేసేటప్పుడు గుండె, ఊపిరితిత్తులు ఆక్సిజన్‌ను మరింత ఎక్కువగా గ్రహించడానికి తోడ్పాటు అందిస్తుంది. రివర్స్‌లో నడవడం వల్ల మోకీలు, మోకాళ్లపై ఒత్తిడి తగ్గుతుంది. ఇక రోజూ వ్యాయామం చేసేటప్పుడు 10 15 నిమిషాలు వెనక్కి నడిస్తే.. ఎముకలు దృఢంగా తయారవుతాయట. బోలు ఎముకల వ్యాధి బారినుంచి తప్పించుకోవచ్చుట. మామూలు వాకింగ్‌తో పోలిస్తే.. వెనక్కి నడవడం వల్ల కొలెస్ట్రాల్ ఎక్కువ మొత్తంలో కరుగుతుందట. రివర్స్ వాకింగ్.. మెదడు పనితీరుపై సానుకూల ప్రభావం చూపుతుంది. అందుకే, పిల్లలకూ ఇలా వెనక్కి నడవడం నేర్పించాలనీ, దానివల్ల వారి జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని నిపుణులు అంటున్నారు. వారి ఆలోచన విధానంలో మార్పులు వస్తాయని చెబుతున్నారు. అయితే, మొదట్లో వెనక్కి నడవడం కష్టంగానే ఉంటుంది. రోజూ 10 %-% 15 అడుగులు వెనక్కి నడుస్తూ.. ఆ తర్వాత పెంచుకుంటూపోతే అలవాటు అవుతుంది.

# సూప్‌లతో ఫ్లూ తగ్గుతుందా?



చలికాలంలో గొంతుకు, పొట్టకు హాయిగా ఉంటుందని చాలామంది సూప్‌లను తీసుకోవడానికి ఇష్టపడుతుంటారు. అయితే వేడివేడిగా కడుపులోకి జారే ఈ సూప్‌లు ఆరోగ్యానికి ఏమైనా మేలు చేస్తాయంటారా? అసలు సూప్‌లో ఏముంటుంది? చలికాలంలో సూప్‌లు తాగడం అన్నది కేవలం హాయినిచ్చే అంశమే కాదు, ఆరోగ్యాన్నీ అందిస్తుంది. వాతావరణం చల్లగా ఉండే ఈ సమయంలో జీవక్రియ మందగించి పెద్దగా ఆకలివేయదు. అలాంటప్పుడు సూప్ తాగడం ద్వారా సులభంగా పొట్ట నిండటంతోపాటు ఆకలి కూడా పెరుగుతుంది. దీనివల్ల మరింత ఆహారాన్ని తీసుకోగలం. వేడి వేడిగా ద్రవ రూపంలో ఉండే ఈ సూప్‌లు జీర్ణ వ్యవస్థను చురుగ్గా పనిచేసేలా చేస్తాయి. అంతేకాదు, రకరకాల కూరగాయలతో చేసే ఈ ద్రవాలలో పీచులు ఎక్కువ. తిన్నది బాగా అరిగేందుకు, విసర్జక వ్యవస్థ పనితీరు మెరుగుపడేందుకు ఇవి సాయపడతాయి. విభిన్న రకాల ఆకుకూరలు, కూరగాయల మిశ్రమంగా తయారయ్యే సూప్‌లలో ప్రొటీన్, విటమిన్-సి, డి, జింక్, బీటా కెరొటిన్‌లాంటి పోషకాలెన్నో ఉంటాయి. ఇవి శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించి శ్లేష్మం అధికంగా ఏర్పడకుండా సాయపడతాయి. జలుబులాంటి ఫ్లూలు అధికంగా వచ్చే సమయంలో వివిధ విటమిన్లు, మినరళ్లు, సూక్ష్మ పోషకాల సమాహారం అయిన సూప్‌లు తాగడం వల్ల వాటి నుంచి రక్షణ పొందొచ్చు. బోన్ బ్రాత్ ఆధారిత సూప్‌లు తాగడం వల్ల ఎముకలకు బలాన్నిచ్చే కాల్షియం, మెగ్నీషియంలాంటి ఖనిజ లవణాలు లభిస్తాయి. అలాగే సూప్‌లకు పనీర్, సోయాబీన్, శనగలు, పెసర్లు లాంటివి జోడించడం వల్ల అందులో ప్రొటీన్ కూడా చేరుతుంది. దీంతో ఇది శరీరానికి మరింత బలమైన ఆహారంగా మారుతుంది. చికెన్‌ను జోడించినా మాంసకృత్తులు అధికంగా శరీరానికి అందుతాయి. దాల్చిన చెక్క, ఆకు, మిరియాల పొడిలాంటి దినుసులు దీనికి సుగంధంతోపాటు మరిన్ని సుగుణాలను జోడిస్తాయి. అల్లం, వెల్లుల్లిలాంటివీ ఉండటంతో రోగ నిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. ఇక, ఆరోగ్యంగా బరువు తగ్గాలనుకునేవారికి సూప్‌లు మంచి ఎంపిక. మొత్తంగా, చలికాలానికి సూప్‌లు ఆరోగ్యపు దుప్పటి లాంటివి అన్నమాట!

# చీమల దండు నేర్పే ట్రాఫిక్ పాఠాలు!



చీమలకూ ట్రాఫిక్ సెన్స్ ఉంటుందని, అవి సమన్వయంతో, తెలివిగా ప్రయాణిస్తాయని ఇటలీలోని యూనివర్సిటీ ఆఫ్ ట్రెంటోకు చెందిన పరిశోధకులు గుర్తించారు. ప్రొఫెసర్లు మార్కో గెరియ్యేరి, నికోలా పుగ్నో నేతృత్వంలో చీమలదండు ప్రయాణంపై నిర్వహించిన అధ్యయనం వివరాలు 'ట్రాన్స్‌పోర్టేషన్ రిసెర్చ్ ఇంటర్‌డిసిప్లీనరీ పెర్స్‌పెక్టివ్స్' అనే జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. డీప్ లెర్నింగ్ ద్వారా చీమల ప్రయాణతీరును గమనించారు. ప్రయాణంలో చీమలు ప్లాటూన్‌గా ఏర్పడటం వంటి అనేక వ్యూహాలు పాటిస్తాయని, ఒకే వేగంతో వెళ్తాయని పరిశోధకులు గుర్తించారు. ఎంత రద్దీ ఉన్నా జామ్‌లు కానివ్వవని, ఓవర్‌టెక్ చేయవని తేల్చారు. మన రోడ్లపై వాహనాలు వెళ్లినట్టుగానే చీమలు సైతం ఇరు దిశల్లో ప్రయాణిస్తాయని పేర్కొన్నారు. జామ్‌లను నివారించేందుకు చీమలు అనుసరిస్తున్న పద్ధతులను పట్టణాల్లో ట్రాఫిక్ జామ్‌ల నియంత్రణకు వినియోగించవచ్చని పరిశోధకులు సూచించారు. సెల్ఫ్ డ్రైవ్ వాహనాల తయారీలో చీమల ప్రయాణ వ్యూహాన్ని జోడించి సవాళ్లను అధిగమించొచ్చని పేర్కొన్నారు.

# సింగిల్ డోస్‌తో బ్రెస్ట్ క్యాన్సర్‌కు చెక్!



రొమ్ము క్యాన్సర్ చికిత్స కాలాన్ని గణనీయంగా తగ్గించే కొత్త కృత్రిమ అణువును అమెరికన్ పరిశోధకులు అభివృద్ధి చేశారు. యూనివర్సిటీ ఆఫ్ ఇలినాయిస్‌కు చెందిన పరిశోధకులు తయారు చేసిన ఈఆర్ఎస్ఓ-టీఎఫ్‌పీవై అనే కృత్రిమ అణువుకు సంబంధించిన వివరాలు అమెరికన్ కెమికల్ సొసైటీ ప్రచురించే ఏసీఎస్ సెంట్రల్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఈస్ట్రోజెన్ రెసెప్టార్ పాజిటివ్(ఈఆర్ పాజిటీవ్) బ్రెస్ట్ క్యాన్సర్ బాధితుల చికిత్సకు ఈ కృత్రిమ అణువును వినియోగించవచ్చని, ఒకే డోస్‌తో ఇది చిన్న క్యాన్సర్ కణతులను అంతమొందిస్తుందని, పెద్ద కణుతులను తగ్గిస్తుందని పరిశోధకుడు పాల్ హెర్గెన్‌రోథర్ తెలిపారు. రొమ్ము క్యాన్సర్ బాధితుల్లో దాదాపు 70 శాతం మందికి ఈఆర్ పాజిటివ్ క్యాన్సర్ ఉంటుందని అంచనా. వీరికి శస్త్రచికిత్స చేసిన తర్వాత దాదాపు 5 -10 ఏండ్ల పాటు హార్మోన్ థెరపీ అందించాలి.

### సైడ్ ఎఫెక్ట్స్ సమస్య లేకుండా..

ఇలా ఎక్కువకాలం హార్మోన్ థెరపీ చేయడం వల్ల రక్తం గడ్డకట్టడం, కండరాల నొప్పి, లైంగిక సమస్యలు, అలసట వంటి సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. వీటి వల్ల 20-30 శాతం మంది రోగులు మధ్యలోనే చికిత్సను వదిలేస్తున్నారు. ఈ నేపథ్యంలో క్యాన్సర్ కణాలను అంతం చేసేందుకు 2021లో పాల్ హెర్గెన్‌రోథర్ బృందం ఈఆర్ఎస్ఓ అనే కృత్రిమ అణువును తయారు చేసింది. అయితే,దీనితోనూ సైడ్ ఎఫెక్ట్స్ ఎక్కువ ఉండటంతో పలు మార్పులు చేసి ఈఆర్ఎస్ఓ-టీఎఫ్‌పీవైను తయారుచేశారు. ఎలుకలకు ఒకే డోస్ ఇవ్వగా చిన్న కణతులు అంతమయ్యాయి. పెద్ద కణతులు కూడా క్షీణించాయి. మనుషులపై దీని ప్రభావాన్ని తెలుసుకునేందుకు మరిన్ని పరిశోధనలు చేయాల్సి ఉందని పరిశోధకులు తెలిపారు.

# రక్తహీనత సమస్య ఉందా వీటిని తింటే రక్తం ఎక్కువగా తయారవుతుంది



ప్రస్తుతం చాలా మంది రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారు. ఇది వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. అయితే రక్తహీనత వచ్చేందుకు పోషకాహార లోపమే ప్రధాన కారణమని వైద్యులు చెబుతున్నారు. పోషకాలు లేని ఆహారాన్ని తింటున్నందునే చాలా మందిలో రక్తం తగినంతగా ఉండడం లేదని వారు అంటున్నారు. ముఖ్యంగా ఐరన్ లోపం సమస్య చాలా మందికి వస్తోంది. అలాగే ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరం అయ్యే విటమిన్ బి12 కూడా చాలా మందిలో లోపిస్తోంది. ఇది కూడా రక్తహీనతకు కారణం అవుతోంది. ఈ క్రమంలోనే కేవలం ఐరన్ మాత్రమే కాకుండా విటమిన్ బి12 ఉండే ఆహారాలను కూడా తీసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. ఇక రక్తహీనత తగ్గాలంటే తీసుకోవాల్సిన ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### జున్ను, బ్రౌన్ రైస్..

జున్ను నుంచి మనకు విటమిన్ బి12 పుష్కలంగా లభిస్తుంది. కనుక జున్ను పాలు లభించే అసలు విడిచిపెట్టకుండా తీసుకోండి. జున్నును విటమిన్ బి12కు గొప్ప వనరుగా చెప్పవచ్చు. అదేవిధంగా పాలు, పనీర్‌తోపాటు ఇతర పాల ఉత్పత్తుల్లోనూ విటమిన్ బి12 అధికంగానే ఉంటుంది. ఇది మన శరీరంలో ఎర్ర రక్త కణాలు తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత నుంచి బయట పడవచ్చు. అలాగే బ్రౌన్ రైస్‌ను ఎక్కువగా తినాలి. బ్రౌన్ రైస్‌లోనూ మనకు విటమిన్ బి12 సమృద్ధిగానే లభిస్తుంది. ప్రస్తుతం చాలా మంది తెల్ల అన్నాన్ని ఎక్కువగా తింటున్నారు. దీన్ని తినడం వల్ల బరువు పెరగడంతోపాటు డయాబెటిస్ బారిన కూడా పడుతున్నారు. కనుక బ్రౌన్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇందులో ఉండే విటమిన్ బి12 రక్తం తయారయ్యేందుకు దోహదపడుతుంది. అలాగే పలు ఇతర పోషకాలు కూడా మనకు లభిస్తాయి.

### పాలకూర జ్యూస్..

రక్తహీనత అధికంగా ఉన్నవారు రోజూ పాలకూరతో జ్యూస్ తయారు చేసి 30 ఎంఎల్ మోతాదులో సేవిస్తుంటే కచ్చితంగా ఫలితం ఉంటుంది. పాలకూర ద్వారా ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది రక్తకణాలు తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత నుంచి బయట పడవచ్చు. అదేవిధంగా బీట్‌రూట్ జ్యూస్‌ను రోజూ ఒక కప్పు మోతాదులో తాగుతున్నా కూడా రక్తహీనత నుంచి బయట పడవచ్చు. బీట్‌రూట్‌లో బీటా కెరోటిన్ సమృద్ధిగా ఉంటుంది. అలాగే దీని ద్వారా ఐరన్ కూడా మనకు ఎక్కువగానే లభిస్తుంది. కనుక బీట్‌రూట్ జ్యూస్‌ను తాగుతుంటే రక్తం అధికంగా తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడవచ్చు.

### దానిమ్మ పండ్లు..

దానిమ్మ పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. రోజూ ఈ పండ్లను తింటే రక్తం అధికంగా తయారవుతుంది. లేదా ఈ పండ్ల జ్యూస్‌ను అయినా సరే రోజుకు ఒక కప్పు మోతాదులో తాగుతుండాలి. ఈ పండ్లను తినడం వల్ల శరీరంలో రక్త సరఫరా సైతం మెరుగు పడుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే రోజూ గుప్పెడు కరివేపాకులను దంచి ఆ మిశ్రమాన్ని మజ్జిగలో కలిపి తీసుకుంటుండాలి. దీంతో రక్తాన్ని పెంచుకోవచ్చు. రక్తహీనత తగ్గుతుంది. రక్తం తయారయ్యేలా చేసేందుకు గాను తోటకూర కూడా ఎంతగానో పనిచేస్తుంది. తోటకూరతో జ్యూస్ తయారు చేసి రోజూ తాగవచ్చు. లేదా తోటకూరను కూరగా వండుకుని తింటుండాలి. దీంతో రక్తం తయారవుతుంది. ఇలా పలు రకాల ఆహారాలను తినడం వల్ల విటమిన్ బి12 ఇంకా ఐరన్‌ను పొందవచ్చు. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడతారు.

# తాటిబెల్లంలో ఉండే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు రోజూ తినాల్సిందే



మన చుట్టూ ఉండే ప్రకృతిలో ఎన్నో ఆరోగ్యకరమైన ఆహారాలు అందుబాటులో ఉన్నాయి. కానీ చాలా మంది మాత్రం రోజూ అనారోగ్యకరమైన ఆహారాలనే తింటున్నారు. బేకరీ పదార్థాలు, జంక్ ఫుడ్, నూనె పదార్థాలు, స్వీట్లను ఎక్కువగా తింటున్నారు. దీని వల్ల రోగాల బారిన పడుతున్నారు. అయితే ఆరోగ్యకరమైన ఆహారాలను రోజూ తింటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ఎలాంటి రోగాలు రాకుండా చూసుకోవచ్చు. ఇక ప్రకృతి మనకు అందిస్తున్న ఆరోగ్యకరమైన ఆహారాల్లో తాటి బెల్లం కూడా ఒకటి. దీన్ని మనం రహదారుల పక్కన చూడవచ్చు. చాలా మంది తాటిబెల్లాన్ని విక్రయిస్తుంటారు. అయితే తాటి బెల్లంను అది ఉన్న రంగు కారణంగా చాలా మంది ఇష్ట పడరు. కానీ ఇది అందించే ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే తాటి బెల్లంను ఇప్పుడే తినడం మొదలు పెడతారు. అన్ని ఆరోగ్య ప్రయోజనాలను ఇది అందిస్తుంది.

### రక్తహీనతకు ఔషధం..

తాటిబెల్లంలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. దీంతో రక్తం ఎక్కువగా తయారవుతుంది. రక్తహీనత సమస్య ఉన్నవారికి తాటిబెల్లం చక్కని ఆప్షన్ అని చెప్పవచ్చు. రోజువారి ఆహారంలో తాటిబెల్లాన్ని తింటుంటే రక్తహీనత నుంచి బయట పడవచ్చు. అలాగే ఇందులో మెగ్నీషియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా నరాల బలహీనత తగ్గుతుంది. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు తాటిబెల్లంను ఆహారంలో భాగం చేసుకుంటే ఈ సమస్య నుంచి బయటపడవచ్చు. దీంతో కండరాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. కండరాలు పట్టుకుపోకుండా చూసుకోవచ్చు.


### ఎముకల ఆరోగ్యానికి..

తాటిబెల్లంలో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో ఎముకలు బలంగా మారుతాయి. తాటిబెల్లంలో పొటాషియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. కనుక హైబీపీ ఉన్నవారికి తాటిబెల్లం ఒక వరం అనే చెప్పవచ్చు. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. తాటిబెల్లాన్ని మహిళలు తినడం వల్ల నెలసరి సమయంలో వచ్చే సమస్యలను తగ్గించుకోవచ్చు. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. శరీరంలో దెబ్బ తిన్న కణజాలానికి మరమ్మత్తులు చేస్తాయి. దీంతో స్త్రీలలో వచ్చే సమస్యలు తగ్గుతాయి.

### జీర్ణ సమస్యలకు..

తాటిబెల్లంలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది మలబద్దకం, అజీర్తి సమస్యలను తగ్గిస్తుంది. శరీరంలోని టాక్సిన్లను బయటకు పంపుతుంది. క్యాన్సర్ కారకాలతో పోరాడి క్యాన్సర్‌ను నివారించే గుణాలు కూడా ఇందులో ఉన్నాయి. అలాగే తాటిబెల్లంను తింటే పొడి దగ్గు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. రోజూ ఒక టీస్పూన్ తాటిబెల్లం తినడం వల్ల మైగ్రెయిన్ నుంచి ఉపశమనం పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. అధిక బరువును తగ్గించేందుకు ఈ బెల్లం ఎంతగానో పనిచేస్తుందని డాక్టర్లు సైతం చెబుతున్నారు. కనుక తాటి బెల్లం మీకు కనిపిస్తే విడిచిపెట్టకుండా కొని తెచ్చి వాడండి. అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

# ఉన్నది ఒకటే జిందగీ



సంపాదించడం తెలిసినవాళ్లకు ఖర్చు చేయడంపై కూడా అవగాహన ఉండాలి. లేకపోతే ఆదాయం పేరుకుపోతుంది కానీ, ఆనందం మీకు చిక్కకుండా ఎక్కడో కూరుకుపోతుంది! పొదుపు చేసిన సొమ్ము, మదుపు చేసిన మొత్తం మీ ముందుతరాలకు ఇచ్చేస్తే.. మీ తలరాతకు పరులు కూడా జాలిపడే పరిస్థితి వస్తుంది. జీవిత చరమాంకంలో అయినా, ఖుషీ చేయకపోతే ఎలా? ఉన్నది ఒక్కటే జిందగీ! మీ లైఫ్ సుఖాంతం కావాలంటే.. సంపాదించింది ప్లాన్డ్‌గా ఖర్చు చేయడమే మార్గం! ప్రతి మనిషి జీవితం గందరగోళంగానే మొదలవుతుంది. తల్లి కడుపు నుంచి బయటపడగానే ఏడ్చేస్తాం. అది ప్రకృతి ధర్మం కాబట్టి%ా% తెలియకపోయినా పాటిస్తాం. ఆకలి కాగానే తల్లిపాలు తాగుతాం. అది సృష్టివింత కాబట్టి.. తెలియకుండానే చేసేస్తాం. పెరిగి పెద్దయ్యేకొద్దీ మనలో ఆలోచనలు మొదలవుతాయి. చేయాల్సింది చేయకుండా ఉండటానికి ప్రయత్నిస్తాం. చేయకూడనివి చేయాలని తాపత్రయపడతాం. అలా తప్పుల మీద తప్పులు చేస్తూ పెరిగి పెద్దవుతాం. ఏళ్లొచ్చాక ఎక్కడ తప్పు చేసినా చెల్లుతుందేమో కానీ, ఆర్థిక విషయాల్లో పొరపాట్లకు తావిస్తే, జీవితం గ్రహపాటుగా మిగిలిపోతుంది. సంపాదించడం చేతకాని వాళ్లు తప్పు చేసే ఆస్కారం ఉండదు. దురదృష్టాన్ని నిందించుకుంటూ, ఇతరుల అదృష్టంపై ఏడుస్తూ భారంగా కాలం వెళ్లదీస్తుంటారు. వీళ్లను బాగు చేయడం ఎవరి తరమూ కాదు! కానీ, బాధ్యతగా బతుకుతూ, కుటుంబ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తూ, కష్టాలకు ఎదురొడ్డి నిలబడి ఒకస్థాయికి చేరుకుంటారు కొందరు. ఈ క్రమంలో కోరికలు చంపుకుంటారు, కష్టాలకు ఎదురీదుతారు, రూపాయి రూపాయి పోగు చేసి సంపన్నుల జాబితాలో చోటు దక్కించుకుంటారు. జీవితం అంతా కుటుంబం కోసం పనిచేసిన ఈ వ్యక్తులు.. తమకంటూ ఓ లైఫ్ ఉందని అర్థం చేసుకోరు. అలా అర్థం చేసుకున్నవాళ్లు.. ఇదిగో ఈ పార్థసారథి గారిలా జిందగీని ముచ్చటగా ఎంజాయ్ చేస్తారు.

అందుకు ఆయనేం కోట్లు ఖర్చు చేయలేదు. ఒక్కటంటే ఒక్క కోటి రూపాయలు పదిలం చేశాడు. పార్థసారథి ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసేవాడు. పిల్లలను బాగా చదివించాడు. సర్వీసులో ఉన్నప్పుడే పిల్లల పెళ్లిళ్లూ అయిపోయాయి. కొడుకు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. కూతురు, అల్లుడూ బ్యాంకులో పనిచేస్తారు. రెండేండ్ల కిందట రిటైర్ అయ్యాడు. శేష జీవితం మనవలు, మనవరాళ్లతో ఎంజాయ్ చేయాలని ఫిక్సయ్యాడు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అన్నీ కలిపితే రూ.కోటి దాకా వచ్చాయి. ఈ మొత్తాన్ని ఏం చేయాలో పార్థసారథికి అర్థం కాలేదు. అప్పటికే ఇల్లు ఉంది. ఒకటి రెండు ఆస్తులున్నాయి. పిల్లలకు తండ్రి సొమ్ము కావాలన్న ఆశ లేదు. 'ఈ కోటి ఏం చేయాలంటూ?' నా సలహా అడిగారు. జీవితం అంతా కష్టపడిన ఆయన్ను 'ఈ కోటి రూపాయలు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నారా?' అని అడిగాను. ముందు కంగారుగా చూసినా.. తర్వాత తేరుకొని 'ఓ ఎస్' అన్నారు. ఈ కోటి రూపాయలను కరిగించకుండా.. జీవితాన్ని ఎంజాయ్ చేసే మార్గం ఉందని చెప్పడంతో.. ఆశ్చర్యంగా చూశారు. ఆ కోటి రూపాయలూ హైబ్రిడ్ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయమని చెప్పాను. ఏటా మే 1వ తేదీన ఆ కోటిపై వచ్చే రిటర్న్ మొత్తాన్నీ రూపాయి మిగల్చకుండా విత్‌డ్రా చేసి, ఖర్చు చేయాలనే షరతును ఆయన అంగీకరించారు. అలా ఏడాది (2023-24) తిరిగే సరికి ఆ కోటి రూపాయలపై అచ్చంగా రూ.30 లక్షల రిటర్న్ వచ్చింది (మ్యూచువల్ ఫండ్స్ మార్కెట్ ఒడుదొడుకులకు లోబడి ఉంటాయి. అన్నిసార్లూ ఇలా రూ.30 లక్షలు వస్తాయన్న గ్యారెంటీ లేదు. కొన్నిసార్లు తక్కువ రావొచ్చు, అసలేం రాకపోవచ్చు కూడా! అయినా ఈ సొమ్ము వెకేషన్ నిమిత్తం కాబట్టి రాకపోయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎందుకంటే దీని మీద ఆధారపడి లేరు కదా!). అంత పెద్ద అమౌంట్‌ను ఏం చేయాలని మళ్లీ అడిగారు. ఫ్యామిలీతో ఇంటర్నేషనల్ వెకేషన్‌కి వెళ్లమని చెప్పాను. కుటుంబంతో పదిరోజులు రెండు దేశాలు చుట్టొచ్చారు పార్థసారథి. అప్పటికీ రూ.30 లక్షల్లో సగమే ఖర్చయ్యాయి. 'దీన్ని ఏం చేయమంటారు?' అని మళ్లీ సలహా కోరారు. 'కొడుకు, కోడలు, కూతురు, అల్లుడిని పిల్లలతో సహా డిన్నర్‌కు పిలిచి, ఇకపై నేను ఉన్నంత వరకు మీ పిల్లల చదువు ఖర్చు ఎంతైనా బాధ్యత నాదేనని' చెప్పమన్నాను! మార్కెట్ క్రాష్ అయినా, దీర్ఘకాలంలో మీ పెట్టుబడి పదిలంగా ఉంటుంది. రిటర్న్‌లో కొంత కోత పడుతుందేమో అంతే! తన పూర్తి పరివారంతో ఏడాదికి ఒక దేశం చుట్టేస్తూ జాయ్‌ఫుల్‌గా లైఫ్ ఎంజాయ్ చేస్తున్నారు పార్థసారథి. మనవలు, మనవరాళ్లనూ చదివిస్తూ మలిసంధ్యలో భారం అనుకోకుండా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అందరికీ ఇంత ఈజీగా సొల్యూషన్ దొరక్కపోవచ్చు. కానీ, విదేశాల్లో 'డై విత్ జీరో' కాన్సెప్ట్ ఎప్పట్నుంచో ఉంది. పోయేలోపు ఉన్నదంతా ఖర్చు చేసి లైఫ్ ఎంజాయ్ చేయడమన్నమాట. అలాగని జల్సాలకే ఖర్చు పెట్టాలన్న నియమం లేదు. నలుగురికీ సాయం చేయొచ్చు. పదిమంది ఆకలి తీర్చొచ్చు. ఇలా మీ కష్టార్జితం మీ ఇష్టం వచ్చినట్టు వెచ్చించడం అన్నమాట! పార్థసారథి కూడా ఈ సూత్రాన్నే ఎంచుకున్నారు. వారసులకు ఇవ్వాల్సింది ఆస్తుల మూటలు కాదు. మంచి భవిష్యత్తు. బుద్ధిమంతులు ఏ ఆస్తీ ఇవ్వకున్నా.. హాయిగా బతికేస్తారు. బుద్ధిహీనులలకు ఏడు తరాలకు సరిపడా ఆస్తి ఇచ్చినా ఊడ్చిపడేస్తారు. సో, మీ కష్టార్జితాన్ని ఎలా వినియోగిస్తారో ఇక మీ ఇష్టం!!

# ఐ-ఫోన్ 16 సిరీస్ ఫోన్ల ప్రీ ఆర్డర్స్ షురూ రూ.5000 వరకూ క్యాష్ బ్యాక్ ఇవీ డిటైల్స్



ఆపిల్ ఇటీవల మార్కెట్లో ఆవిష్కరించిన ఐ-ఫోన్ 16 సిరీస్ ఫోన్లపై భారత్ కస్టమర్లు ప్రీ ఆర్డర్ బుక్ చేసుకోవచ్చు. టోకెన్ సొమ్ము చెల్లించి భారతీయ యూజర్లు ఐ-ఫోన్ 16 సిరీస్ ఫోన్లు బుక్ చేసుకోవచ్చు. ఐ-ఫోన్ 16, ఐ-ఫోన్ 16 ప్లస్, ఐ-ఫోన్ 16 ప్రో, ఐ-ఫోన్ 16 ప్రో మ్యాక్స్ ఫోన్ల విక్రయాలు ఈ నెల 20 నుంచి ప్రారంభం అవుతాయి. కొత్త ఐ-ఫోన్ మోడల్ స్మార్ట్ ఫోన్లపై ఆథరైజ్డ్ థర్డ్ పార్టీ రిటైలర్లు డిస్కౌంట్లు, క్యాష్ బ్యాక్ ఆఫర్లు ప్రకటించాయి.ఐ-ఫోన్ 16 ఫోన్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.79,900 పలుకుతుంది. ఐ-ఫోన్ 16 ప్లస్ ఫోన్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ 89,900 నుంచి మొదలవుతుంది. ఈ ఫోన్లు బ్లాక్, పింక్, టీల్, అల్ట్రా మెరైన్, వైట్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. మరోవైపు ఐ-ఫోన్ 16 ప్రో ఫోన్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.1,19,900, ఐ-ఫోన్ 16 ప్రో మ్యాక్స్ ఫోన్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.1,44,900 పలుకుతున్నాయి. ఈ ఫోన్లు బ్లాక్ టైటానియం, డసర్ట్ టైటానియం, నాచురల్ టైటానియం, వైట్ టైటానియం కలర్ ఆప్షన్లలో లభిస్తాయి.ఆపిల్ ఐ-ఫోన్ యూజర్లు ఆపిల్ వెబ్ సైట్ ద్వారా గానీ, ముంబైలోని ఆపిల్ బీకేసీ, ఢిల్లీలోని ఆపిల్ సాకేత్ స్టోర్లలో గాని ప్రీ ఆర్డర్ బుక్ చేసుకోవచ్చు. కస్టమర్ల డిమాండ్, గిరాకీని బట్టి డెలివరీకి ఈ నెల 20 నుంచి నాలుగు నుంచి ఏడు, అంతకంటే ఎక్కువ రోజులు సమయం పడుతుంది. అమెరికన్ ఎక్స్ ప్రెస్, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంకు కార్డులపై ఆపిల్ ఐ-ఫోన్ 16 ఫోన్ కొనుగోలు చేసే వారికి రూ.5000 క్యాష్ బ్యాక్ లేదా డిస్కౌంట్ లభిస్తుంది. మూడు నెలల నుంచి ఆరు నెలల వరకూ నో-కాస్ట్ ఈఎంఐ ఆప్షన్లతోపాటు రూ.67,500 ఎక్స్చేంజ్ ఆఫర్లు ఉంటాయి.అప్రోనిక్స్, ఐవీనస్, ఇమాజిన్, ఐఫ్యూచర్, యూనికార్న్ వంటి థర్డ్ పార్టీ రిటైల్ సంస్థలు ఐఫోన్ 16 ఫోన్ల కొనుగోళ్లపై క్యాష్ బ్యాక్ అండ్ ఎక్స్చేంజ్ బోనస్ అందిస్తున్నాయి. ఎస్బీఐ, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంకు కార్డుల ద్వారా రూ.4000-5000 క్యాష్ బ్యాక్, ప్రీ ఆర్డర్ బుక్ చేసుకుంటే రూ.500 క్యాష్ బ్యాక్ తోపాటు ఎక్స్చేంజ్ బోనస్ రూ.8000 వరకూ అందిస్తున్నాయి.

# కొత్త పీపీఎఫ్ రూల్స్

### అక్టోబర్ 1 నుంచి అమల్లోకి..




పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్) ఖాతాలను మైనర్ల కోసం కూడా తెరుచుకోవచ్చు. మారిన నిబంధనల ప్రకారం సదరు మైనర్లకు 18 ఏండ్లు నిండేదాకా ఈ ఖాతాలు పోస్టాఫీస్ సేవింగ్స్ అకౌంట్ వడ్డీరేటుతో కొనసాగుతాయి. మైనార్టీ తీరిన తర్వాత పీపీఎఫ్ ఖాతాగా మార్చుకోవచ్చు. ఈ మేరకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇక ఒకటికి మించి పీపీఎఫ్ ఖాతాలనూ తెరుచుకోవచ్చు. అలాగే ప్రవాస భారతీయులు (ఎన్నారైలు) పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ స్కీం (పీపీఎఫ్) 1968 కింద క్రియాశీల పీపీఎఫ్ ఖాతాలను తెరిస్తే ఫామ్ హెచ్ ద్వారా ఖాతాదారుని నివాస హోదా గురించి అడగకపోతే పోస్టాఫీస్ సేవింగ్స్ అకౌంట్ మార్గదర్శకాల ప్రకారం ఈ నెలాఖరుదాకా ఉండే వడ్డీరేట్లు వర్తిస్తాయి. పీపీఎఫ్ అనేది కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సాధనం. అంతేగాక మదుపరులను దీర్ఘకాలిక ఆకర్షణీయ ప్రయోజనాలతో కూడిన సేవింగ్స్, పెట్టుబడులకు ప్రోత్సహించే పథకం ఇది. దీనికి ఆదాయ పన్ను (ఐటీ) మినహాయింపులూ వర్తిస్తాయి.

# యూబీఐ ప్రత్యేక డిపాజిట్ స్కీం




ప్రభుత్వ రంగ సంస్థ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిట్లను ఆకట్టుకోవడానికి ప్రత్యేక డిపాజిట్ స్కీంను మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. 333 రోజుల కాలపరిమితితో యూనియన్ సమృద్ధి స్కీంపై అధిక వడ్డీరేటును ఆఫర్ చేస్తున్నది బ్యాంక్. ఈ స్కీంలో కనీసంగా రూ.1,000 నుంచి రూ.3 కోట్ల లోపు డిపాజిట్ చేయవచ్చును. ఈ స్కీంపై సాధారణ ప్రజలకు 7.40 శాతం వార్షిక వడ్డీని చెల్లిస్తున్న బ్యాంక్..సీనియర్ సిటిజన్లకు 7.90 శాతం, సూపర్ సీనియర్ సిటిజన్లకు 8.15 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నది బ్యాంక్. మెచ్యూర్ కాకముందే ఈ డిపాజిట్లను విత్డ్రా చేసుకునే అవకాశాన్ని బ్యాంక్ కల్పించింది. కానీ, ఇలా చేసుకుంటే ఒక్క శాతం వడ్డీని తగ్గి చెల్లించనున్నది. ఈ డిపాజిట్ స్కీంను ఎంచుకోవడానికి బ్యాంక్ శాఖ లేదా వెబ్సైట్ ద్వారా డిపాజిట్ చేయవచ్చును.

# షార్ట్-టర్మ్ ఆరోగ్య బీమా

### లాభాలు, పరిమితులు తెలుసా?



షార్ట్-టర్మ్ ఆరోగ్య బీమా తాత్కాలిక కవరేజీని కల్పిస్తుంది. దీన్నే టర్మ్ మెడికల్ ఇన్సూరెన్స్ అని కూడా పిలుస్తారు. సాధారణంగా ఇది కొద్ది నెలల నుంచి ఏడాదిదాకే ఉంటుం ది. ఎవరైతే స్టాండర్డ్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలతో వచ్చే దీర్ఘకాలిక ఆరోగ్య బీమాలు కాకుండా తక్షణ కవరేజీలను కోరుకుంటారో వారినుద్దేశించినదే ఈ పాలసీ. సమగ్ర కవరేజీని కొనలేనివారికి కూడా ఇది ఉపయుక్తంగా ఉంటుంది. కంపెనీల్లో గ్రూప్ ఇన్సూరెన్స్ కోసం వేచిచూస్తున్న ఉద్యోగులు, నిరుద్యోగులకు దీని అవసరం ఎక్కువని చెప్పవచ్చు.షార్ట్-టర్మ్ హెల్త్ ఇన్సూరెన్స్ శైలి కేవలం కొద్ది నెలల నుంచి ఏడాది వరకే బీమా కవరేజీ.లాంగ్-టర్మ్ ప్లాన్లతో పోల్చితే షార్ట్-టర్మ్ ప్లాన్లకు ప్రీమియంలు తక్కువే.ఇప్పటికే ఉన్న ఆరోగ్య సమస్యలకు బీమా కవరేజీ ఉండకపోవచ్చు. కొన్ని రకాల చికిత్సలకూ వీలుండదు.కనీస ఆరోగ్య సమాచారంతో ఈ ప్లాన్లను తీసుకోవచ్చు.పరిమిత స్థాయిలోనే ఈ ప్లాన్ల చెల్లుబాటు ఉంటుంది. ఎంపిక చేసిన నెట్వర్క్లో తప్ప.. అన్ని దవాఖానల్లో చెల్లవు.లాంగ్-టర్మ్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలను రెన్యువల్ చేసుకున్నట్టుగా ఈ షార్ట్-టర్మ్ పాలసీలను రెన్యువల్ చేసుకోలేం.చివరగా షార్ట్-టర్మ్ హెల్త్ ఇన్సూరెన్స్లు తక్షణ అవసరాలకే పనికొస్తాయి. కాబట్టి లాంగ్-టర్మ్ హెల్త్ ఇన్సూరెన్స్లకే ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడే దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాలను పొందుతాం. ప్రీమియంలు ఎక్కువైనప్పటికీ క్లెయిములు లేకపోతే కవరేజీలు పెరిగే ప్రయోజనం ఉంటుంది. మెటర్నిటీ, మెంటల్ హెల్త్ తదితర అవసరాలు, సమస్యలకూ స్టాండర్డ్ హెల్త్ ఇన్సూరెన్స్లే లాభదాయకం అని స్పష్టంగా చెప్పవచ్చు. అందుకే సమగ్ర ప్యాకేజీని తీసుకోవడం మరువద్దు.

## అప్ డేటెడ్ హీరో డెస్టినీ 125 స్కూటర్ ఆవిష్కరణ ఇవీ డిటైల్స్



ప్రముఖ టూ వీలర్స్ తయారీ సంస్థ హీరో మోటో కార్ప్ తన అప్ డేటెడ్ డెస్టిని 125 స్కూటర్ ను ఆవిష్కరించింది. ఆరేండ్ల క్రితం తొలిసారి భారత్ మార్కెట్లో డెస్టినీ 125 స్కూటర్ ఆవిష్కరించింది. ఆల్ న్యూ డిజైన్, పెద్ద వీల్స్, మోడర్న్ అండ్ డైనమిక్ రోడ్ ప్రెజెన్స్ కోసం ఫ్రంట్ డిస్క్ బ్రేక్ ఉంటాయి. 124.6 సీసీ సింగిల్ సిలిండర్ ఇంజిన్ తో వస్తోంది. మూడు వేరియంట్లు %-% వీఎక్స్, జడ్ఎక్స్, జడ్ఎక్స్ం వేరియంట్లలో లభిస్తుంది. ఈ స్కూటర్ ధరలు ఇంకా వెల్లడించలేదు. అన్ని వేరియంట్లలో ప్రొజెక్టర్ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్స్, హెచ్-షేప్డ్ ఎల్ఈడీ డే టైం రన్నింగ్ ల్యాంప్, మెటల్ ఫ్రంట్ ఫెండర్, ఎల్ఈడీ టెయిల్ ల్యాంప్, రేర్ మోనోషాక్, టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్క్ సస్పెన్షన్ ఉంటాయి.బూట్ ల్యాంప్, సైడ్ స్టాండ్ ఇంజిన్ కటాఫ్, ఎక్స్ టర్నల్ ఫ్యుయల్ ఫిల్లర్, సీబీఎస్, టైప్-ఏ యూఎస్బీ చార్జింగ్ పోర్ట్, 5-లీటర్ల ఫ్యుయల్ ట్యాంక్ ఉంటాయి. డ్రమ్ బ్రేక్స్, సెమీ డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్ విత్ స్మాల్ ఎల్సీడీ ఇన్ సెట్, 12 అంగుళాల కాస్ట్ అల్లాయ్ వీల్స్ ఉంటాయి. హీరో డెస్టినీ 125 వీఎక్స్ స్కూటర్ గ్రోవీ రెడ్, ఎటర్నల్ వైట్, రీగల్ బ్లాక్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది.హీరో డెస్టినీ 125 జడ్ఎక్స్ వేరియంట్ ఫ్రంట్ డిస్క్ బ్రేక్, 12 అంగుళాల డైమండ్ కట్ అల్లాయ్ వీల్స్ కలిగి ఉంటుంది. మెస్టిక్యూ మెజెంటా, కాస్మిక్ బ్లూ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. జడ్ఎక్స్ వేరియంట్ స్కూటర్ తో పోలిస్తే జడ్ఎక్స్ం వేరియంట్ స్కూటర్ లో అదనపు ఫీచర్లు ఉన్నాయి. ఫ్రంట్ ఆప్రన్ మీద క్రోమ్ కాపర్ అసెంట్స్, సైడ్ ప్యానెల్స్, రేర్ వ్యూ మిర్రర్స్, టెయిల్ సెక్షన్, 12 అంగుళాల మెషిన్డ్ అల్లాయ్ వీల్స్ ఉంటాయి. జడ్ఎక్స్ం వేరియంట్ స్కూటర్ ఎబోనీ వైట్, రీగల్ బ్యాక్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది.

# ఫెడ్ నిర్ణయమే కీలకం..




దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల జోష్లో సాగుతున్నాయి. మదుపరులు పెట్టుబడులకు మద్దతు పలుకుతున్నారు. గత వారం ట్రేడింగ్లో గురువారం ఒక్కరోజే సెన్సెక్స్ 1,440, నిఫ్టీ 470 పాయింట్లు పెరిగాయి. ఈ క్రమంలోనే వారం మొత్తంగా సూచీలు భారీ ఎత్తున పుంజుకోగలిగాయి. అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,707.01 పాయింట్లు ఎగిసి 82,890.94 వద్ద నిలిచింది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 504.35 పాయింట్లు ఎగబాకి 25,356.50 దగ్గర ముగిసింది. మునుపెన్నడూ లేనివిధంగా సెన్సెక్స్ తొలిసారి 83వేల మార్కును అధిగమించింది. నిఫ్టీ సైతం నూతన గరిష్ఠాలను తాకింది. ఈ నేపథ్యంలో ఈ వారం అమ్మకాల ఒత్తిడికి ఆస్కారం కనిపిస్తున్నది. శుక్రవారమే మార్కెట్లలో సెల్లింగ్ ప్రెషర్ ఉండటాన్ని గమనించవచ్చు. పారిశ్రామికోత్పత్తి మందగించడం, ద్రవ్యోల్బణం మళ్లీ విజృంభిస్తున్న సంకేతాలు రావడంతో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు బ్రేక్ వేయవచ్చున్న అభిప్రాయాలను మెజారిటీ నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. పైగా సూచీలు ఆల్టైమ్ హైల్లో ఉండటం కూడా లాభాల స్వీకరణకు తావిస్తోందంటున్నారు. ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య సమీక్ష ప్రభావం కూడా కనిపించ నున్నది. ఇక గ్లోబల్ స్టాక్ మార్కెట్లు, విదేశీ సంస్థాగత మదుపరుల పెట్టుబడులు, అంతర్జాతీయ పరిణామాలు, డాలర్తో పోల్చితే రూపాయి మారకం విలువ ఈ వారం కూడా భారతీయ స్టాక్ మార్కెట్ల తీరును నిర్దేశించనున్నాయి. అమ్మకాల ఒత్తిడి ఎదురైతే నిఫ్టీకి 24,900 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 24,700 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం 25,700-25,900 మధ్యకు నిఫ్టీ వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

### చివరగా..

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఏ బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

# బంగారమే శ్రీరామరక్ష!



ఆపత్కాలంలో ఆదుకునేది బంగారం మాత్రమే. సమయానికి చేతిలో చిల్లిగవ్వ లేనప్పుడు ఈ పుత్తడే మీకు పరమాన్నంగా మారుతున్నది. ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రి పాలైనప్పుడు ఈ గోల్డే మీకు ఆర్థికంగా ఆదుకుంటుంది. ఆర్థిక సంక్షోభం చుట్టుముట్టినప్పుడు బంగారమే శ్రీరామరక్ష. సామాన్యుడి నుంచి మొదలుకొని సంపన్నవర్గాలు కూడా ప్రతియేటా బంగారం ఎంతోకొంత కొనుగోలు చేస్తున్నారు. అక్కరకు వచ్చినప్పుడు ఈ గోల్డ్ను తాకట్టుపెట్టుకొని రుణాలు తీసుకుంటున్నారు. వీటికోసం బ్యాంకులతోపాటు ఆర్థిక సేవల సంస్థలు ప్రత్యేకంగా పసిడిపై రుణాలు మంజూరు చేస్తున్నాయి. సెక్యూర్డ్ రుణాలు కావడంతో బంగారం విలువలో 80 శాతం వరకు రుణాలు మంజూరు చేస్తున్నాయి బ్యాంకులు, ఆర్థిక సేవల సంస్థలు. బంగారం కడ్డీలతోపాటు ఆభరణాలు తాకట్టుపెట్టుకొని కేవలం కొన్ని నిమిషాల్లోనే రుణం పొందవచ్చును. వ్యక్తిగత రుణాలు, ఇతర రుణాలు తీసుకోవాలంటే రోజుల సమయం పడుతుంది కానీ, బంగారంపై రుణాలు తీసుకోవడం ఎంతో సులభం. పెద్దగా డాక్యుమెంట్లు లేకుండానే తీసుకోవచ్చును. తక్కువ వడ్డీకే రుణాలు తీసుకోవచ్చును. ఏయే బ్యాంకుల్లో ఎంత వడ్డీని ఆఫర్ చేస్తున్నాయి. ప్రభుత్వరంగ బ్యాంకులతోపాటు ప్రైవేట్ రంగ బ్యాంకులు 8 శాతం మొదలు కొని 24 శాతం వరకు వడ్డీని ఆఫర్ చేస్తున్నాయి. తీసుకున్న రుణాలను ఏడాదిలోగా చెల్లించాల్సి ఉంటుంది. లేకపోతే బ్యాంకులు తాకట్టుకింద పెట్టిన ఆభరణాలను జప్తు చేసుకొని వేలం వేసుకునే అధికారం ఉంటుంది. పసిడి విలువను గుర్తించడంలో ఒక్కో బ్యాంకుది ఒక్కో తీరుగా ఉంటుంది.

### క్రెడిట్ స్కోర్ అక్కర్లేదు..

సిబిల్ స్కోర్ లేకుండానే బంగారంపై రుణాలు తీసుకోవచ్చును. కేవలం బంగారం లేదా ఆభరణాలు తాకట్టు పెట్టుకొని రుణాలు తీసుకోవచ్చును. దీనికోసం వారి క్రెడిట్ స్కోర్ ఎంత ఉన్నదో అవసరం లేదు. 500 లోపు సిబిలి స్కోర్ ఉన్నవారు కూడా సులువుగా రుణాలు తీసుకోవచ్చును.

### కావాల్సిన డాక్యుమెంట్లు

బంగారం తాకట్టుపై రుణాలు తీసుకోవడానికి పలు డాక్యుమెంట్లు అవసరం ఉంటాయి. వీటిలో ఆధార్ కార్డుతోపాటు పాన్ కార్డు, బ్యాంక్ ఖాతాతోపాటు కేవైసీ డాక్యుమెంట్ సమర్పించాల్సి ఉంటుంది. మనం తీసుకునే బ్యాంకులోనే ఖాతా ఉండాల్సి ఉంటుంది. ఇటీవలకాలంలో బ్యాంకులతోపాటు పసిడిపై రుణాలు ఎన్బీఎఫ్సీలు కూడా ఇస్తున్నాయి.

### తిరిగి చెల్లింపులు ఎలా..

బంగారంపై తాకట్టుపై రుణాలు తీసుకున్నవారు మూడు రకాలుగా తిరిగి చెల్లింపులు జరుపుకునే అవకాశాలను బ్యాంకులు కల్పించాయి. వీటిలో నెలవారి చెల్లింపుల రూపంలో చెల్లింపులు జరుపుకోవచ్చును, లేదా మూడు నెలల్లో వడ్డీతో సహా తీసుకున్న రుణాన్ని చెల్లించవచ్చును. అలాగే ఆరు నెలలు, ఏడాది కాలపరిమితితో తీసుకున్న రుణాలను వడ్డీతో కలుపుకొని చెల్లించుకోవచ్చును. ఒకవేళ ఏడాది ముగిసిన తర్వాత తీసుకున్న రుణానికి వడ్డీని చెల్లించి మళ్లీ రెన్యూవల్ చేసుకోవచ్చు.

# భారత్ మార్కెట్లోకి ఎంజీ విండ్సార్ రూ.9.99 లక్షల నుంచి షురూ



ప్రముఖ కార్ల తయారీ సంస్థ జేఎస్డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా.. దేశీయ మార్కెట్లోకి తన విండ్సార్ ఈవీ కారును తీసుకొచ్చింది. ఈ కారు ధర రూ.9.99 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. జడ్ఎస్ ఈవీ, కామెట్ ఈవీ తర్వాత జేఎస్డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా నుంచి మార్కెట్లోకి వచ్చిన మూడో కారు ఇది. అయితే, అన్ని వేరియంట్ల విండ్సార్ ఈవీ కార్ల ధరలను కంపెనీ ప్రకటించలేదు. ఈ నెల 25 నుంచి టెస్ట్ డ్రైవ్ ప్రారంభం కానున్నది. అక్టోబర్ మూడో తేదీ నుంచి బుకింగ్స్ మొదలవుతాయి. అక్టోబర్ 12 నుంచి కార్ల డెలివరీ ప్రారంభించనున్నది జేఎస్డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా.ఫస్ట్ కార్ల కొనుగోలు దారులకు విండ్సార్ ఈవీపై జేఎస్డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా యాజమాన్యం అపరిమిత కి.మీతో కూడిన లైఫ్ టైం వారంటీ ఆఫర్ చేస్తోంది. కొనుగోలు చేసిన మూడేండ్ల తర్వాత ఈ కారుపై 60 శాతం రీ సేల్ విలువ ఉంటుందని తెలుస్తోంది. అందుకే మూడేండ్ల పాటు సమగ్ర వారంటీ, మూడేండ్ల పాటు రోడ్ సైడ్ అసిస్టెన్స్, మూడేండ్లు నో లేబర్ చార్జీలను ఆఫర్ చేస్తున్నది.ఎంజీ విండ్సార్ ఈవీ కారు పర్మినెంట్ మ్యాగ్నెట్ సింక్రోనియస్ మోటార్ విత్ 38కిలోవాట్ల లిథియం ఐరన్ ఫాస్ఫేట్ (ఎల్ఎఫ్పీ) బ్యాటరీతో వస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 136 పీఎస్ విద్యుత్, 200 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. సింగిల్ చార్జింగ్ పూర్తయితే 331 కి.మీ దూరం ప్రయాణించగలుగుతుంది. ఎయిరోగ్లైడ్ డిజైన్ తో వస్తున్న వెరీ ఫ్యూచరిస్టిక్ ఈవీ కారు విండ్సార్ ఈవీ. ఇల్యూమినేటెడ్ ఫ్రంట్ లోగో, ఎల్ఈడీ లైట్స్ (హెడ్ అండ్ టెయిల్), ఫ్లష్ డోర్ హ్యాండిల్స్, 18 అంగుళాల అల్లాయ్ వీల్స్ వంటి ఫీచర్లు ఉంటాయి.విండ్సార్ ఈవీ కారు క్యాబిన్ లోపల ఎయిరో లాంజ్ సీట్లు, ఫ్రంట్ వెంటిలేటెడ్ సీట్లు, ఎయిర్లైల్ ఇన్స్పైర్డ్ సీట్ అప్ హోల్స్టరీ, 15.6 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్ మెంట్ సిస్టమ్ విత్ వైర్ లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే కనెక్టివిటీ, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ విత్ ఏ ఫిజికల్ ప్యానెల్, 9-స్పీకర్ సౌండ్ సిస్టమ్, పీఎం 2.5 ఫిల్టర్ అండ్ పనోరమిక్ సన్ రూఫ్ తదితర ఫీచర్లు ఉన్నాయి. 135 డిగ్రీల రీసైక్లైన్ యాంగిల్ తోపాటు 60:40 స్ప్లిట్ రేర్ సీట్లు ఉంటాయి. ఎంజీ-జియో ఇన్నోవేటివ్ కనెక్టివిటీ ప్లాట్ ఫామ్ (ఎంజీ-జియో ఐసీపీ) కల తొలి జేఎస్డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా కారు విండ్సార్ ఈవీ.80కి పైగా కనెక్టెడ్ ఫీచర్లతో ఐ-స్మార్ట్ కనెక్టివిటీ, వెహికల్ ఆపరేషన్స్ కోసం డిజిటల్ బ్లూటూత్ కీ, పవర్డ్ టెయిల్ గేట్, 36కిపైగా స్టాండర్డ్ సేఫ్టీ ఫీచర్లతో వస్తోంది విండ్సార్ ఈవీ కారు. టాటా నెక్సాన్ ఈవీ, మహీంద్రా ఎక్స్యూవీ 400 కార్ల కంటే చౌక. టాటా నెక్సాన్ ఈవీ ధర రూ.12.49 లక్షల నుంచి, మహీంద్రా ఎక్స్యూవీ 400 కారు ధర రూ.15.49 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది. టాటా పంచ్ ఈవీ కారు ధర రూ.9.99 లక్షల నుంచి మొదలవుతుంది.








# సైబర్ మోసాలకు కూడా ఇన్సూరెన్స్ కేవలం రూ.3తోనే మీ డబ్బులను భద్రంగా కాపాడుకోవచ్చు




సైబర్ మోసాలు రోజురోజుకూ ఎక్కువైపోతున్నాయి. పెరుగుతున్న టెక్నాలజీనే ఆసరాగా తీసుకొని సైబర్ నేరగాళ్లు దాడులకు తెగబడుతున్నారు. దీంతో బాధితులకు రక్షణే లేకుండాపోతున్నది. అందుకే ఇన్సూరెన్స్ కంపెనీలు ఇప్పుడు ఈ కోణంలో దృష్టి పెడుతున్నాయి. ఈ క్రమంలోనే ఆయా బీమా సంస్థలు.. సైబర్ మోసాలకు రక్షణగా సాషే ప్రోడక్ట్స్ను పరిచయం చేస్తున్నాయి. ఈ రిస్క్ కవరేజీలు కేవలం రోజుకు రూ.3కే లభిస్తుండటం విశేషం. వ్యక్తులు, వ్యాపార సంస్థల అవసరాలకు తగ్గట్టుగా ఈ చిన్న ప్లాన్లను ఇన్సూరర్లు రూపొందిస్తున్నారు.

### ఏఐ వినియోగంతో..

మోసగాళ్ల చేతికి సాంకేతిక పరిజ్ఞానం చిక్కితే జరిగే నష్టం అపారం. ఇప్పుడు సైబర్ ప్రపంచంలో కృత్రిమ మేథస్సు (ఏఐ)తో మోసగాళ్లు చేస్తున్నదిదే. జెన్ఏఐ సాయంతో నకిలీ వీడియోలు, వాయిస్ క్లోనింగ్లు, టెక్స్ సందేశాలు, ఎస్ఎంఎస్ ఫిషింగ్, ఫ్రాడ్ కాల్స్, ఫేస్ మార్ఫింగ్, ఓటీపీ చోరీలకు దిగుతున్నారు. వీటితో వ్యక్తులు, సంస్థలను బెదిరిస్తూ అక్రమాలకు తెగబడుతున్నారని హెచ్డీఎఫ్సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ డైరెక్టర్ పార్థనీల్ ఘోష్ అన్నారు. ఈ సంస్థ ఇప్పటికే మాల్వేర్, రాన్సమ్వేర్ సైబర్ దాడులను ఎదుర్కొనేలా వ్యక్తులు, వ్యాపార సంస్థల కోసం ఓ సైబర్ సాషే ఇన్సూరెన్స్ పాలసీని తీసుకొచ్చింది.

పెరుగుతున్న మార్కెట్ విలువ

భారతీయ సైబర్ ఇన్సూరెన్స్ మార్కెట్ విలువ 2023లో 50-60 మిలియన్ డాలర్లుగా ఉన్నది. అయితే ఇది రాబోయే ఐదేండ్లలో 27-30 శాతం వృద్ధి చెందవచ్చని డెలాయిట్ ఇటీవల నిర్వహించిన ఓ అధ్యయనంలో అంచనా వేసింది. ఇందుకు తగ్గట్టుగానే ఎస్బీఐ జనరల్, హెచ్డీఎఫ్సీ ఎర్గో, ఐసీఐసీఐ లాంబార్డ్లు సైబర్ రిస్క్ కవరేజీ ప్లాన్లను తీసుకొస్తున్నాయి. కాగా, జెన్ఏఐ దన్నుతో జరుగుతున్న మోసాల వల్ల ఆర్థికపరమైన నష్టమేగాక సంస్థల పరపతి, వ్యక్తుల పరువు-ప్రతిష్ఠలూ దెబ్బతింటున్నాయని ఇన్సూరెన్స్ బ్రోకింగ్ కంపెనీ లాక్టోన్ ఇండియా సీఈవో సందీప్ దాడియా అన్నారు. బలమైన లీగల్ ప్రొటెక్షన్ కోసం ఓ డిజిటల్ పర్సనల్ డాటా ప్రొటెక్షన్ చట్టాన్నీ తేవాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వ్యక్తిగత సమాచార చోరీకి కంపెనీలదే బాధ్యతన్నారు.

### జాగ్రత్తలు అవసరం

పెరుగుతున్న సైబర్ దాడుల నేపథ్యంలో అంతా జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఏఐ ఆధారిత టెక్నాలజీతో నకిలీ మాయాజాలం నడుస్తున్నదని, అన్ని రకాలుగా నష్టపరుస్తున్నారంటున్నారు. అందుకే ఆన్లైన్లో ఉన్నప్పుడు చాలాచాలా అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అనవసరపు లింక్స్పై క్లిక్ చేయవద్దని, అపరిచితుల కాల్స్, మెసేజ్లకు స్పందించకపోవడమే ఉత్తమమంటున్నారు. వ్యక్తిగత ఫోటోలను సైతం తరచూ ఆన్లైన్, సామాజిక మాధ్యమాల్లో అప్లోడ్ చేయవద్దని, కొత్తకొత్త యాప్లను డౌన్లోడ్ చేసుకోవద్దని కూడా హెచ్చరిస్తున్నారు. విలువైన సమాచారాన్ని (బ్యాంక్ ఖాతా నెంబర్లు, ఓటీపీలు, పాస్వర్డ్లు) స్మార్ట్ఫోన్లలో సేవ్ చేసుకోవడం, ఈ-మెయిల్స్లో పంపించుకోవడం మానేయడం మంచిదనీ సైబర్ ఎక్స్పర్ట్స్ చెప్తున్నారు.

### ఏమిటీ సాషే ఇన్సూరెన్స్

సాషే ఇన్సూరెన్స్ ప్రొడక్ట్స్ అంటే చిన్న పరిమాణంలో ఉండే బీమా పాలసీలు. సాధారణంగా ఇవి ప్రయాణం, దొంగతనం, గృహోపకరణాలు, ఫిట్నెస్ వంటి కొన్ని అంశాలకు సంబంధించి రూపొందుతాయి. ఇంకా చెప్పాలంటే పరిమిత శ్రేణిలో, తాత్కాలిక రక్షణే లక్ష్యంగా ఈ బీమా పాలసీలుంటాయి. సంప్రదాయ ఇన్సూరెన్స్ పాలసీలైతే జీవిత, ఆరోగ్య, ఆస్తుల వంటి అంశాలపై సమగ్ర రీతిలో లభిస్తాయి.

### ఏయే కవరేజీలు?

ఐడెంటిటీ చోరీ, సైబర్ స్టాకింగ్, ఫిషింగ్, ఈ-మెయిల్ స్పూఫింగ్, సైబర్ దోపిడి, నిధుల దొంగతనం, డాటా అపహరణ వంటి వాటికి ఈ బీమా రక్షణ కల్పిస్తుంది. న్యాయపరమైన వ్యవహారాల్లో ఖర్చులను బీమా సంస్థలే ఇస్తాయి.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com